RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 సంచిక : 308 | మంగళవారం 10 - 06 - 2025 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ | అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు : 08 | వెల : 2 రూ/-

## మంత్రులకు శాఖల కేటాయింపుపై కాంగ్రెస్ కసరత్తు

- హైకమాండ్‌తో సీఎం సంప్రదింపులు
- కొత్త మంత్రులకు శాఖలు కేటాయింపుపై పార్టీలో విస్తృతంగా చర్చ
- మంత్రుల శాఖల మార్పులు, చేర్పులు కూడా జరగవచ్చునే ప్రచారం
- ఢిల్లీలో కాంగ్రెస్ పెద్దలతో సీఎం సమావేశమై చర్చించిన తర్వాతే నిర్ణయం



రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణపై ఎప్పటి నుంచో నెలకొన్న ఉత్కంఠకు నిన్నటితో తెరపడింది. ఇప్పుడు మంత్రులకు శాఖలు కేటాయింపు, శాఖల మార్పుల, చేర్పులపైనే పార్టీలో విస్తృతంగా చర్చ జరుగుతోంది. ఢిల్లీ చేరుకున్న సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పెద్దలతో సమావేశమై చర్చించిన తరువాత హైకమాండ్ ఇచ్చే సలహాలు, సూచనలతో తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుపై కసరత్తు : మంత్రుల శాఖల మార్పులు -చేర్పులు, కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుపై ఈ రాత్రికి లేదా మంగళవారం స్పష్టత వచ్చే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మంత్రులకు సంబం ధించి పూర్తి వివరాలతో మధ్యాహ్నం ఢిల్లీ చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పెద్దలను కలువనున్నట్లు తెలుస్తోంది. మంత్రులు సమర్థవ ంతమైన పాలన అందిస్తూ పనితీరు మెరుగుపరుచు కోవడంతో - మిగతా 2 లో

## సీడబ్ల్యూసీ వల్లే డిజైన్ మార్పు

- కాళేశ్వరంపై 40 నిమిషాల పాటు హరీశ్ రావు విచారణ
- కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరైన మాజీ మంత్రి హరీశ్ రావు
- సుమారు 40 నిమిషాల పాటు ప్రశ్నించిన జస్టిస్ పీసీ ఘోష్
- పాజెక్టు రీడిజైన్‌కు గల కారణాలను వివరించిన హరీశ్
- తమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత లేకపోవడం, మహారాష్ట్ర అభ్యంతరాలే ప్రధాన కారణాలని వెల్లడి
- మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణానికి మంత్రివర్గ ఆమోదం ఉందన్న హరీశ్



కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో చోటుచేసుకున్న అవకతవకలపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట మాజీ మంత్రి హరీశ్‌రావు నేడు హాజరయ్యారు. సుమారు 40 నిమిషాల పాటు సాగిన ఈ విచారణలో ప్రాజెక్టు రీడిజైనింగ్‌కు దారితీసిన పరిస్థితులు, బ్యారేజీల నిర్మాణం, నిధుల సమీకరణ వంటి పలు కీలక అంశాలపై హరీశ్ రావు కమిషన్‌కు తన వాదనలు వినిపించారు. ప్రాజెక్టు లేఅవుట్‌ను చూపిస్తూ ఆయన వివరణ ఇచ్చారు.

**రీడిజైన్‌కు బలమైన కారణాలు**

కాళేశ్వరం ప్రాజెక్టును రీడిజైన్ చేయడానికి ప్రధానంగా మహారాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) నుంచి వచ్చిన అభ్యంతరాలే కారణమని హరీశ్ రావు కమిషన్‌కు - మిగతా 2 లో

## అతి త్వరలో భారత్‌కు స్టార్‌లింక్

- టెలికాం సిగ్నల్స్ అందని మారుమూల గ్రామాలు,
- కొండ ప్రాంతాల్లో కూడా స్టార్ లింక్ సర్వీసులు
- 600 జిబిపియస్ నుంచి 700 జిబిపియస్ బ్యాండ్‌విడ్త్‌ను అందించాలని యోచన
- ఎంపిక చేసిన ఆసియా దేశాలలో స్టార్‌లింక్ శాటిలైట్ డేటా సర్వీసులు
- మార్కెట్‌ను బట్టి రూ. 4వేల నుంచి రూ.6వేల మధ్య బేస్ ప్లాన్




## అమెరికాలో హింసాత్మక నిరసనలు




- కార్లు ఎక్కడికక్కడ తగలబెట్టబడ్డాయి
- వలస విధానానికి వ్యతిరేకంగా అమెరికాలోని అనేక ప్రాంతాల్లో హింసాత్మక నిరసనలు
- కార్లకు నిప్పు పెట్టడం ద్వారా నిరసనకారులు తమ ఆగ్రహాన్ని వ్యక్తం
- ట్రంప్ ప్రభుత్వం కాలిఫోర్నియా నేషనల్ గార్డ్ సైనికుల మోహరింం

## ఇక ఊరుకోను

- ఇప్పటికీ వారిలో మార్పు లేదు
- నమ్మిన సిద్ధాంతం కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలన్న నారా లోకేశ్
- ఆర్థిక సమస్యలున్నా సంక్షేమ కార్యక్రమాల్లో వెనక్కి తగ్గేదిలేదని వెల్లడి
- సంక్షేమం, అభివృద్ధిని జోడెడ్ల బండిలా ముందుకు తీసుకెళతామని వ్యాఖ్యలు
- పార్వతీపురం కార్యకర్తల సమావేశంలో లోకేశ్



తెలుగుదేశం పార్టీ కార్యకర్తలందరం ఒక కుటుంబం. కోటిమంది సభ్యులున్న కుటుంబం... కొన్నిసార్లు అనుకున్నవన్నీ జరగకపోవచ్చు నమ్ముకున్న సిద్ధాంతం కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. పార్వతీపురం సమీపంలోని చిన బొండపల్లిలో టీడీపీ ఉత్తమ కార్యకర్తల సమావేశంలో లోకేశ్ మాట్లాడుతూ"ఇప్పటికీ కొందరు అధికారుల్లో మార్పు కన్పించడం లేదు, ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకుంటా, ఇక ఊరుకునేది లేదు... ఉద్దేశపూర్వకంగా టిడిపి కేడర్ ను ఇబ్బంది పెట్టేవారిపై కఠినంగా వ్యవహరిస్తా" అని స్పష్టం చేశారు. - మిగతా 2 లో

## రోడ్‌మ్యాప్ రెడీ



- అన్ని జిల్లాల్లో యాక్షన్‌ప్లాన్, విజన్ డాక్యుమెంట్ తయారైందన్న సీఎం చంద్రబాబు
- మండలాల వారీగా కూడా రోడ్‌మ్యాప్ రూపొందించామని వెల్లడి
- స్వర్ణాంధ్ర కార్యాలయాలను ప్రారంభించిన సీఎం

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈలు ఏర్పాటు చేస్తామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. సేవారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. స్వర్ణాంధ్ర కార్యాలయాలను సచివాలయం నుంచి ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు - మిగతా 2 లో

## ఏ రహదారి నిర్మాణం ఆలస్యం కాకూడదు

- సచివాలయంలో రాష్ట్రంలో రహదారుల అభివృద్ధిపై సీఎం చంద్రబాబు సమీక్ష
- ఏపీలో రహదారుల నిర్మాణం వేగవంతంగా జరిగేలా చూడాలన్న ముఖ్యమంత్రి
- రాష్ట్ర, జాతీయ రహదారుల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, అటవీ, వన్యప్రాణి క్లియరెన్స్ సమస్యలు జూలై నెలా ఖరుకు పరిష్కరించాలి
- ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా ఏపీలో రహదారుల నిర్మాణం వేగవంతం
- నిర్ణీత కాలవ్యవధికి మించి ఆలస్యమైన రహదారి ప్రాజెక్టుల కాంట్రాక్ట్ సంస్థలపై ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం



రాష్ట్రంలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న, త్వరలో నిర్మించ తలపెట్టిన అన్ని రాష్ట్ర, జాతీయ రహదారుల ప్రాజెక్టులకు సంబంధించిన భూసే కరణ, అటవీ, వన్యప్రాణి క్లియరెన్స్ సమస్యలు జూలై నెలాఖరుకు పరిష్కరించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా ఏపీలో రహదారుల నిర్మాణం వేగవంతంగా జరిగేలా చూడాలని తేల్చి చెప్పారు. నిర్ణీత కాలవ్యవధికి మించి ఆలస్యమైన రహదారి ప్రాజెక్టుల కాంట్రాక్ట్ సంస్థలపై ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేసారు. ఈ సంవత్సరం రూ.20,067 కోట్ల విలువైన 1040 కిలోమీటర్ల రహదారి పనులు పూర్తి కావాలని లక్ష్యంగా నిర్దేశించారు.సచివాలయంలో రాష్ట్రంలో రహదారుల అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రహదారి ప్రాజెక్టుల పురోగతిని ఆయన పరిశీలించారు. ఇకపై ఏ రోడ్డు నిర్మాణమూ ఆలస్యం కాకూడదని సీఎం స్పష్టం చేశారు. ఎన్‌హెచ్‌ఏఐ, ఎంఓఆర్టీహెచ్ కింద రూ. 11,325 కోట్లతో 770 కిలోమీటర్ల రహదా రులు గత ఆర్థిక సంవత్సరంలో నిర్మాణం పూర్తి చేసినట్లు అధికారులు సీఎంకు తెలిపారు.ఏపీలో మొత్తం 8744 కిలోమీటర్ల వరకు రహదారులు ఉన్నాయని అధికారులు సీఎంకు తెలిపారు. వీటిలో 4406 కిలోమీటర్ల మేర ఎన్‌హెచ్‌ఏఐ రహదారులు, పీఐయూ-ఎంఓఆర్టీహెచ్ పరిధిలో 641 కిలోమీటర్ల రోడ్లు, ఎన్‌హెచ్ (ఆర్?అండ్?బీ) కింద 3697 కిలోమీటర్ల రోడ్లు ఉన్నట్లు వివరించారు.

- మిగతా 2 లో

# మొదటిపేజీ తరువాయి

## ఏ రహదారి నిర్మాణం ఆలస్యం కాకూడదు

మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్‌హెచ్‌ఏఐ, ఎంఓఆర్టీహెచ్ కింద రూ.76,856 కోట్లతో 144 ప్రాజెక్టులకు చెందిన 3483 కిలోమీటర్ల వరకు రహదారులు నిర్మాణంలో ఉన్నట్లు వెల్లడించారు. మరికొన్నింటిని త్వరలో చేపట్టనున్నట్లు తెలియజేశారు. వీటిలో ఎన్‌హెచ్‌ఏఐ కింద 1392 కిలోమీటర్ల రహదారులు, 2091 కిలోమీటర్ల ఎంవోఆర్‌టీహెచ్ రోడ్లు ఉన్నాయని ముఖ్యమంత్రి వివరించారు.గుంతలు లేని రహదారులు కోసం గతేడాది నవంబర్‌లో రూ.860.81 కోట్లతో ప్రారంభించిన పనుల్లో 97 శాతం ఈ జూన్ 6 నాటికి పూర్తయ్యాయని అధికారులు చంద్రబాబుకు వివరించారు. 19,475 కిలోమీటర్ల మేర రహదారుల్లో గుంతలన్ని పూడ్చి మరమ్మతులు పూర్తైనట్లు చెప్పారు. మిగిలిన రోడ్ల మరమ్మతులను జూలై 31 నాటికి పూర్తి కానున్నాయని అధికారులు వెల్లడించారు.

**గుంతల రోడ్లకు గుడ్ బై – రయ్‌రయ్‌మంటూ రైడ్!**

**ట్రాఫిక్ కష్టాలకు చెక్ – ఇక ఆ రహదారులన్నీ డబుల్ రోడ్లుగా అప్‌గ్రేడ్**

రాష్ట్రంలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న, త్వరలో నిర్మించ తలపెట్టిన అన్ని రాష్ట్ర, జాతీయ రహదారుల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, అటవీ, వన్యప్రాణి క్లియరెన్స్ సమస్యలు జూలై నెలాఖరుకు పరిష్కరించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా ఏపీలో రహదారుల నిర్మాణం వేగవంతంగా జరిగేలా చూడాలని తేల్చి చెప్పారు. నిర్దేశ కాలవ్యవధికి మించి ఆలస్యమైన రహదారి ప్రాజెక్టుల కాంట్రాక్ట్ సంస్థలపై ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేసారు. ఈ సంవత్సరం రూ.20,067 కోట్ల విలువైన 1040 కిలోమీటర్ల రహదారి పనులు పూర్తి కావాలని లక్ష్యంగా నిర్దేశించారు.సచివాలయంలో రాష్ట్రంలో రహదారుల అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రహదారి ప్రాజెక్టుల పురోగతిని ఆయన పరిశీలించారు. ఇకపై ఏ రోడ్డు నిర్మాణం ఆలస్యం కాకూడదని సీఎం స్పష్టం చేశారు. ఎన్‌హెచ్‌ఏఐ, ఎంఓఆర్టీహెచ్ కింద రూ.11,325 కోట్లతో 770 కిలోమీటర్ల రహదారులు గత ఆర్థిక సంవత్సరంలో నిర్మాణం పూర్తి చేసినట్టు అధికారులు సీఎంకు తెలిపారు.ఏపీలో మొత్తం 8744 కిలోమీటర్ల వరకు రహదారులు ఉన్నాయని అధికారులు సీఎంకు తెలిపారు. వీటిలో 4406 కిలోమీటర్ల మేర ఎన్‌హెచ్‌ఏఐ



రహదారులు, పీఐయూ-ఎంఓఆర్టీహెచ్ పరిధిలో 641 కిలోమీటర్ల రోడ్లు, ఎన్‌హెచ్ (ఆర్‌అండ్‌బీ) కింద 3697 కిలోమీటర్ల రోడ్లు ఉన్నట్లు వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్‌హెచ్‌ఏఐ, ఎంఓఆర్టీహెచ్ కింద రూ.76,856 కోట్లతో 144 ప్రాజెక్టులకు చెందిన 3483 కిలోమీటర్ల వరకు రహదారులు నిర్మాణంలో ఉన్నట్లు వెల్లడించారు. మరికొన్నింటిని త్వరలో చేపట్టనున్నట్లు తెలియజేశారు. వీటిలో ఎన్‌హెచ్‌ఏఐ కింద 1392 కిలోమీటర్ల రహదారులు, 2091 కిలోమీటర్ల ఎంవోఆర్‌టీహెచ్ రోడ్లు ఉన్నాయని ముఖ్యమంత్రి వివరించారు.గుంతలు లేని రహదారులు కోసం గతేడాది నవంబర్‌లో రూ.860.81 కోట్లతో ప్రారంభించిన పనుల్లో 97 శాతం ఈ జూన్ 6 నాటికి పూర్తయ్యాయని అధికారులు చంద్రబాబుకు వివరించారు. 19,475 కిలోమీటర్ల మేర రహదారుల్లో గుంతలన్ని పూడ్చి మరమ్మతులు పూర్తైనట్లు చెప్పారు. మిగిలిన రోడ్ల మరమ్మతులను జూలై 31 నాటికి పూర్తి కానున్నాయని అధికారులు వెల్లడించారు.

## రోడ్‌మ్యాప్ రెడీ

మొదటిపేజీ తరువాయి



అనంతరం మాట్లాడుతూ సేవారంగం నుంచి మనకు 6.3 శాతం ఆదాయమే వస్తోందని, దానిని విస్తరిస్తే ఆదాయం పెరుగుతుందని తెలిపారు.టెక్నాలజీ అనేది గేమ్ ఛేంజర్ అని చంద్రబాబు తెలిపారు. భవిష్యత్‌లో అదే కీలకంగా మారనుందన్నారు. భవిష్యత్‌లో యుద్ధాలు కూడా డ్రోన్లతోనే జరుగుతాయన్నారు. కాబట్టి అభివృద్ధి చెందుతున్నటెక్నాలజీని అందిపుచ్చుకుని ముందుకుసాగాలన్నారు. ఈ నెలలోనే తల్లికి వందనం అమలు చేస్తామని తెలిపారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు అమలు చేస్తామని గుర్తు చేశారు. దీపం-2 కింద ఏడాదికి మూడు సిలిండర్లు ఇస్తామన్నారు. 21 దేవాలయాల్లో అన్న ప్రసాదం ఏర్పాటు చేశామని వివరించారు.

**స్వర్ణాంధ్ర కార్యాలయాలు ప్రారంభించిన సీఎం చంద్రబాబు**

ప్రజాప్రతినిధులు అంతా సంక్షేమం, అభివృద్ధిని సమతూకం చేసుకుంటూ ముందుకెళ్తున్నామని పేర్కొన్నారు. విధ్వంసం నుంచి అభివృద్ధి దిశగా తీసుకెళ్లామని ప్రజలకు హామీ ఇస్తున్నామన్నారు. పీ-4 కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలన్నారు. అభివృద్ధి అనేది అన్ని ప్రాంతాల్లో సమానంగా జరగాలని ఆదేశించారు. తలసరి ఆదాయంలో విశాఖ ముందంజలో శ్రీకాకుళం వెనకబడిందని, తలసరి ఆదాయాన్ని ఏటా బెంచ్‌మార్క్ కింద సమీక్ష చేస్తామన్నారు. 2027 నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని స్పష్టం చేశారు. ప్రాజెక్టు సకాలంలో పూర్తి కాకపోవడం వల్ల దయాఫ్రం వాల్ ఖర్చు రెండున్నర రెట్లు పెరిగిందన్నారు.'అమరావతి సెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రాజెక్టు. విశాఖను ముంబయిలా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నాం. విశాఖ నగరానికి అనేక పరిశ్రమలు, ఐటీ సంస్థలు వస్తున్నాయి. విశాఖ రైల్వే జోన్ పనులు ప్రారంభం అవుతున్నాయి. పోలవరం-బనకచర్ల అనుసంధానం చేస్తాం. తిరుపతిని కూడా అనేక విధాలుగా అభివృద్ధి చేస్తాం. ప్రాజెక్టులు త్వరగా పూర్తయ్యేలా కూటమి నేతలు ప్రయత్నించాలి. క్షేత్ర స్థాయిలో చూస్తేనే ప్రాజెక్టు పరిస్థితి ఏంటో తెలుస్తుంది' -ముఖ్యమంత్రి చంద్రబాబు.ఉత్తమ మార్గదర్శకులకు అవార్డులు: ఎమ్మెల్యేలు మనసుపెట్టి పనిచేస్తే ప్రజలకు మేలు జరుగుతుందని చంద్రబాబు అన్నారు. గ్రామాలను దత్తత తీసుకున్న ఉత్తమ మార్గదర్శకులకు అవార్డులు అందిస్తామన్నారు. రాజకీయాలు, పరిపాలన అంతిమంగా ప్రజలకు లబ్ధి కలిగించాలన్నారు. భవిష్యత్తులో సమస్యలు, పరిష్కారాలు అన్నీ ఆన్‌లైన్‌లోనే జరుగుతాయన్నారు. ప్రజలందరి ఆరోగ్య వివరాలు డిజిటలైజ్ చేస్తామని పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు పరీక్ష చేస్తామని, ఆరోగ్య వివరాల డిజిటలైజేషన్‌ను కుప్పంలో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టామని తెలిపారు.అగ్రిటెక్‌లో ఏఐ సాంకేతిక ఉపయోగించేలా చర్యలు చేపడతామన్నారు. విద్యారంగంలో అనేక మార్పులు చేస్తామని, స్కిల్డ్‌బుల్ ఎడ్యుకేషన్, నాట్ ఫిక్స్‌డ్ ఎడ్యుకేషన్ అనే విధానం రావాలన్నారు. ప్రతి కోర్సును విద్యార్థులే ఎంచుకుంటారని సిమెస్టర్ల పూర్తి చేస్తారని వివరించారు.

## ఇక ఊరుకోను



మొదటిపేజీ తరువాయి

**6 శాసనాలు నరనరాన ఎక్కించాలి**

యువగళం పాదయాత్ర చేసినప్పుడు మీ ప్రాంతానికి రాలేకపోయా, విశాఖ వరకు వచ్చి ఆగిపోయాను. కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు పాదయాత్రగా రావాలని భావించా, బాబుగారి అరెస్టు వల్ల ఆపాల్సి వచ్చింది. శంఖారావం కార్యక్రమంలో మీవద్దకు వచ్చా. జిల్లాకు వచ్చినపుడు ఉత్తమ కార్యకర్తలు, కార్యకర్తలను కలుస్తానని ఇచ్చిన హామీమేరకు మీ ముందు నిలబడుతున్నా. తెలుగుదేశం పార్టీ భవిష్యత్తును నిర్దేశిస్తూ ఆరుశాసనాలు ప్రకటించాం. తెలుగుజాతి విశ్వఖ్యాతి, అన్నదాత కు అండగా, యువగళం, స్త్రీశక్తి, సోషల్ రీఇంజినీరింగ్ %-% పేదల సేవలో, కార్యకర్తే అధినేత. ఒకటికి 10సార్లు మాట్లాడి ఈ శాసనాలు పెట్టాం. సామాన్య కార్యకర్త నుంచి పొలిట్ బ్యూరో వరకు ఇదే లైన్ నరనరాన ఎక్కించాలి.

**కార్యకర్తల ఆకాంక్షమేరకు నేతలు పనిచేయాలి**

ఈరోజు మనం అధికారం పీఠంపై కూర్చోవడానికి కార్యకర్తలే కారణం. కార్యకర్తల ఆకాంక్షల నాయకులు పనిచేయాలి. నమ్ముకున్న సిద్ధాంతం కోసం కేడర్ కష్టపడింది. సమస్యలుంటే మాట్లాడాలి, పోరాడాలి, సాధించాలి. తల్లికివందనం పథకం కింద త్వరలో ఒకేసారి తల్లుల ఖాతాలో డబ్బు వేస్తున్నాం. సంక్షేమంలో వెనకడుగు వేసేది లేదు. ఆగస్టు 15నుంచి మహిళలకు ఉచిత బస్సుసౌకర్యం కల్పిస్తున్నాం. గత ఆయిదేళ్ల విధ్వంసం పాలన వల్ల అన్నీ ఒకేసారి చేయాలంటే డబ్బు మనవద్ద లేదు. దశలవారీగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసుకుంటూ ముందుకెళ్తున్నాం. గ్రామం, జోనల్, మండలం, జిల్లాస్థాయిల్లో ఎక్కడికక్కడే సమస్యలు పరిష్కరించాలి. సాధ్యం కాకపోతే మా దృష్టికి తేవాలి. పార్టీపై అలిగి ఇళ్లలో కూర్చుంటే రాష్ట్రానికి అన్యాయం చేసిన వారవుతారు.

**అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో లాగే ఉండాలి**

వైసీపీ అధినేత జగన్ ప్రతిపక్షంలో ఉన్నపుడు కూడా బెంగుళూరులో ప్యాలెస్ లో పడుకుంటారు. కార్యకర్తలను కలవరు. ఆయన ఇంటిముందు గేటు 30 అడుగులు కట్టారు. ఓడిపోయాక కార్యకర్తలు లోపలకు వెళ్లకుండా జైలుమాదిరి గేటు కట్టుకున్నారు. కార్యకర్తలను కలవరు, వారు చెప్పింది వినరు. అధికారంలో ఉన్నా మనం ప్రతిపక్షంలో మాదిరి వ్యవహరించాలి. 10 నిర్ణయాల్లో 3 తప్పు అయినా, సరిచేసుకుంటాం. ఇది మన ప్రభుత్వం, ప్రజాప్రభుత్వం, సంక్షేమం అభివృద్ధిని జోడెద్దుల బండిలా ముందుకు తీసుకెళతాం. గత ప్రభుత్వంలో పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసేందుకు చర్యలు తీసుకుంటాం. మీ భవిష్యత్తుకు నాది బాధ్యత. ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు, నీరు-చెట్టు పెండింగ్ బిల్లుల వివరాలిస్తే పార్టీ కార్యాలయం ద్వారా పరిష్కరిస్తాం" అని మంత్రి లోకేశ్ చెప్పారు.ఈ సమావేశంలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి, ఎమ్మెల్యే బోనేల విజయచంద్ర, ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ దామచర్ల సత్య, గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కిడారి శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## సీడబ్ల్యూసీ వల్లే డిజైన్ మార్పు

మొదటిపేజీ తరువాయి

తెలిపారు. తమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత తక్కువగా ఉందని, ఈ విషయాన్ని సీడబ్ల్యూసీ రెండు వేర్వేరు లేఖల ద్వారా తెలిపిందని, ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని సూచించిందని ఆయన అన్నారు. ఈ లేఖలను కూడా కమిషన్‌కు సమర్పించినట్లు చెప్పారు."తమ్మిడిహట్టి వద్దే బ్యారేజీ నిర్మించడానికి అన్ని ప్రయత్నాలు చేశాం. అప్పటి మహారాష్ట్ర కాంగ్రెస్ మంత్రిని కూడా కోరాం. కానీ, విపక్షపార్టీలు గా పనులు మొదలుపెడితే ఖర్చు వృథా అవుతుందని వారు చెప్పారు" అని హరీశ్‌రావు వివరించారు. అనంతరం మహారాష్ట్రలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా నాటి సీఎం ఫడ్నవీస్‌ను కలిసి తమ్మిడిహట్టి వద్ద అనుమతి ఇవ్వాలని, ఎంత నష్టపరిహారమైనా చెల్లిస్తామని కోరినట్లు తెలిపారు."ఏడేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం (మహారాష్ట్ర, కేంద్రం, తెలంగాణలో) తమ్మిడిహట్టి ఒప్పందం కుదర్చడంలో విఫలమైంది. అలాంటిది మేమేదా ఒప్పుకుంటామని మహారాష్ట్ర ముఖ్యమంత్రి అన్నారు" అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే వాప్కోస్ సంస్థ ద్వారా సర్వే చేయించిన తర్వాత ప్రాజెక్టు స్థలాన్ని మార్చాల్సి వచ్చిందని కమిషన్‌కు స్పష్టం చేశారు.

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం గురించి జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నించగా, అన్ని అనుమతులు నిర్మాణానికి మంత్రివర్గ ఆమోదం ఉందని హరీశ్ రావు తెలిపారు. ఇంజినీర్ల సూచన మేరకే అన్నారం, సుందిళ్ల బ్యారేజీల డిజైన్‌లో మార్పులు జరిగాయని, గతంలోనూ కొన్ని ప్రాజెక్టుల విషయంలో ఇలాంటి స్థల మార్పులు జరిగాయని ఆయన గుర్తు చేశారు. మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లికి నేరుగా నీటిని ఎత్తిపోయడానికి బదులుగా నిర్మించిన ఇంజినీర్లు సూచించడంతో, వారి సలహా మేరకే స్థలం మార్చినట్లు వివరించారు.ప్రాజెక్టుకు అవసరమైన నిధుల సేకరణ కోసమే కాళేశ్వరం కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశామని, దీనికి కూడా మంత్రివర్గ ఆమోదం, ప్రభుత్వ గ్యారెంటీ ఉన్నాయని హరీశ్ రావు కమిషన్‌కు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలు, బ్యాంకుల నుంచే రుణాలు తీసుకున్నట్లు చెప్పారు. అనకట్టల్లో నీరు నిల్వ చేయాలని ఎవరు ఆదేశించారని ప్రశ్నించగా, ప్రాజెక్టుల్లో నీటి నిల్వ అనేది పూర్తిగా ఇంజినీర్లు చూసుకునే సాంకేతిక అంశమని, ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని హరీశ్ రావు వివరించారు.విచారణ అనంతరం హరీశ్ రావు మాట్లాడారు, "కమిషన్ అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానమిచ్చాను. అన్ని ఆధారాలు సమర్పించాను. తమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు మార్చారని చాలా సేపు ప్రశ్నించారు. వాస్తవాలను వివరించాను" అని అన్నారు.

## అమెరికాలో హింసాత్మక నిరసనలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కఠినమైన వలస విధానం ఆయనకు అడ్డంకిగా మారింది. వలస విధానానికి వ్యతిరేకంగా అమెరికాలోని అనేక ప్రాంతాల్లో హింసాత్మక నిరసనలు జరిగాయి.కార్లకు నిప్పు పెట్టడం ద్వారా నిరసనకారులు తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.అమెరికా అధ్యక్షుడిగా రెండవసారి ఎన్నికైన తర్వాత డొనాల్డ్ ట్రంప్ అమెరికా ఫస్ట్ విధానాన్ని అమలు చేస్తున్నారు. ఈ పరిపాలనలో భాగంగా, మొదట భాగం అమెరికా నుండి అక్రమ వలసదారులను బహిష్కరించడం లేదా వారిని వారి దేశానికి తిరిగి పంపడం. రెండవది ఆర్థిక పన్ను విధానం. ఇప్పుడు, డొనాల్డ్ ట్రంప్ వలస విధానానికి భారీ వ్యతిరేకత ఉంది మరియు అమెరికా ఎక్కడికక్కడ తగలబెట్టబడింది. కార్లు ఎక్కడికక్కడ తగలబడుతున్నాయి.అమెరికా అక్రమ వలస విధానం హింసాత్మక నిరసన రూపాన్ని సంతరించుకుంది. అమెరికాలో ఇంతకు ముందెన్నడూ చూడని స్థాయిలో నిరసనలు జరుగుతున్నాయి. అక్రమ వలసదారులను దేశం నుండి బలవంతంగా పంపవద్దని మరియు అక్రమ వలస విధానాన్ని వదిలివేయాలని డిమాండ్ చేస్తూ హింసాత్మక నిరసన జరుగుతోంది. ఈ నిరసనను అణచానికి నేషనల్ గార్డ్‌ను ఉపయోగిస్తున్నారు. నిరసనను అణచానికి ప్రత్యేక సైనిక దళాలను ఉపయోగిస్తున్నప్పటికీ, అమెరికా ప్రభుత్వం ఈ నిరసనను ఆపలేకపోయింది.రెండు రోజుల క్రితం అమెరికాలోని లాస్ ఏంజెల్స్‌లో ప్రారంభమైన నిరసన హింసాత్మక రూపాన్ని సంతరించుకుంది. ట్రంప్ ప్రభుత్వం ఇక్కడ కాలిఫోర్నియా నేషనల్ గార్డ్ సైనికులను మోహరించింది. ఈ నిరసన సమావేశం చట్టవిరుద్ధంగా పరిగణించబడుతుంది.అక్రమ వలస విధానం



అధికారిక సంతకం: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలస విధానం గురించి మాట్లాడుతున్నారు. అధికారికంగా సంతకం చేసిన తర్వాత ఇప్పుడు ఈ సమస్య తలెత్తింది. నిరసన హింసాత్మక రూపం దాల్చుతున్న దృష్ట్యా, 2,000 మంది నేషనల్ గార్డ్‌లను మోహరించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారికంగా వలస విధానంపై సంతకం చేసిన తర్వాత నిరసన హింసాత్మక రూపాన్ని సంతరించుకుందని వైట్ హౌస్ కార్యదర్శి కరోలిన్ లీవిట్ అన్నారు.

## అతి త్వరలో భారత్‌కు స్టార్‌లింక్




మన ఇండియాకు స్టార్‌లింక్ వచ్చేస్తోంది.. ఇకపై శాటిలైట్ ఇంటర్నెట్ సర్వీసులను వేగంగా పొందవచ్చు. అతి త్వరలో భారత టెలికం మార్కెట్లో శాటిలైట్ ఆధారిత ఇంటర్నెట్ సర్వీసులను ప్రారంభించేందుకు స్టార్ లింక్ రెడీ అవుతోంది. ప్రపంచ బిలియనీర్, స్పేస్‌ఎక్స్ అధినేత ఎలన్ మస్క్‌కు ఈ స్టార్‌లింక్ శాటిలైట్ సర్వీసులను ప్రారంభించనున్నారు. దీనికి సంబంధించి ఇటీవలే డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ నుంచి కీలక లైసెన్స్ పొందింది. భారతీ ఎయిర్‌టెల్‌కు వన్‌వెబ్, రిలయన్స్ జియో సైతం అనుమతులు పొందింది. స్టార్ లింక్ సర్వీసు ధరలు ఎంత ఉంటాయి అనేది ఆసక్తిగా మారింది.ఇప్పటికే, వంద దేశాలకు పైగా శాటిలైట్ ఇంటర్నెట్ సర్వీసులను స్టార్‌లింక్ అందిస్తోంది. బంగ్లాదేశ్‌లోనూ శాటిలైట్ డేటా సర్వీసులను ప్రారంభించింది. హార్డ్‌వేర్ డేటా రిసీవర్ ధరను రూ.33 వేలుగా నిర్ణయించింది. నెలవారీ ప్లాన్ ధరలు రూ.3 వేల నుంచి ప్రారంభం అవుతాయి.స్టార్‌లింక్ ఇండియా ధరపై ప్రారంభ అంచనాలు మారుతున్నాయి. స్టార్‌లింక్ ఇండియా మాజీ అధిపతి సంజయ్ భార్గవ మొదటి ఏడాదిలో ఖర్చు రూ. 1.58 లక్షలుగా అంచనా వేశారు. ఆ తరువాతి సంవత్సరాల్లో రూ. 1.15 లక్షలకు తగ్గుతుంది. కొత్త గణాంకాల ప్రకారం.. బంగ్లాదేశ్‌లో స్టార్‌లింక్ ధరల మాదిరిగానే భారత్‌లోనూ ఉంటాయని భావిస్తున్నారు.

**మారుమూల ప్రాంతాల్లోకి స్టార్‌లింక్ :**

జియో, ఎయిర్‌టెల్, టెలికం కంపెనీలు బ్రాడ్‌బ్యాండ్ సర్వీసులను అందిస్తున్నాయి. అందులోనూ ఫ్రీ ఇన్‌స్టలేషన్ సర్వీసు కూడా ఇస్తున్నాయి. 100%ఏమైనా% స్పీడ్ అన్‌లిమిటెడ్ డేటాను కేవలం రూ. 1000 లోపు ఆఫర్ చేస్తున్నాయి. అలాగే %ఇఖ%, టీవీ బెనిఫిట్స్ అదనంగా పొందవచ్చు. వీటితో పోల్చితే.. స్టార్ లింక్ ధర ఎక్కువే. టెలికాం సిగ్నల్స్ అందని మారుమూల గ్రామాలు, కొండ ప్రాంతాల్లో కూడా స్టార్ లింక్ సర్వీసులను పొందవచ్చు.ఎర్త్ ఆర్బిట్ శాటిలైట్ల ద్వారా సర్వీసులను అందిస్తోంది. 600 జీబీపీఎస్ నుంచి 700 జీబీపీఎస్ బ్యాండ్‌విడ్త్‌ను అందించాలని యోచిస్తోంది. భూమికి 550 కిలోమీటర్ల ఎగువన ఉండే ఈ శాటిలైట్లు స్టార్‌లింక్‌కు 7వేలు ఉన్నాయి.అయితే, ఈ శాటిలైట్ల సంఖ్యను 40వేలకు పెంచనుంది. లైసెన్స్ ఉన్న కంపెనీలు, కమర్షియల్ శాట్‌కామ్ స్పెక్ట్రమ్ పొందాలంటే ఇంకా సమయం ఉంది. ఈ సర్వీసుకు సంబంధించి స్పెక్ట్రమ్ ధరల నిబంధనలు, షరతులపై ట్రాయ్ ప్రభుత్వానికి సిఫారసులను పంపింది.కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలతో స్పెక్ట్రమ్ కేటాయింపులు జరగాల్సి ఉంది. ఆ తర్వాతే ఈ సర్వీసులను ప్రారంభించగలవు. ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ సెంటర్ నుంచి కూడా అనుమతులు పొందాలి. మౌలిక సదుపాయాలు కూడా తప్పనిసరి. శాటిలైట్ ఇంటర్నెట్ సర్వీసులకు ఇంకా సమయం పట్టొచ్చు.

**ఆసియాలో స్టార్‌లింక్ విస్తరణ వేగవంతం :**

ప్రస్తుతం జపాన్, మలేషియా, ఇండోనేషియా, ఫిలిప్పీన్స్, భూటాన్, బంగ్లాదేశ్ వంటి ఎంపిక చేసిన ఆసియా దేశాలలో స్టార్‌లింక్ శాటిలైట్ డేటా సర్వీసులను అందిస్తోంది. రెసిడెన్షియల్ లైట్ ప్లాన్ ధర సాధారణంగా నెలకు రూ. 2,600 నుంచి రూ.3వేల వరకు ఉంటుంది.అయితే, బేస్ ప్లాన్ ధర మార్కెట్‌ను బట్టి రూ. 4వేల నుంచి రూ.6వేల మధ్య ఉంటుంది. ఆపరేటింగ్ లైసెన్స్ పొందినప్పటికీ, భారత్‌లో సర్వీసుల ప్రారంభానికి ముందు స్టార్‌లింక్ ఇంకా నియంత్రణ అడ్డంకులను అధిగమించాల్సి ఉంది. ట్రాయ్ స్పెక్ట్రమ్ కేటాయింపు సిఫార్సులు ఇప్పటికీ %ఆఓ% నుంచి ఆమోదం పొందాల్సి ఉంది.

## మంత్రులకు శాఖల కేటాయింపుపై కాంగ్రెస్ కసరత్తు



పాటు ప్రజలకు వేగవంతమైన సేవలు అందించొచ్చని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావిస్తున్నట్లు తెలుస్తోంది. నిన్నటి మంత్రివర్గ విస్తరణలో మంత్రుల సంఖ్య 15కు చేరింది. కొత్తగా మంత్రివర్గంలోకి వచ్చిన వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, గడ్డం వివేక్‌లకు శాఖలు కేటాయించాల్సి ఉంది. కాంగ్రెస్ పెద్దలతో మాట్లాడిన తరువాత సీఎం వారికి శాఖలు కేటాయించనున్నారు.గడిచిన పది రోజులుగా రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి మీనాక్షి నటరాజన్ రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజక వర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు, పోటీ చేసిన నాయకుల అభిప్రాయాలు తీసుకున్నారు. ప్రధానంగా ప్రభుత్వ పనితీరు, పార్టీ స్థితిగతులు, మంత్రుల పని తీరు, ఇతర పార్టీల బలాబలాలు, నాయకుల మధ్య విభేదాలు తదితర అంశాలపై ఆరా తీశారు. చాలా మంది ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు మంత్రుల పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.మంత్రుల శాఖల మార్పులు చేర్పులు జరగనున్నాయా? : స్థానికంగా కూడా అధికారులు సక్రమంగా పలకడం లేదని, పేరుకే కాంగ్రెస్ ప్రభుత్వమని బీఆర్ఎస్ వాళ్లకే పనులు అవుతున్నాయని కొన్ని నియోజకవర్గాలకు చెందిన నాయకులు ఆరోపణ వ్యక్తం చేశారు. మంత్రివర్గ విస్తరణ జరిగినందున సీఎం రేవంత్ రెడ్డి కొత్తగా మంత్రివర్గంలోకి వచ్చిన ముగ్గురికి శాఖలు కేటాయించడమే కాకుండా, ఇప్పుడున్న మంత్రుల శాఖల మార్పులు, చేర్పులు చేసేందుకు కూడా సిద్ధమైనట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. ప్రధానంగా అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న, సమర్థవంతంగా పని చేయలేని, నిఘా వర్గాల నివేదిక, మంత్రుల పనితీరు, పార్టీ నాయకుల అభిప్రాయాలు తదితర అంశాలన్నింటిని పరిగణనలోకి తీసుకుని మార్పులు చేర్పులు చేస్తారని పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. గతంలో కేసీఆర్ కేబినెట్‌లో ఎవరికి ఏయే శాఖలు ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం శాఖల కేటాయింపు ఎలా ఉంది. కేటాయించిన శాఖల్లో ఆయా మంత్రులు సమర్థవంతంగా పని చేస్తున్నారా లేదా తదితర అంశాలు పరిశీలన చేసి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది.ఏఐసీసీ తుదినిర్ణయం తర్వాతే : అయితే కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు దగ్గర నుంచి ఉన్న మంత్రుల శాఖల మార్పులు – చేర్పులు వరకు ఏఐసీసీ తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. దగ్గరల్లో స్థానిక సంస్థల ఎన్నికలు ఉండే అవకాశం ఉండడంతో మార్పులు, చేర్పులు చేయడం ద్వారా నష్టం జరగకుండా కూడా తగు జాగ్రత్త తీసుకుంటారని సమాచారం. సీఎం వద్ద ఎక్కువ శాఖలు ఉండడంతో ఆయన వద్ద నుంచి మూడు, నాలుగు శాఖలు మంత్రులకు ఇచ్చే అవకాశం ఉన్నట్లు ఏఐసీసీ వర్గాలు చెబుతున్నాయి. అన్ని అంశాలు పరిగణనలోకి తీసుకుని అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లి వారి అనుమతితో రేవంత్ రెడ్డి ఈ రాత్రికి లేదా మంగళవారం ఉదయానికి కాని స్పష్టత ఇచ్చే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక

మంగళవారం 10-06 - 2025

## శ్రీ ఎల్లమ్మ బోనాల జాతరకు టౌన్ సీఐకి గౌడ సంఘం ఆహ్వానం.



**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి జూన్ 09** :హుజూరాబాద్ పట్టణంలో జరుగుతున్న శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాల జాతర సందర్భంగా టౌన్ సీఐ కరుణాకర్‌ను గౌడ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు.గౌడ సంఘం అధ్యక్షుడు బోనగాని కుమార్ గౌడ్ నేతృత్వంలో సంఘం కార్యవర్గ సభ్యులు బొనగాని ఎల్లయ్య, తాళ్లపెల్లి సుదర్శన్, పంజాల సతీష్, శ్రీపతి ప్రసాద్, పంజాల శ్రీధర్, పూదర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.జాతరను ఘనంగా నిర్వహించేందుకు అందరూ కృషి చేయాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## ఆర్జీయూకేటీకి భారీగా దరఖాస్తులు...

### పది రోజుల్లో 10,000 దరఖాస్తులు




**బాసర/జూన్ 09/తెలంగాణ సేన న్యూస్ :** రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ బాసర (నిర్మల్ జిల్లా) మహబూబ్‌నగర్ క్యాంపస్‌లకు దరఖాస్తులు భారీగా వస్తున్నాయి. దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైన పది రోజుల్లోనే 10,000కు పైగా దరఖాస్తులు అందినట్లు ఆర్జీయూకేటీ ఇన్‌చార్జ్ వైస్ ఛాన్సలర్ ఏ. గోవర్ధన్ మీడియా ద్వారా తెలిపారు. గతంతో పోలిస్తే ఈసారి దరఖాస్తులు గణనీయంగా పెరిగే అవకాశం ఉందని యూనివర్సిటీ అధికారులు అంచనా వేస్తున్నారు. బాసర ఆర్జీయూకేటీలో 1500 సీట్లు, మహబూబ్‌నగర్ క్యాంపస్‌లో 180 సీట్లు అందుబాటులో ఉన్నాయి. దరఖాస్తు గడువుకు మరో 12 రోజులు ఉన్నందున, ప్రస్తుత దరఖాస్తుల సంఖ్య మరింత రెట్టింపు అయ్యే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు.

## ప్రభుత్వ విద్య సంస్థలలో మౌలిక వసతులు కల్పించాలి

### జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందజేత



**నిర్మల్ /జూన్ 09/తెలంగాణ సేన న్యూస్ :** నిర్మల్ జిల్లా లోని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు తొందరగా పూర్తి చేయలేని జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ప్రభుత్వం ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయం కల్పించాలని నవ తెలంగాణ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి పల్లపు తులసిరామ్ డిమాండ్ చేశారు ఈరోజుతో బడిబాట కార్యక్రమం లో భాగంగా విద్యాసంస్థల్లో విద్యార్థులకి స్కూల్ ప్రారంభం అయ్యే సరికి సకలం లో పట్య పుస్తకాలు అందించాలి విద్యార్థులకి కూర్చోవడానికి డెస్క్ బెంచీలు స్కూల్లలో ఏర్పాటు చెయ్యాలి విద్యాసంస్థల్లో ఉన్న చిన్నపాటి మరమత్తులు ఉంటే తొందరగా చెపించాలని ప్రభుత్వ విద్య సంస్థలలో విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా చర్యలు చేపట్టాలి, గుర్తింపు లేని ప్రయివేటు విద్యాసంస్థలనీ ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్న విద్యాసంస్థలను సీజ్ చెయ్యాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో నవ తెలంగాణ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి పల్లపు తులసిరామ్ జిల్లా నాయకులు ననిమినోల్ల భోజన్న శ్రీనివాస్ నవీన్ సతీష్ తదితరులు పాల్గొన్నారు

## వర్ష కాలం నేపథ్యం లో రోడ్లకు తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టండి

### అధికారులను అదేశించిన ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్



**భైంసా/జూన్ 09/తెలంగాణ సేన :** వర్షకాలం నేపథ్యంలో గుంతల మయమైన రోడ్ల వల్ల ప్రజానికానికి ఇబ్బందులు కలగకుండా తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టాలని అధికారులను ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అదేశించారు..తక్షణమే నివేదిక లు ఇవ్వాలని ఎక్కడైతే వంతెన లు, అవసరమో గుర్తించాలని సూచించారు.. ప్రజలకు రాక పోకలకు ఇబ్బందులు కలగకుండా, ఆర్టీసీ బస్సులు, ఆటో లు నడిచేలా గుంతలు పూడ్చలన్నారు.మండలాల వారిగా పంచాయతీ రాజ్ ఇంజనీర్ ల తో సమస్య విషయమై చర్చించారు.మరమ్మత్తులకు ఎంత అవసరమో తక్షణమే ప్రతిపాదనలు ఇవ్వాలన్నారు..సమావేశం లో పంచాయత్ రాజ్ ఇ. ఇ. చందుజాదవ్ తో పాటు అన్ని మండలాల ఏ. ఇ. లు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను వేగంగా పరిష్కరించండి:

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



**నిర్మల్ /జూన్ 09/తెలంగాణ సేన న్యూస్. :** ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. ప్రతి దరఖాస్తులో పేర్కొన్న అంశాన్ని సమగ్రంగా పరిశీలించి, వాస్తవ స్థితిగతులను పరిగణనలోకి తీసుకొని తక్షణమే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వర్షాకాలం నేపథ్యంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో శానిటేషన్ చర్యలు నిర్లక్ష్యం కాకుండా నిర్వహించాలని సూచించారు. స్కూల్లు, హాస్టళ్ళు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులకు ఎరువులు, విత్తనాల సరఫరాలో ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై సమీక్ష చేసి, పనుల్లో వేగం తీసుకురావాలని సూచించారు. ప్రజల సంక్షేమం దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్క శాఖ సమన్వయంతో పనిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రజావాణి లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వివేక్ వేంకట స్వామికి మంత్రి పదవి సంతోషకరం

### మండల అధ్యక్షులు రావుల గంగారెడ్డి



**ముధోల్/జూన్ 09/తెలంగాణ సేన న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ఎమ్మెల్యే వివేక్ వేంకటస్వామికి పదవి దక్కడం పట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల గంగారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఎస్సి సామాజిక వర్గానికి మంత్రి వర్గంలో ప్రాతినిధ్యం కల్పించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలి పారు. పేద, బడుగు, బల హీన వర్గాల అభివృద్ధికి వివేక్ వేంకటస్వామి నిండు హృదయంతో చేసిన సేవకు ఇది న్యాయమైన గుర్తింపుగా అభివర్ణించారు. ప్రత్యేకంగా, తెలంగాణ ఉద్యమాన్ని ఢిల్లీ దాకా తీసుకెళ్లి, జాతీయ నేతలను ఒప్పించి, పార్ల మెంటులో తెలంగాణ బిల్లుకు మద్దతు సాధించిన అసలైన ఉద్యమకారుడికి ఈ పదవి లభించడం గర్వకారణమన్నారు. ఎస్సిల హక్కుల కోసం, వారి రాజకీయ ప్రాతినిధ్యాన్ని పెంచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తదుపరి రోజుల్లో మరింత న్యాయం చేయాలని కోరారు. వివేక్ వెంకటస్వామి దీర్ఘ కాలంగా చేసిన కృషికి ఇది తగిన గుర్తింపు అని పేర్కొన్నారు.

## సాయిలు మైసేకర్ కు సంత్ కబీర్ జాతీయ పురస్కారం



**భైంసా/జూన్ 09/తెలంగాణ సేన న్యూస్.:** సంత్ కబీర్ దాస్ జయంతి సందర్భంగా జూన్ 11న మహారాష్ట్రలోని నాగపూర్ లో క్రాంతికారి సంత్ కబీర్ గ్రంథాలయ సమితి ఆధ్వర్యంలో సంత్ కబీర్ మెగా ఫెస్టివల్ 2025 జరగనున్నది. ఇందులో భాగంగా సాహిత్య సామాజిక రంగంలో దేశవ్యాప్తంగా కృషి చేస్తున్న 20 మందిని సంత్ కబీర్ జాతీయ పురస్కారాలు 2025 లకు ఎంపీక చేయగా భైంసాకు చెందిన ఎస్సీ ఫర్ ఎస్సీ రైట్స్ అధ్యక్షులు, సామాజిక కార్యకర్త యం.సాయిలు మైసేకర్ ఎంపికైనట్లు నిర్వాహకులు, సంత్ కబీర్ గ్రంథాలయ అధ్యక్షుడు ప్రదీప్ పుల్జలే తెలిపారు. ఈనెల 11న నాగపూర్ లోని కామటిలో బహుమతుల ప్రధానోత్సవం ఉంటుందన్నారు. ఎంపికైన వారికి నేపాల్ దేశ ఆరోగ్య శాఖ మంత్రి శత్రుఘ్న ప్రసాద్ సింగ్ సావిత్రిబాయి పూలే వంశీయులు దిలీప్ గణపతి నేవసే పాటిల్ సాతారా అవార్డులు అందజేస్తున్నారు. ఈ అవార్డు ఎంపికైన యం. సాయిలు మైషేకర్ ను బహుభాషా కవి ప్రముఖ సాహితీవేత్త మధు బావల్కర్, యస్.యస్.డి., బీ.యస్.ఐ బౌద్ధాచార్యులు ప్రసంజీత్ హేమ్లె, అంబేద్కర్ సంఘాల నాయకులు శంకర్ చంద్రే, ప్రసన్నజిత్ అగ్రే, రాజేష్ చంద్రే, సుదర్శన్ వాగ్మారే, జి. పి. మీసాలే, గంగాధర్ దాగెకర్, వివిధ సంఘాల సభ్యులు, తదితరులు అభినందనలు తెలిపారు.

# యోగా సాధన జీవితంలో భాగం కావాలి : కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



బన్సీలాల్ పేట్, జూన్ 9 : శారీరకంగా, మానసికంగా ప్రతిరోజు ఉల్లాసంగా ఉండాలంటే యోగ సాధన దైనందిన జీవితంలో భాగం కావాలని కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. సోమవారం కవాడిగూడలోని పి.ఐ.బి సెమినార్ హాల్ లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ సన్నాహక సమావేశం నిర్వహించారు. తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్ మెంట్ అసోసియేషన్ ప్రతినిధులతో జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. జూన్ 20వ తేదీ ఉదయం 6 గంటలకు లాల్ బహదూర్ స్టేడియంలో 50 వేల మందితో భారీ ఎత్తున సామూహిక యోగ సాధన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. మనం తింటున్నా ఆహారం, పీల్చుతున్న గాలి, తాగుతున్న నీరు అన్ని కలుషితం అవుతున్నాయని, అనవసరంగా ఆసుపత్రులకే సంపాదనంతా ఖర్చు పెట్టాల్సి వస్తుందని కిషన్ రెడ్డి అన్నారు. శారీరక శ్రమ తగ్గడం వల్ల అత్యధిక ప్రజలు ఊబకాయం బారిన పడుతున్నారని, ఇది ఆరోగ్యానికి అనర్ధదాయకమని అన్నారు. ప్రపంచానికి యోగాను పరిచయం చేసింది భారతదేశమేనని అన్నారు. కుల, మత, వర్గ, లింగ, వయోభేదం లేకుండా ప్రజలు స్వచ్ఛందంగా జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం విజయవంతం చేయాలని కోరారు. ప్రతీ ఒక్కరూ నిత్యం ఆరోగ్యంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, ఎన్.వి.ఎస్.రెడ్డి, ట్రస్మా ప్రతినిధులు పి ఎల్ శ్రీనివాస్, శ్యామ్ సుందర్ గౌడ్, గౌతమ్ రావు, యాదగిరి రావు, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ రావు, ఎస్.ఎన్. రెడ్డి, మధుసూదన్, శేఖర్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు వీరేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి శివరామకృష్ణ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగలేదు

### ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి



**ములుగు తెలంగాణ సేన :**అర్హులైన వారికే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాం ఇందిరమ్మ ఇండ్ల జాబితాను మరొకమారు చూసి మాట్లాడాలని బి.ఆర్.ఎస్.నాయకులకు సూచన ఇందిరమ్మ లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేశాం బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులు కావాలని సీతక్క ని బద్నాం చేయడానికి యత్నం అధికారులతో విచారణ చేపట్టి అర్హులను ఎంపిక చేయడం జరిగింది అర్హులైన లబ్ధిదారులను గ్రామ సభ పెట్టీ మరి ఎంపిక చేయడం జరిగింది. గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వంలో లాగా గ్రామ సభ పెట్టకుండా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయలేదు. ఇకనైనా బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులు తమ అసత్య ఆరోపణలు మానుకోవాలని లేకపోతే చట్టరీత్య తగు చర్యలు తీసుకుంటాం. ఒకవేళ బి.ఆర్.ఎస్. పార్టీ నాయకులు చెప్పినట్టు ఐదు నుండి పది ఎకరాలు ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయితే నిరూపించండి. అంతేకాని నోటికి ఏది వస్తే అది మాట్లాడడం మానుకోవాలి. తేది: 09.06.2025 సోమవారం అనగా ఈరోజున గోవిందరావుపేట మండల కేంద్రంలో మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మద్దాలి నాగమణి గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి విచ్చేసి కావాలని ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో అవకతవకలు జరిగాయని, కాంగ్రెస్ పార్టీని, సీతక్క ని బద్నాం చేయాలని బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులు చూస్తున్నారని, ఇకపైన అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదని అన్నారు. ఈ సందర్భంగా కళ్యాణి మాట్లాడుతూ గత పదేండ్ల బి.ఆర్.ఎస్.పాలనలో ఎన్ని ఇండ్లు ఇచ్చారో బి.ఆర్.ఎస్.పార్టీ చెప్పాలని, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్ఠాత్మకంగా నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇస్తే కావాలని బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీపై బురద జల్లడం సరైన పద్ధతి కాదని, ములుగు నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లతో పాటుగా ఐ.టి.డి.ఏ. తరుపున 1500 ఇండ్లను మంజూరు చేపించిన ఘనత మంత్రి సీతక్క ది, సీతక్క నిరంతరం ప్రజా సేవ కోసం పరితపిస్తూ ములుగు నియోజకవర్గానికి 5000 ఇందిరమ్మ ఇండ్లను తీసుకువచ్చింది సీతక్క ని, మంత్రి సీతక్క కీర్తిని, పేరును చూసి ఓర్వలేని నాయకులు కుటిల రాజకీయాలు చేస్తున్నారు అని, గత పదేండ్ల పాలనలో నిరుపేదలకు ఇండ్లు లేవన్న సోయి బి.ఆర్.ఎస్. పార్టీ నాయకులకు ఎందుకు లేదని, కాంగ్రెస్ పార్టీ ఇల్లు లేని ప్రతి ఒక్కరికీ ఇల్లు ఇవ్వాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించింది అని, ఖచ్చితంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు వచ్చేలా విడతల వారిగా ప్రతి సంవత్సరం ఇండ్లు ఇస్తాం అని, మళ్ళీ దసరా పండుగ సందర్భముగా రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం అని అన్నారు. అలాగే నిజంగా ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో ఏదైనా తప్పు జరిగితే నిరూపించి నిలదీయండి అని, అంతే కానీ సీతక్క మీద, కాంగ్రెస్ పార్టీ మీద కావాలని అక్కసుతో అసత్య ఆరోపణలు చేస్తే ఖచ్చితంగా కఠిన చర్యలు తీసుకుంటాం అని అన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకులు కూడా మానవతా విలువలను పెంపొందించుకోవాలి అని, బి.ఆర్.ఎస్.పార్టీ వారి పదేండ్ల పాలనలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి 5 లక్షల రూపాయలతో రెండు పడక గదుల ఇండ్లు నిర్మిస్తాం అని ఎందుకు నిర్మించలేదో ఆత్మవిమర్శ చేసుకోవాలి అని, అంతేకాని ప్రజల సంక్షేమం కోసం పని చేస్తున్న ప్రభుత్వ ప్రజా పాలనను, మంత్రి సీతక్క గారిని కావాలని విమర్శిస్తే సహించేది లేదని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో అవకతవకలు జరిగాయని బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులు చెప్పడం సమంజసం కాదని, అధికారులతో పారదర్శకంగా సర్వే చేపించి ఇందిరమ్మ ఇండ్లను ఇళు లేని నిరుపేదలకు అందేలా చర్యలు తీసుకున్నామని, కావాలని కాంగ్రెస్ పార్టీని, సీతక్కని బద్నాం చేయడానికి అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. అలాగే ఇసుక దందా గత పదేండ్ల పాలనలో రోడ్లు ఖాళీ లేనంతగా బి.ఆర్.ఎస్.పార్టీ హయాంలో జరిగిందని, అక్రమ ఇసుక రవాణా గురించి బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులు సిగ్గు చేటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండల మహిళా కాంగ్రెస్ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు అందరూ పాల్గొన్నారు.

# మన రాజ్యం మనం స్థాపించుకుందాం

### బిర్సాముండా 125వ వర్ధంతి వేడుకలు



**కొత్తగూడ తెలంగాణ సేన. :** బ్రిటిష్ రాణి రాజ్యం అంతం చేసి మన రాజ్యం మనం స్థాపించుకుందాం అని పోరాడిన ఆదివాసీ పోరాట యోధుడు "బిర్స ముండా" మత మార్పిడిలకు వ్యతిరేకంగ, ఆదివాసీ సాంసృతి సంప్రదాయలు విచ్చిన్నం కాకుండ,జల్-జంగిల్-జమిన్ పై హక్కులు కావాలని పోరాటంపూనేం సందీప్-తుడుం దెబ్బ మండల అధ్యక్షులు గుమ్మడి లక్ష్మి నారాయణ ఎంఈఓ: కొత్తగూడ మండల కేంద్రంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి "తుడుం దెబ్బ" ఆదివాసీ సంక్షేమ పరిషత్"ఆదివాసి ఉద్యోగులు" ఘనంగా "బీర్సాముండా 125వ వర్ధంతి "కార్యక్రమాన్ని చేపట్టిన నిర్వహించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న ఒక గిరిజన విప్లవ పోరాట వీరుడు "బిర్సముండా" ప్రస్తుతం ఝూర?ండ్ రాష్ట్ర ప్రాంతానికి చెందిన ముండా తెగకు చెందిన బీర్సా అక్కడ క్రైస్తవులు చేస్తున్న మతమార్పిడులకు వ్యతిరేకంగా ఉద్యమించాడు. గిరిజనుల జీవన విధానాలను మార్చి వేస్తున్న క్రైస్తవ సంస్థలకు వ్యతిరేకంగా "ఆదివాసుల సంస్కృతి సాంప్రదాయాలు విచ్ఛిన్నం కాకుండా "జల్-జంగిల్-జమీన్" మాది అంటూ బ్రిటిష్ వారితో పోరాడాడు. గిరిజనులు స్కూల్లో చేరి చదువుకోవాలంటే క్రైస్తవులుగా మారాలి అన్నది ఆ ప్రాంత భావన. బిర్స నీ సైతం మతం మార్చి బిర్స డేవిడ్ గా పిలిచారు. మిషనరిలు. మిషనరుల మోసాన్ని తెలుసుకొని తిరిగి తన జాతి ధర్మానికి కట్టుబడి క్రైస్తవ సంస్థల ఆగడాల మీద పోరాటం చేశాడు. బ్రిటిష్ రాణి రాజ్యం అంతం చేసి మన రాజ్యం మనం స్థాపించుకుందాం అని నినాదంతో పోరాటం ప్రారంభించిన బిర్స ముండా బ్రిటిష్ పాలకులు వారి తాబేదారుల కప్పములను నిరసించి తిరుగుబాటుకు నాయకత్వం వహించాడు. ఇదంతా 20 ఏళ్ల యువకుడి గానే బిర్స సాధించాడు. బిర్సముండా నాయకత్వంలో విల్లంబులు బాణాలు ధరించి పోరాటం ప్రారంభించారు. గిరిజనులు ఏడు ఎనిమిదేళ్ల పాటు ఆ పోరాటం అలా సాగింది.1889 సంవత్సరంలో ఆ తిరుగుబాటు తారస్థాయికు చేరింది. గిరిజన తెగల మధ్యలో విభేదాలు సృష్టించి ఒకరినొకరు పట్టించేందుకు సిద్ధమయ్యారు. దట్టమైన అడవిలో భార్య పిల్లలతో నిద్రిస్తున్న బీర్సా నీ నమ్మకద్రోహులు కనిపెట్టి నిద్రిస్తున్న బిర్స నీ బంధించి తెల్ల దొరలకు అప్పగించారు. బహిరంగ ప్రదేశంలో బిర్స ముండా కి ఏమన్నా జరిగితే స్థానికులు సహించరానీ గ్రహించిన పోలీసులు హడావుడిగా ఆయన్ని రాంచీలో ఉన్న జైలుకు తరలించారు.జైల్ లో బిర్స ముండా ను చిత్రహింసలు చేసి జైల్లో కలరా సోకిందని తప్పుడు మాటలతో గిరిజనులను నమ్మించి జైలులో విష ప్రయోగం చేసి చంపేసి బిర్సా ముండా కీ బహిరంగంగ అంతక్రియలు చేసి అతని హీరోగా చేయటం ఇష్టం లేని బ్రిటిష్ పాలకులు జైలు ఊడ్చే వ్యక్తి చేత కొరివి పెట్టించారు. హుర్ము నది తీరంలో అంతక్రియలు జరిపి ఆ ప్రదేశం గుర్తుపట్టడానికి వీలు లేకుండా చేశారు. సరిగ్గా బిర్స ముండా చనిపోయిన 100 సంవత్సరాల తరువాత బీహార్ రాష్ట్రం నుండి ఝూర?ండ్ రాష్ట్రం ఏర్పడడం జరిగింది. ఝూర?ండ్ రాష్ట్రంలో బిర్స ముండా పేరుతో ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్,యూనివర్సిటీ, రైల్వే స్టేషన్,పోస్టల్ స్టాంప్స్ మె... వాటికీ అయన పేరు పెట్టడం జరిగింది. పార్లమెంట్ సెంట్రల్ హాల్లో బిర్స ముండా చిత్రపటాన్ని ఈ దేశ స్వాతంత్రం కోసం అమరులైన గిరిజనుల త్యాగానికి గుర్తుగా ఉంచడం జరిగింది. అటువంటి గౌరవం దక్కించుకున్న ఒకే ఒక్క గిరిజన నాయకుడు "బిర్సముండా". మతమార్పిడులకు వ్యతిరేకంగా, ఆదివాసీ సాంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూ, జల్-జంగిల్ -జమీన్ నినాదంతో పోరాడి అమరుడయ్యాడు. ఆదివాసీలు బిర్స ముండా పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని పోరాటం కొనసాగించాలని అన్నారు. కార్యక్రమం లో పూనేం సందీప్ "తుడుం దెబ్బ" మండల అధ్యక్షులు కొత్తగూడ,గుమ్మడి లక్ష్మీ నారాయణ %వీజూ%, ఆగబోయిన ప్రశాంత్ ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు, ఆదివాసీ ఉద్యోగులు చుంచ సారయ్య దొర, కల్తీ ఎల్లయ్య, వాసం కిషేందర్, ఆదివాసీ నాయకులు తాటి సుదర్శన్,ఈసం శోభన్, ఈసం రంగా రావు, పుల్స%శీ% సారంగపాణి, తుర్స క్రిష్ణ,ఏంపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు


## స్వర్ణ గిరిలో సుదర్శన నారసింహ హవనం



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూన్ 9.:** స్వర్ణ గిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నారసింహ హవనం నిర్వహించారు. సోమవారం భువనగిరి పట్టణంలో స్వర్ణ గిరి దేవస్థానంలో ఆది మధ్యాంతరహితుడైన వెంకటేశ్వరుడిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ, భక్త జనులు గోవిందనామ స్మరణములతో , మేళ తాళ మృదంగం ,మంగళ వాయిద్య ధ్వనుల మధ్య తిరు వీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. జగదేక చక్రవర్తి అయినా పద్మావతి గోదాదేవి సమేత వేంకటేశ్వరుడి కి పట్టు పీతాంబరాలు ధరింపజేసి సువర్ణ భరిత వజ్ర భరణాలతో సుగంధ భరిత పుష్పమాలతో అలంకరించి అర్చక స్వాములు స్వామి వారిని విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని వైభవోత్సవం మండపంలో వేద పండితులు మంత్రోచ్ఛరణములు మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్త జనులు స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకిస్తూ దివ్యాను భూతులు పొందారు.

## బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించండి

### మండల విద్యాధికారి జి. మైసాజి



**బాసర:జూన్ 09/తెలంగాణ సేన న్యూస్. :** బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని బాసర మండల విద్యాధికారి జి. మైసాజి సూచించారు. మండల కేంద్రమైన బాసరలోని రవీంద్రపూర్ కాలనిలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటుకు ధీటుగా సౌకర్యాలు కల్పిస్తుందని వివరించారు. ఉచితంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ అందించడంతోపాటు రుచికరమైన మధ్యాహ్న భోజనాన్ని సైతం అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ఉపకార వేతనాలను అర్హత సాధించిన విద్యార్థులకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు నిష్ణాతులైన ఉపాధ్యాయులచే బోధన నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీనివాస్, విద్యార్థులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పత్రాన్ని అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**కొత్తగూడ తెలంగాణ సేన :** మంత్రివర్యులు సీతక్క అదేశం తో గంగారం మండలం పూనుగొండ్ల గ్రామపంచాయతి లోని రామారం గ్రామంలో ఈక సతీష్ కు ఇందిరమ్మ ఇండ్ల పత్రాన్ని అందజేస్తున్నా గంగారం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పెనుక పురుషోత్తం, మాజీ సర్పంచు సారలక్ష్మి కాంతారావు,

## మూడు నెలల రేషన్ ఒకేసారి హర్షం వ్యక్తం చేసిన లబ్ధిదారులు మూడు సార్ల వేలిముద్రతతో రేషన్ ఆలస్యం




**తెలంగాణ సేన న్యూస్/ జూబ్లీహిల్స్ నియోజకవర్గం** , రైమత్ నగర్ డివిజన్,..... ( ఎన్ ఎస్ బి నగర్ (సర్కిల్ 07,దుకాణం నెంబర్ ,788 ) ఖైరతాబాద్ మండలంలోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ షాపులో మూడు నెలల బియ్యం ఒకేసారి పంపిణీ చేయడం వల్ల ఒకే వ్యక్తికి మూడు సార్లు వేలిముద్ర వేయడం వల్ల రేషన్ ఆలస్యం అవుతుందని లబ్దిదారులు వాపోతున్నారు. బ్లూటూత్ కనెక్షన్ వల్ల మిషన్లు మోరాయిస్తున్నాయని లబ్దిదారులు గంటల కొద్ది ఎండలో నిలబడుతున్నారని రోజుకు 10 నుంచి 20 మంది కూడా రేషన్ ఇవ్వలేకపోతున్నామని రేషన్ డీలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను అధికారులు స్పందించి మూడు సార్లు కాకుండా ఒకేసారి వేలిముద్ర వేస్తే వచ్చేటట్టు ప్రయత్నం చేయాలని వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని లబ్దిదారులు కోరుతున్నారు.

## దరఖాస్తులను వెంటనే విచారించి తగిన న్యాయం చేయాలి

### తుర్కపల్లి మండలం మాదాపూర్ లో భూ భారతి రెవెన్యూ సదస్సులో

### ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ ,జూన్ 9.** :దరఖాస్తులను రెవెన్యూ అధికారులు వెంటనే విచారించి తగిన న్యాయం చేయాలని ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేంద్రరెడ్డి సూచించారు. సోమవారం తుర్కపల్లి మండలం మాదాపూర్ లో భూభారతి రెవెన్యూ సదస్సులో పాల్గొన్నారు. సందర్భంగా మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూ భారతి రైతులకు భూముల పట్ల భరోసా కల్పించనున్నదన్నారు ఈ గ్రామ ప్రజలు వారి భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు రెవిన్యూ అధికారులకు ఇస్తున్న తీరును పరిశీలించారు. ఈ దరఖాస్తులను వెంటనే విచారించి వారికి తగిన న్యాయం చేయాలనీ అధికారులకు సూచించడం జరిగింది. కార్యక్రమం లో తహసీల్దార్ డిప్యూటీ తహసీల్దార్ , ఆర్ ఐ లు , రెవెన్యూ సిబ్బంది మాజీ ప్రజా ప్రతినిధులు , గ్రామ పెద్దలు , రైతులు , పాల్గొన్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
మంగళవారం 10-06 - 2025

# వధూవరులను ఆశీర్వదించిన బీ,ఆర్,ఎస్ రాష్ట్ర నాయకులు రాహుల్ కిరణ్ చంటి



**తెలంగాణ సేన న్యూస్ :** అందోల్ నియోజకవర్గం సంగారెడ్డి జిల్లా వట్టిపల్లి మండల్ మాజీ ఎంపీపీ కృష్ణవేణి/నర్సింలు గారి సోదరి చంద్రకళ అండ్ శివరామకృష్ణ వివాహానికి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన %దీ=హా% పార్టీ రాష్ట్ర నాయకులు రాహుల్ కిరణ్ చంటి. మరియు మార్కెట్ మాజీ చైర్మన్ రజినీకాంత్ . ఈ శుభకార్యక్రమంలో వట్టిపల్లి మండల్ %దీ=హా% పార్టీ సర్పంచులు ఎంపీపీలు ఎంపీటీసీలు యూత్ అధ్యక్షులు మండల నాయకులు బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మండల్ కోశాధికారి సోషల్ మీడియా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సబ్ జూనియర్ హాకీ టోర్నీలో కరీంనగర్ జిల్లాకి ప్రాతినిధ్యం



**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి జూన్ 09** ఆదిలాబాద్‌లో సోమవారం నుండి ఈ నెల 11వ తేదీ వరకు జరుగుతున్న రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ హాకీ టోర్నమెంట్‌లో కరీంనగర్ జిల్లా తరపున హాకీ క్రీడాకారులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ సెక్రెటరీ తారక్ హైమద్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ బండా శ్రీనివాస్, మాట్లాడుతూ, మా జిల్లా నుంచి ఎంపికైన యువ ఆటగాళ్లు ప్రతిభను చాటుకుని జిల్లా ఖ్యాతిని మరింతగా పెంచుతారనే ఆశాభావం ఉన్నది. రాష్ట్ర స్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించి జాతీయ స్థాయికి అర్హత పొందాలని ఆకాంక్షిస్తున్నాం అని తెలిపారు.

**టోర్నమెంట్ కోసం కరీంనగర్ జిల్లా నుంచి ఎంపికైన జట్టు సభ్యులు**

కృతిక్ పటేల్, చిన్నవేని అఖిల్,వినీల్ కుమార్, కొండపాక రిత్విక్, జయంత్,రామ్ చరణ్, కిషోర్, మొహమ్మద్ అవాన్, దుర్గరాజు, సర్దార్ అశ్మీత్ సింగ్, సర్దార్ కరణ్‌రాజ్ సింగ్,శ్రీరామ్ (కెప్టెన్), సాయి విఘ్నేష్, సోని అశుతోష్, హర్షిత్, తల్లపెల్లి సైనాథ్, తమ్మిశెట్టి శశాంక్, హర్విందర్ సింగ్, తల్లపెల్లి విష్వక్సేన్. ఈ యువ క్రీడాకారులకు జిల్లాలోని క్రీడాభిమానుల నుంచి అభినందనలు తెలిపారు.

# ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## ప్రజావాణిలో కలెక్టర్ హనుమంతరావు



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూన్ 9 :** వివిధ ప్రాంతాల ప్రజల సమస్యల నుంచి వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుంచి 41 అర్జీలను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తో కలసి స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 28,జిల్లా పరిషత్ 4, మున్సిపాలిటీ 3,జిల్లా పంచాయతీ శాఖ 2, హౌసింగ్, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, పశు వైద్య శాఖ, ఎస్సీ కార్పొరేషన్ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన. :** పట్టణం 5వ వార్డుకు చెందిన వరంగంటి విజయ-వెంకటేశ్వర్లు దంపతుల కుమారుడు వంశీ-హవంతిక లా రిసెప్షన్ వేడుకలకి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు వివిధ మండల పార్టీ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు యువజన సంఘం నాయకులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

# "సంజీవ్" పోస్టర్‌ను ఆవిష్కరించిన నిర్మాత-దర్శకులు మధుర శ్రీధర్




**హైదరాబాద్, జూన్ 9 (సోమవారం):** స్వతంత్రంగా రూపొందుతున్న చిత్రం "సంజీవ్" యొక్క ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ఈ రోజు హైదరాబాద్‌లో ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ నిర్మాత-దర్శకులు శ్రీ మధుర శ్రీధర్ గారు మరియు తెలుగు చలన చిత్ర దర్శకుడు సంజీవ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ చిత్రానికి అనిల్ నక్క దర్శకత్వం వహిస్తున్నారు. త్వరలో టీజర్, ట్రైలర్ మరియు పాటలను మధుర ఆడియో ద్వారా విడుదల చేయనున్నారని దర్శకుడు అనిల్ నక్క తెలిపారు. రచయితగా మరియు స్క్రీన్‌ప్లే రచయితగా కూడా ఆయన ఈ చిత్రానికి ప్రాణం పోశారు. ఈ చిత్ర కథ భావోద్వేగాలకు ప్రాధాన్యత ఇచ్చేలా ఉండేలా రూపొందించబడిందని యూనిట్ సభ్యులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మ్యూజిక్ డైరెక్టర్ జాన్ కె జోసెఫ్, మరియు నటులు వీర మనోహర్, అచ్యుత్, హరీష్ పాలకుర్తి, శివ శంకర్ చింతకింది తదితరులు పాల్గొన్నారు.

# ఊపొందుకున్న కగార్ వ్యతిరేక ఉద్యమం

సూర్యాపేట,తెలంగాణ సేన న్యూస్: ఆపరేషన్ కగార్ వ్యతిరేక ఉద్యమం ఊపందుకుంది. సూర్యాపేట లో ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలని వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. పోలీసులు ర్యాలీని అడ్డుకొని అరెస్ట్ చేశారు.

## సబ్ ఇన్‌స్పెక్టర్ ముత్యం రాజేందర్ కు సన్మానం



**తెలంగాణ సేన, జూన్ 9 రాయపర్తి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం పోలీస్ స్టేషన్ కి ఇటీవలే బదిలీపై విచ్చేసినటువంటి సబ్ ఇన్స్పెక్టర్ ముత్యం రాజేందర్ ను మర్యాదపూర్వకంగా కలిసి సాదరంగా స్వాగతం పలుకుతూ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు, రాయపర్తి మండలం ఊకల్ గ్రామ సీనియర్ నాయకులు గొల్లపల్లి సదా శ్రీను. ఈ సందర్భంగా సదా శ్రీను మాట్లాడుతూ రాయపర్తి మండలంలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు ఎటువంటి ఆటంకం కలుగకుండా చూడాలని కోరారు. ఎస్సై రాజేందర్ మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా వాటిని వెంటనే పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేస్తే త్వరితగతిన పరిష్కరిస్తానని, ప్రజలకు, శాంతిభద్రతలకు ఆటంకం కలుగకుండా చూస్తానని హామీ ఇచ్చారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ , ఎంపీడీవో

**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి జూన్ 09:** కమలాపూర్ మండలంలోని కమలాపూర్ మండల కేంద్రంలో 350 డబుల్ బెడ్ రూమ్ గృహములు గూడూరు గ్రామంలో 50 గృహములు మర్రిపల్లి గూడెంలో 50 గృహములు ఎనిమిది సంవత్సరాల క్రితం%దీ=హా% ప్రభుత్వం ప్రారంభించి పూర్తి చేయకుండా అసంపూర్తిగా మధ్యలోనే వదిలివేయడం జరిగింది ఇందులో 30 డబుల్ బెడ్ రూమ్ గృహములు ప్రెస్ మిత్రులకు కూడా కేటాయించడం జరిగింది. దీనిపై హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఓడితల ప్రణవ్ బాబు గారు స్పందించి ఇల్లు లేని నిరుపేదలకు త్వరితగతన డబుల్ బెడ్రూంలో అందించాలనేటువంటి లక్ష్యంతో రాష్ట్ర గృహ నిర్మాణాశాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారితో మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ గారితో హనుమకొండ జిల్లా కలెక్టర్ గారితో మాట్లాడడం జరిగింది. డబల్ బెడ్ రూమ్ లకు సంబంధించి పెండింగు ఉన్నటువంటి శానిటరీ ఎలక్ట్రిసిటీ వాటర్




సప్లై తదితర పనులు త్వరితగతన పూర్తి చేయుటకు జిల్లా కలెక్టర్ గారిచే చర్యలు తీసుకోబడి, పనులు పూర్తి కాపాడుతున్నవి. అతి త్వరలో డబుల్ బెడ్ రూమ్ పనులు పూర్తిచేసి అర్హులైన పేదలకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అందించబోతుందని తెలియజే



యుచున్నాము ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వాణి జిఎస్ఎల్ అధ్యక్షులు కంభంపాటి ప్రసాద్ గూడెపు మొగులయ్య కూచన నర్సింగం తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ లో మినీ స్టేడియం ఏర్పాటు కోసం కేంద్ర మంత్రి బండి సంజయ్ కి వినతి...

**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి జూన్ 09 :** బీహుజురాబాద్ పట్టణంలో మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని కోరుతూ బిజెపి జిల్లా శాఖ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, హుజురాబాద్ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో సోమవారం రోజున కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు. హుజురాబాద్ లో ఎంతోమంది ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉన్నారని , వారికి సరైన మైదానం లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని ఈ కేంద్రమంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా గత బిఆర్ఎస్ , నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇక్కడి ప్రాంతంలో మినీ స్టేడియం ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చి, ఆ వాగ్దానాన్ని అమలు చేయలేకపోయాయని తెలిపారు. హుజురాబాద్ పట్టణంలో మినీ స్టేడియం ఏర్పాటు కోసం కాలేజీ గ్రౌండ్, హై స్కూల్ గ్రౌండ్ లు



అనుకూలంగా ఉన్నాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో ఆ ప్రాంతాల్లో మినీ స్టేడియం ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు హుజురాబాద్ నియోజకవర్గ మండల అధ్యక్షులు రాముల కుమార్ తూర్పాటి రాజు సంపెల్లి సంపత్ రావు కొలగాని రాజు బైరెడ్డి రమణారెడ్డి ర్యాకం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఉచిత సహాయ ఉపకరణాల మంజూరి

## కలెక్టర్ హనుమంతరావు

**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ ,జూన్ 9 :** తెలంగాణ ప్రభుత్వము దివ్యాంగుల సహకార సంస్థ ద్వారా 2024-25 సంవత్సరానికి గాను జిల్లాలోని వివిద వర్గాల దివ్యాంగులకు ఉచితంగా సహాయ ఉపకరణాలు మంజూరి చేస్తున్నట్లు కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. అర్హత కలిగిన దివ్యాంగుల ను దరఖాస్తు చేసుకోవలసినదిగా జిల్లాకు టార్గెట్ లను కేటాయించారు అని తెలిపారు. జిల్లాకు రెట్రో ఫిటెడ్ మోట్రైజెడ్ వెహికిల్ (49), బ్యాటరీ వీల్ చైర్స్ (15), మొబైల్ బిసినెస్ బ్యాటర్ ట్రై సైకిల్స్ (20), బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటో వెహికల్ (1) హైబ్రిడ్ వీల్ చైర్ అటాచ్మెంట్ వీల్ చైర్స్ (5) టాప్ డిగ్రీ స్టూడెంట్స్ (16) లాప్ టాప్స్ హైయర్ యెడ్యుకేషన్, టెక్నికల్ యెడ్యుకేషన్ (7), టాబ్స్ (12) 5+ స్మార్ట్ ఫోన్స్ (2), ట్రై సైకిల్స్ (6) వీల్ చైర్స్ (6), క్రచెస్ (25), హియరింగ్ ఏయిడ్ (2) వాకింగ్ స్టిక్స్ (25), స్మార్ట్ కేన్స్(12) మరియు యెమ్. సి. ఆర్ చప్పల్ (12), కావున జిల్లాలోని అందరు దివ్యాంగులు ఈ సదుపాయాన్ని ఉపయోగించుకొని వారికి కావలసిన ఉపకరణాలకొరకై ధరఖాస్తు చేసుకోవడానికిగాను https://tgobmms.cgg.gov.in ఆన్లైన్ వెబ్ సైట్ ద్వారా జూన్ 7, 2025 నుంచి జూన్ 18, 2025 వరకు ధరఖాస్తు చేసుకోవలసినది గా సూచించారు. సదవకాశాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# టెస్ట్ అవైలబుల్ పాఠశాలల ప్రవేశం కొరకు దరఖాస్తులు

## జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి

**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,జూన్ 9.:** గిరిజన బాల/బాలికలకు బెస్ట్ ఆవేలబుల్ పాఠశాల నందు ప్రవేశము కొరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. 2025-26 విద్యాసంవత్సరమునకు గిరిజన బాలబాలికలకు బెస్ట్ ఆవేలబుల్ స్కూల్ లో ప్రవేశించుటకు గాను (9) సీట్లు ప్రభుత్వము నుండి కేటాయించబడినది అందులో 3వ తరగతిలో బాల/బాలికలకు (5)సీట్లు, 5వ తరగతిలో బాల/బాలికలకు (3) సీట్లు ,8వ తరగతిలో బాలురకు (1)సీటు కేటాయించడం జరిగింది. దరఖాస్తు ఫారములు ఉచితముగా జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయము, జిల్లా కలెక్టర్ కార్యాలయము రాయిగిరి లో పొంది పూర్తి చేసిన దరఖాస్తులను చివరి తేదీ: జూన్ 17. 2025 సా: 5.00 గం.ల లోగా కార్యాలయంలో సమర్పించి రశీదు పొందగలరు. దరఖాస్తు తో పాటు జత పరుచవలసిన ధృవీకరణ పత్రములు కుల, ఆదాయ ధృవీకరణ పత్రము వార్షిక ఆదాయము గ్రామీణ ప్రాంతాల వారికి రూ. 1,50,000/- పట్టణ ప్రాంతాల వారికి రూ. 2,00,000/- లకు మించి వుండరాదు, ఆధర్ కార్డు, రేషన్ కార్డు, ప్రస్తుతము చదువుచున్న పాఠశాల నుండి పొందిన బోనఫైడ్ సర్టిఫికేట్ మరియు (2) లేటెస్ట్ పాస్ పోర్టు సైజ్ ఫోటోలు, గజిటెడ్ అధికారి సంతకముతో జత పరుచావలేయును. ఆసక్తి గల గిరిజన బాలుర /బాలికలు ఈ అవకాశమును సద్వినియోగము చేసుకోగలరని కొరనైనది, గడువు తదుపరి అందిన దరఖాస్తులు స్వీకరించబడవు. అని ఫో.నెం. 9849704132. జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సంప్రదించాలని తెలిపారు.

# మొక్కలు నాటేందుకు సరిపడే స్థలాలను గుర్తించాలి

## జిల్లాలో 20.531 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యం

## వన మహొత్సవం అన్ని శాఖల సమన్వయంతో విజయవంతం గా చేపట్టండి



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూన్ 9.** : పెద్ద ఎత్తున మొక్కలు నాటడానికి సరిపడే స్థలాలను గుర్తించాలని, కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం వీడియో కాన్ఫరెన్స్ సమావేశం మందిరంలో జిల్లా అటవీ శాఖ అధికారి పద్మజా అధ్యక్షత న జరిగిన సమావేశం లో స్థానిక సంస్థ ల జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు లతో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా లో 20.531లక్షలు మొక్కలు నాటాలన్నారు. మొత్తం మొక్కలు నాటెందుకు సిద్ధం చేశారని తెలిపారు.డి ఆర్ డి ఏ, అటవీ, అగ్రికల్చర్, హార్టికల్చర్, జిల్లా పంచాయతీ, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ, మున్సిపాలిటీ అన్ని శాఖలు సమన్వయం చేసుకుంటూ తమకిచ్చిన లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. ఎక్సైజ్ శాఖ వారు ఈత వనాలను స్థలాలలో పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. నియోజకవర్గాల వారీగా మండలాల వారీగా ఒక రోజు పెద్ద మొత్తంలో మొక్కలు నాటే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. పెద్ద ఎత్తున మొక్కలు నాటడానికి సరిపడే స్థలాలను గుర్తించాలని అధికారులకు సూచించారు. వర్షాకాలం మొదలైనందున జూలై లోపే మొక్కలు పెద్ద ఎత్తున నాటాలని తెలిపారు ప్రజలకు ఉపయోగపడే లాంటి మొక్కలను నాటేలా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు మొక్కలు నాటిన రోజు నుండి చెట్లకి నీళ్లు పొసేందుకు పాదులు చేయాలనీ, ఎరువు వేయాలని, ప్రతిరోజు నీళు పెట్టాలని, మొక్కలకి చుట్టూ ఫినిషింగ్ ఏర్పాటు చేయాలన్నారు. వర్షాలు కురుస్తున్నప్పుడు మొక్కలు నాటాలని అన్నారు. జిల్లాలోని అన్ని మొక్కలు నాటే ప్రదేశాలను గుర్తించి, ఆ ప్రదేశాలు టి జి ఎఫ్ ఎమ్ ఐ ఎస్ వెబ్సైట్ లో జియో-కోఆర్డినేట్ లతో నమోదు చేయాలని ఆన్నారు. ఈ సమావేశం లో భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, సీఈఓ శోభారాణి,డి ఆర్ డి ఓ నాగిరెడ్డి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల ను విస్తృతంగా ప్రచారం

## సంక్షేమ అభివృద్ధి పనుల ప్రజలలోకి

## పదవులు నామినేటెడ్ పోస్టులు పార్టీ కోసం చిత్తశుద్ధితో పనిచేసిన వారికి గుర్తింపు

## రాష్ట్ర ప్రగతికి పెట్టుబడులే లక్ష్యంగా సీఎం కృషి

## బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్



**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్, జూన్ 9.** : ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని ,బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ,ద రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని, పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు ప్రభుత్వం చేపట్టే పథకాల అమలు పై అవగాహన కల్పించాలని కోరారు. ప్రభుత్వ పథకాలు పేదవర్గల అభ్యున్నతికి ఎంతగానో దోహదపడ నుండి అన్నారు. పారదర్శకంగా క్షేత్రస్థాయిలో అమలు పథకాల తీరుపట్ల పార్టీ వర్గాలలో జోష్ నింపు తుందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం తమ పార్టీ దేనని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమా ల ను ప్రజల లో కి తీసుకువెళ్లి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల నుంచి గెలుపు వైపు తీర్పును పొందాలని కోరారు. పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టులను పార్టీ పట్ల అంకితభావం చిత్తశుద్ధితో పనిచేసే వారికి భవిష్యత్తులో ఖచ్చితంగా గుర్తింపు గౌరవం దక్కుతుందని భరోసా ఇచ్చారు. త్వరలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పార్టీ పటిష్టతకు ఇప్పటి నుంచి క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు. పేదలకు సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్నబియ్యం పథకం పేద వర్గాలలో ఆత్మ అభిమానం, గౌరవాన్ని నింపిందని, పథకం అమలు చారిత్రాత్మకమని అభివర్ణించారు. తెలుగు సంవత్సరాది ఉగాది నుంచి సన్న బియ్యం పథకం పేదల పాలిటి వరం, గతంలో రేషన్ బియ్యం తినని వారంతా ఇప్పుడు బియ్యాన్ని గర్వంగా తింటున్నారని, ఇలాంటి చిన్న ఉదాహరణలు పార్టీలోని యువతలో బూస్టింగ్ ఇస్తాయని వివరించారు. గ్రామీణ ప్రాంత యువతకు ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తే ప్రజలు తప్పకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని అన్నారు. నైపుణ్యం కలిగిన యువత భారతదేశాన్ని సమగ్రంగా నిర్మించ గలరని, ఈ ఫలితాన్ని పొందేందుకు ఎంత శ్రద్ధా శక్తులు చూపిస్తారో, ఆ ఫలితాన్ని పొందేందుకు ఉపయోగించే పద్ధతుల విషయంలో అంతే శ్రద్ధ చూపాలని, రాష్ట్ర అభివృద్ధిలో మన భాగస్వామ్యం ఎంత అని ప్రతి యువకుడు ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు. పెట్టుబడులే లక్ష్యంగా సీఎం గా రేవంత్ రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించి నప్పటి నుంచి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు . నాటి నుంచి రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల రూప కల్పన, పెట్టుబడులకు ఆకర్షించేందుకు తెలంగాణను ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దుతున్నారని నూతి వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రాన్ని 2047 నాటికి దేశంలో అగ్రభాగాన నిలపాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కంకణం కట్టు కున్నారని స్పష్టం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ తమ సత్తా చాటి రాష్ట్ర ముఖ్యమంత్రి కి స్థానిక సంస్థల ఎన్నికల గెలుపు గిఫ్ట్ గా ఇవ్వాలని కోరారు. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ దశాబ్ద కాలం గడుస్తున్న ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని , రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకు సాగుతుందని, సామాజిక తెలంగాణ కోసం బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ లు, ఎస్సీ ఉప కులాల వర్గీకరణ, ఇందిరమ్మ ఇండ్లు, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు, ఆరోగ్య శ్రీ ద్వారా పేదలకు 10 లక్షల వరకు ఉచిత వైద్యం, వందేళ్ల చరిత్ర కలిగిన ఉస్మానియా ఆసుపత్రికి పూర్వ వైభవం ఇవన్నీ కాంగ్రెస్ ఖాతాలో ఉన్న అభివృద్ధి పథకాల ని వీటిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి ప్రచారం చేయాలని కోరారు.

సాంస్కృతిక సాంప్రదాయాల వారసత్వానికి, పేరుందిన చిహ్నం తెలంగాణ రాష్ట్రం. ప్రజా శ్రేయస్సు కోసం చేపడుతున్న అభివృద్ధి పనులతో ముందుకు తీసుక పోవటానికి యువశక్తి కృషి అవసరమని, తద్వారా రాష్ట్ర ప్రగతి ఉన్నత శిఖరాలకు అధిరోహించ గలదని ఆశాభావం వ్యక్తం చేశారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
మంగళవారం 10 - 06 - 2025

# మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యం

బడిబాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలపై

మహిళా సంఘాలకు పెట్రోల్ పంపు ఏర్పాటుకు అనువైన స్థలాలను ఎంపిక

జూన్ 12 న పాఠశాల పున ప్రారంభం పండగ వాతావరణం లా ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు పంపిణీ

నూతన మహిళా సంఘాల ఏర్పాటు కు ప్రాధాన్యత

సంఘాలకు సోలార్ విద్యుత్ ప్లాంట్ సబ్ స్టేషన్ పరిధిలో 8 ఎకరాల అనువైన భూమినీ 10 రోజులలో గుర్తించాలి

సి ఎస్ కే రామకృష్ణారావు తో జిల్లాకలెక్టర్ ల తో వీడియో కాన్ఫరెన్స్ లో సమీక్షించిన రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ ,జూన్ 9. :** రాష్ట్రంలో కోటి మంది మహిళా సంఘాల మహిళలను, కోటీశ్వరుల ను చేయాలనే లక్ష్యంతో పలు కార్యక్రమాలు చేపడుతున్నామని ,రాష్ట్ర పంచాయతీ రాజ్ ,గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) ప్రకటించారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ (సీతక్క) ,సి.ఎస్ కే.రామ కృష్ణా రావు లతో కలిసి బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ, కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని, ఇందులో భాగంగా మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలలో మహిళా సంఘాలకు పెట్రోల్ పంప్ ఏర్పాటుకు అనువైన స్థలాలను ఎంపిక చేయాలని, ఒక పెట్రోల్ పంప్ ఏర్పాటు వల్ల 10 కుటుంబాలు బాగు పడతాయని మంత్రి అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాల ద్వారా రైస్ మిల్స్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల స్థాపన, ఆర్టీసీ కు అద్దె బస్సులు నడపడం వంటి అనేక కార్యక్రమాల అమలు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. నవంబర్ నాటికి జిల్లాలో చేపట్టిన నూతన ఇందిరా మహిళా శక్తి భవనాలు పూర్తి చేయాలని, ఈ మహిళా శక్తి భవనాలకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా గత నవంబర్ మాసంలో శంకుస్థాపన చేసుకున్నామని, చాలా జిల్లాలో వీటి పురోగతి ఆశించిన స్థాయిలో లేదని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్ ల సమన్వయం చేసుకుంటూ, నిర్దేశించుకున్న గడువు లోపు పనులు పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టు పనులు వేగంగా జరిగాయని, దీనికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు.

జూన్ 12న పాఠశాలలో పునః ప్రారంభోత్సవం సందర్భంగా పండగ వాతావరణం లో పిల్లలకు ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల పునః ప్రారంభోత్సవం సందర్భంగా పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రం చేయాలని పిచ్చి మొక్కలను పూర్తిస్థాయిలో తొలగించాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో మహిళలకు అవగాహన కల్పిస్తూ నూతన మహిళ సంఘాలను ఏర్పాటు చేయాలని, పేదరికం అధికంగా ఉండే ప్రాంతాలలో అవగాహన కల్పిస్తూ మహిళా గ్రూపుల వల్ల కలిగే బెనిఫిట్స్ పై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల దగ్గర రుణాల కోసం మహిళలు పోయే దుస్థితి రాకుండా, జిల్లాలో పూర్తి స్థాయిలో నూతన మహిళా సంఘాలను తయారు చేసి మహిళలను గ్రూపు లలో చేర్పించాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియ గాంధీ జయంతి నాటికి పూర్తి చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో మహిళా సంఘాల ద్వారా విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం సబ్ స్టేషన్ పరిధిలో 8 ఎకరాల అనువైన భూమి 10 రోజుల్లో గుర్తించాలని అన్నారు. సీ.ఎస్ కె.రామ కృష్ణా రావు మాట్లాడుతూప్రస్తుతం రాష్ట్రంలో బడి బాట కార్యక్రమం నడుస్తుందని, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యా సంవత్సరం ప్రారంభంలో తీసుకోవాల్సిన చర్యలు సంపూర్ణంగా చేపట్టాలని అన్నారు. విద్యార్థుల మీద, ఉపాధ్యాయుల జీతాలు పట్ల, పాఠశాలల మౌలిక వసతుల కల్పన కోసం ప్రభుత్వం భారీ ఎత్తున నిధులు ఖర్చు చేస్తుందని, సంపూర్ణంగా వినియోగం లోకి రావాలని అన్నారు. 100 శాతం పిల్లలు బడులలో ఎన్ రొల్మెంట్ కల్గి ఉండాలని అన్నారు.బడికి వచ్చే పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. వేసవి సెలవులలో జిల్లా కలెక్టర్ల సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దాదాపు లక్షా 12 వేల ఉపాధ్యాయులకు 5 రోజుల పాటు నూతన బోధన పద్ధతుల పై శిక్షణ అందించామని అన్నారు. 10వ తరగతి పూర్తిగా సాధించిన విద్యార్థులు తప్పనిసరిగా పై చదువులు చదివేలా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపాలని సీ.ఎస్ సూచించారు. పాఠశాలలు ప్రారంభించిన మొదటి రోజే పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తుల పిల్లలకు పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. బడి బాట కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలు, ఏ.ఐ టూల్స్ ద్వారా అందిస్తున్న ప్రాథమిక విద్య, డిజిటల్ తరగతులు, పాఠశాలల్లో వచ్చిన మార్పులను వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్స్ పెంచాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలతో ప్రత్యేక సమావేశంలో నిర్వహించే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఎన రోల్మెంట్ గురించి చర్చించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 20 లక్షల పైగా విద్యార్థులు చదువుతున్నారని, పిల్లలు ఏం నేర్చుకుంటున్నారు బడులలో అనే అంశం పట్ల మనం మరింత మెరుగు పర్చుకోవాల్సి ఉంటుందని అన్నారు. తొలిమెట్టు కార్యక్రమం మరింత సమర్థవంతంగా అమలు చేయాలని, దీని పై కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించి రెగ్యులర్ గా తనిఖీలు చేయాలని సీ.ఎస్ ఆదేశించారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను రూపొందించాలని పెట్టుకున్న లక్ష్యం నెరవేరాలంటే మహిళలను భాగస్వామ్యం చేయడం చాలా కీలకమని సీ.ఎస్ పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద వివిధ వాణిజ్య వ్యాపార యూనిట్ల మహిళల చే గ్రౌండింగ్ చేయాల్సి ఉంటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల ఏకరూప దుస్తులు కుట్టిన మహిళలందరికి కుట్టు కూలీ రూ.75 ప్రభుత్వం విడుదల చేసిందని, ఈ నిధులను సంబంధిత మహిళలకు త్వరగా చేరేలా చూడాలని అన్నారు. రూ .110 కోట్ల తో 22 నూతన జిల్లాలో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి భవనాలను నిర్మిస్తుందని, వీటిలో ప్రభుత్వం,రూ .19 కోట్లు విడుదల చేసిందని, కలెక్టర్ స్థానిక పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో రివ్యూ నిర్వహించి పనులు వేగవంతం చేయాలని, నవంబర్ 19 నాటికి ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణం పూర్తి కావాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ హనుమంత రావు, స్థానిక సంస్థ అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, సి ఈ ఓ శోభా రాణి, భువనగిరి ఆర్డిఓ కృష్ణా రెడ్డి, డి ఆర్ డి ఓ నాగిరెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మీకూ రాత్రిళ్లు పదేపదే మెలకువ వస్తుందా ఈ అలవాటు ఎంత డేంజరో తెలుసా



ఇటీవలి కాలంలో చాలా మంది నిద్రలేమితో బాధపడుతున్నారు. రాత్రిపూట తగినంత నిద్ర లేకపోవడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. కొంతమంది ఉదయం వరకు హాయిగా నిద్రపోతుంటారు. కానీ మరికొందరు రాత్రి నిద్రలో పదే పదే మేల్కొంటారు. అంతే కాకుండా నిద్రలో విశ్రాంతి లేకపోవడం వల్ల.. మన ఆరోగ్యానికి రాత్రి నిద్ర చాలా ముఖ్యం. మంచి నిద్ర మనల్ని రోజంతా ఉత్సాహంగా ఉంచుతుంది. కానీ ఇటీవలి కాలంలో చాలా మంది నిద్రలేమితో బాధపడుతున్నారు. రాత్రిపూట తగినంత నిద్ర లేకపోవడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. కొంతమంది ఉదయం వరకు హాయిగా నిద్రపోతుంటారు. కానీ మరికొందరు రాత్రి నిద్రలో పదే పదే మేల్కొంటారు. అంతే కాకుండా నిద్రలో విశ్రాంతి లేకపోవడం కూడా ఒక సాధారణ సమస్యగా మారింది. ఇలాంటి కారణాల వల్ల శరీరానికి అవసరమైన నిద్ర లభించదు. ఇవన్నీ మన ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయి. రాత్రి సరిగ్గా నిద్రపోకపోవడానికి ఈ కింది అలవాట్లే కారణమని నిపుణులు అంటున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. మన శరీరానికి మంచి ఆహారం, వ్యాయామంతో పాటు, మంచి నిద్ర కూడా చాలా ముఖ్యం. సరైన నిద్ర కారణంగానే మంచి ఆరోగ్యం సాధ్యమవుతుంది. మన మెదడు సరిగ్గా పనిచేయడానికి నిద్ర కూడా అవసరం. మీరు సరిగ్గా నిద్రపోకపోతే అది మీ శరీరం, మనస్సుపై ప్రభావం చూపుతుంది. ఈ రకమైన అభ్యాసం అనేక రకాల వ్యాధులకు దారితీస్తుంది. వీటిలో గుండె జబ్బులు, ఊబకాయం, మధుమేహం, మూత్రపిండాల వ్యాధి, మెదడు సంబంధిత వ్యాధులు, అలాగే అల్జీమర్స్, చిత్తవైకల్యం, ఆందోళన, నిరాశ వంటి తీవ్రమైన సమస్యలు ఉన్నాయి. వీటన్నింటినీ నివారించడానికి రాత్రిపూట నిద్రపోవడం చాలా అవసరం.

**సరిగ్గా నిద్రపోకపోవడానికి ప్రధాన కారణాలు**

రాత్రిపూట సరిగ్గా నిద్రపోకపోవడానికి నాలుగు ప్రధాన కారణాలు ఉన్నాయి. మొదటి కారణం టీవీ, మొబైల్ లేదా ల్యాప్‌టాప్ ఎక్కువగా చూడటం, రెండవది మొబైల్ వాడటం లేదా రాత్రి పొద్దుపోయే వరకు ల్యాప్‌టాప్‌లలో పనిచేయడం. మూడవది పడుకునే ముందు నీరు లేదా ఇతర ద్రవాలు తాగడం వల్ల కూడా నిద్రకు అంతరాయం కలుగుతుంది. ఈ రకమైన అలవాట్ల వల్ల, మీరు రాత్రిపూట తరచుగా మూత్ర విసర్జనకు వెళ్ళవలసి వస్తుంది. ఇలాంటి సదర్భంలో బాగా నిద్ర పట్టదు. అదనంగా రాత్రిపూట ఎక్కువగా తినడం కూడా మంచి నిద్రకు ఆటంకం కలిగిస్తుంది. నాల్గవది శరీరంలో విటమిన్ డి లేకపోవడం. ప్రతిరోజూ ఒకే సమయానికి పడుకోకపోవడం కూడా మంచి నిద్రకు ఆటంకం కలిగిస్తుంది. ఇంకా నిద్రలేమి, స్లీప్ అప్నియా, రెస్ట్‌లెస్ లెగ్ సిండ్రోమ్ వంటి నిద్ర సంబంధిత పరిస్థితులు కూడా నిద్రలేమికి ముఖ్యమైన కారణాలు.

**ఇంటర్ పాఠ్యపుస్తకాలు మారుతున్నాయ్.. కొత్త సిలబస్ ఇదే!**

**రాత్రి బాగా నిద్రపోవాలంటే ఏం చేయాలి?**

మీకు ఏవైనా నిద్ర సంబంధిత రుగ్మతలు ఉంటే కొన్ని విషయాలపై శ్రద్ధ వహించాలి. పడుకునే గంట ముందు మీ మొబైల్, ల్యాప్‌టాప్‌ను దూరంగా ఉంచాలి. రాత్రిపూట ఎక్కువగా తినడం మానుకోవాలి. పడుకునే ముందు నీరు లేదా ద్రవ ఆహారం తీసుకోవడం మానుకోవాలి. ప్రతిరోజూ ఒకే సమయానికి పడుకోవడం, మేల్కొనే అలవాటును పొందడానికి ప్రయత్నించాలి. మీ దినచర్యలో వ్యాయామాన్ని చేర్చుకోవడం మర్చిపోకూడదు. సాయంత్రం 4 గంటల తర్వాత టీ, కాఫీలకు వీడ్కోలు చెప్పాలి. ఈ చిట్కాలను సరిగ్గా పాటిస్తే బాగా నిద్ర వస్తుంది.

**గమనిక:** ఈ కంటెంట్ సాధారణ సమాచారం కోసం మాత్రమే. మరింత సమాచారం కోసం ఎల్లప్పుడూ వైద్యుడిని సంప్రదించడం మర్చిపోవద్దు.

# ఈ టీ అందరికీ మంచిది కాదట ఎవరికి పడదో ఎందుకు తాగకూడదో ఇప్పుడే తెలుసుకోండి

పుల్లటి వాటితో పడని వాళ్లు జాగ్రత్తగా ఉండాలి. కొందరికి నిమ్మకాయ, పుల్లటి రుచులు పడవు. తిన్న వెంటనే చర్మం ఎర్రగా అవ్వడం, పొడిబారడం, ఊపిరి తీసుకోవడంలో కష్టం కలగడం లాంటివి జరగవచ్చు. ఇది అలెర్జీ అని గుర్తుపెట్టుకోవాలి. అలాంటి వాళ్లు నిమ్మకాయ టీ తాగితే ఒంట్లో సమస్యలు ఎక్కువ అవుతాయి. ఎసిడిటీతో బాధపడుతున్నవారు.. పొట్టలో మంట ఎక్కువగా ఉండేవాళ్లు నిమ్మకాయ టీ తాగితే ఆ మంట ఇంకా ఎక్కువయ్యే ఛాన్స్ ఉంది. దానివల్ల జిడ్డుగా అనిపించడం, బాగోలేనట్టు ఉండటం లాంటి ఇబ్బందులు ఎక్కువ అవుతాయి. నిమ్మకాయలో ఉండే పులుపు పొట్టలో మంటను పెంచుతుంది. పళ్లు బలహీనంగా ఉన్నవాళ్లు ఈ టీ తాగకూడదు. నిమ్మరసంలో ఉండే పులుపు నిమ్మకాయ టీలో కూడా ఉంటుంది. దాని ఎఫెక్ట్ నేరుగా పళ్ల మీద ఉండే పొర (ఎనామిల్) మీద పడుతుంది. దీనివల్ల పళ్లు బలహీనంగా అవ్వడం, తియ్యటివి, చల్లటివి తింటే నొప్పి రావడం లాంటి సమస్యలు వస్తాయి. ముందే పళ్లు బాగోలేకపోతే ఈ టీ తాగడం వల్ల ఈ సమస్యలు ఇంకా ఎక్కువయ్యే అవకాశం ఉంది. మైగ్రేన్ తలనొప్పి ఉన్నవాళ్లు ఇది తాగితే మంచిది కాదు. నిమ్మకాయ టీలో ఉండే టైరమైన్ అనే పదార్థం కొందరికి మైగ్రేన్ తలనొప్పి వచ్చేలా చేస్తుంది. మైగ్రేన్ ఉన్నవాళ్లు ఇది తాగితే తలనొప్పి ఎక్కువ అవుతుంది. దానివల్ల రోజు చేసే పనుల్లో కూడా ఇబ్బంది వస్తుంది. పేగులో పుండ్లు (అల్సర్లు) ఉన్నవాళ్లు నిమ్మకాయ టీ తాగితే మంట, నొప్పి ఎక్కువ అవుతాయి. నిమ్మకాయలో ఉండే పులుపు ఆ పుండ్లను బాగా ఇబ్బంది పెడుతుంది. దీని వల్ల మరింత అసౌకర్యం కలగవచ్చు. కిడ్నీలో రాళ్లు ఉన్నవాళ్లు జాగ్రత్తగా ఉండాలి. నిమ్మకాయ టీలో ఉండే ఆక్సలేట్ అనే పదార్థం కిడ్నీలో మళ్లీ రాళ్లు వచ్చేలా చేయొచ్చు. ఇప్పటికే రాళ్ల సమస్య ఉన్నవారికి ఇది తీవ్రమైన సమస్యలకూ దారితీయ౦వచ్చు. వ్యర్థాల ఉత్పత్తి శరీరంలో పెరిగి అవి బయటికి వెళ్ళకుండా నిలిచిపోవచ్చు. గర్భిణీ స్త్రీలకు అంత మంచిది కాదు. గర్భంతో ఉన్నప్పుడు ఒంట్లో చాలా మార్పులు వస్తాయి. అప్పుడు కొన్ని తింటే బాగోదు. నిమ్మకాయ టీ అలాంటి వాటిలో ఒకటి. ఇది అజీర్ణం, కీళ్ల నొప్పులు, వాంతులు లాంటి సమస్యలు తెస్తుంది. అందుకే గర్భిణులు డాక్టర్ సలహా తీసుకోకుండా ఈ టీని తాగకూడదు. నిద్ర పట్టని వాళ్లకు ఇది అంత మంచిది కాదు. నిమ్మకాయ టీ తాగిన తర్వాత నిద్ర సరిగ్గా రాకపోవచ్చు. దానిలో ఉండే కొన్ని పదార్థాలు నిద్రకు ఇబ్బంది కలిగిస్తాయి. ముఖ్యంగా రాత్రిపూట తాగితే మంచి నిద్ర రాదు. దీర్ఘకాలంగా చూస్తే ఇది మానసిక అలసటకు దారి తీస్తుంది. ఆరోగ్యం కోసం తాగే నిమ్మకాయ టీ కొన్నిసార్లు మంచిది కాదు. పైన చెప్పిన సమస్యలు ఉన్నవాళ్లు తప్పకుండా డాక్టర్ ను సంప్రదించి ఈ టీని తాగాలి.



# భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి..

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బీరెడ్డి సాంబశివ



**నర్సంపేట తెలంగాణ సేన :** భారత రాజ్యాంగాన్ని, వాటి హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి మీద ఉందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బీరెడ్డి సాంబశివ అన్నారు, సిపిఎం వరంగల్ జిల్లా స్థాయి శిక్షణ తరగతులు 4వ రోజు సిపిఎం జిల్లా కార్యదర్శి సీ హెచ్ రంగయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బీరెడ్డి సాంబశివ మాట్లాడుతూ.... పెట్టుబడిదారీ సమాజంలో రాజ్యాంగం సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోందని అన్నారు. 75 సంవత్సరాల స్వాతంత్ర్య ఫలాలు సామాన్య పేదలకు అందలేదని, బడా బూర్జువా పెట్టుబడిదారులకు కార్పొరేట్ పారిశ్రామికవేత్తలకు స్వాతంత్ర ఫలాలు అందాయని పేర్కొన్నారు. వినాశకరమైన మతతత్వ రాజకీయాలతో విద్వేష శక్తులను రెచ్చగొడుతూ బిజెపి లౌకికవాదానికి తూట్లు పొడుస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే దేశం, ఒకే మతం ఒకే పార్టీ గా మార్చి వేయడం చాలా బాధాకరమైన విషయమన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగన్నీ కాపాడుకునేందుకు మనమందరం కృషి చేయాలని చెప్పారు. కులం పేరుతో దళితులపైన, దాడులు కొనసాగుతున్నాయని, అంటరానితనం ఇంకా నిర్మూలన కాలేదని, అసమానతలు కొనసాగుతూనే ఉన్నాయని, దానికోసం పాలకులు ఎన్ని ప్రయత్నాలు చేసినా విఫలమవుతున్నారని, భారత రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడిందని దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడంతో, రిజర్వేషన్ల ఉపయోగం లేకుండా పోతుందని, ప్రైవేటు రంగ సంస్థలలో రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం రిజర్వేషన్లను కల్పిస్తే ఆ రిజర్వేషన్లను తొలగించే పనిని బిజెపి ప్రభుత్వం చేస్తుందని, ప్రభుత్వ విధానాలపై ఉద్యమించాలని అసమానతలు లేని సమాజ నిర్మాణమే అంబేద్కర్ లక్ష్యమని దాని సాధనకై ఉద్యమించాలని, రాజ్యాం గ నిర్మాత అంబేద్కర్ ని ఆదర్శంగా తీసుకొని సమాజానికి ఉపయోగపడే విధంగా కృషి చేయాలనీ పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు,కొరబోయిన కుమారస్వామి, భూక్య సమ్మయ్య, నమిండ్ల స్వామి, హన్మకొండ శ్రీధర్, ఆరూరి కుమార్, ఎండీ బషీర్, బోళ్ల సాంబయ్య, వి దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొండపోచమ్మ తల్లిని దర్శించుకున్న తాజా మాజీ సర్పంచ్ కరుణాకర్ రెడ్డి



**తెలంగాణ సేన :** కొండపోచమ్మ తల్లి అనుగ్రహంతో అందరూ బాగుండాలని తాజా మాజీ సర్పంచ్ కరుణాకర్ రెడ్డి అన్నారు సోమవారం సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం కొండ పోచమ్మ తల్లిని దర్శించుకున్న సిద్దిపేట జిల్లా కొండపాక మండలం బందారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ గజ్వేల్ కరుణాకర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అంతా మంచి జరుగుతుందని సకాలంలో వర్షాలు కురిసి సమృద్ధిగా పంటలు పండి పండిన పంటలకు గిట్టుబాటు ధర రావాలని అందరూ బాగుండాలని కొండ పోచమ్మ తల్లిని వేడుకోవడం జరిగిందని అన్నారు వారితో పాటు ప్రసాద్, యూట్యూబార్ గాగిలాపురం సాయి బాబ తదితరులు ఉన్నారు

# ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## ప్రజావాణిలో కలెక్టర్ హనుమంతరావు




**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూన్ 9. :** వివిధ ప్రాంతాల ప్రజల సమస్యల నుంచి వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుంచి 41 అర్జీలను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తో కలసి స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు.అందులో రెవిన్యూ శాఖ 28,జిల్లా పరిషత్ 4, మున్సిపాలిటీ 3,జిల్లా పంచాయతీ శాఖ 2, హౌసింగ్, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, పశు వైద్య శాఖ, ఎస్సీ కార్పొరేషన్ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు.వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సబ్ ఇన్స్పెక్టర్ ముత్యం రాజేందర్ కు సన్మానం




**తెలంగాణ సేన,జూన్9 రాయపర్తి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం పోలీస్ స్టేషన్ కి ఇటీవలే బదిలీపై విచ్చేసినటువంటి సబ్ ఇన్స్పెక్టర్ ముత్యం రాజేందర్ ను మర్యాదపూర్వకంగా కలిసి సాదరంగా స్వాగతం పలుకుతూ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు, రాయపర్తి మండలం ఊకల్ గ్రామ సీనియర్ నాయకులు గొల్లపల్లి సదా శ్రీను. ఈ సందర్భంగా సదా శ్రీను మాట్లాడుతూ రాయపర్తి మండలంలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు ఎటువంటి ఆటంకం కలుగకుండా చూడాలని కోరారు. ఎస్సై రాజేందర్ మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా వాటిని వెంటనే పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేస్తే త్వరితగతిన పరిష్కరిస్తానని, ప్రజలకు, శాంతిభద్రతలకు ఆటంకం కలుగకుండా చూస్తానని హామీ ఇచ్చారు.

# రోజూ ఉదయాన్నే గిన్నెడు దానిమ్మ గింజలు తింటే మీ ఆయుష్షు రెట్టింపు



ఆరోగ్యానికి మేలు చేసే పండ్లలో దానిమ్మ ముఖ్యమైనది. ఇది రక్త ప్రసరణకు, గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. దానిమ్మలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, పోషకాలు పుష్కలంగా ఉంటాయి. దానిమ్మ ఆరోగ్యకరమైన పండు మాత్రమే కాదు సమతుల్య ఆహారం కూడా. రోగనిరోధక శక్తికి చాలా ముఖ్యమైన పండు. అందుకే దానిమ్మ అత్యంత.. దానిమ్మ ఆరోగ్యానికి ఎన్నో రకాలుగా మేలు చేస్తుంది. ఇది రక్త ప్రసరణకు, గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. దానిమ్మలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, పోషకాలు పుష్కలంగా ఉంటాయి. దానిమ్మ ఆరోగ్యకరమైన పండు మాత్రమే కాదు సమతుల్య ఆహారం కూడా. రోగనిరోధక శక్తికి చాలా ముఖ్యమైన పండు. అందుకే దానిమ్మ అత్యంత ఆరోగ్యకరమైన, పోషకమైన పండ్లలో ఒకటిగా పరిగణిస్తారు. ప్రతిరోజూ గిన్నె దానిమ్మ విత్తనాలు తింటే ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. చర్మ కాంతిని మెరుగుపరుస్తుంది. పేగు ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. దీనిలోని ఫైబర్, పోషకాలు గుండె ఆరోగ్యం, వాపు, జీర్ణక్రియపై సానుకూల ప్రభావాలను చూపుతాయి. దానిమ్మపండు పేగులకు మంచి ఆహారం. ఇందులో విటమిన్ సి పుష్కలంగా ఉండటం వల్ల ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. జలుబు, ఇన్ఫెక్షన్లను దూరంగా ఉంచుతుంది. యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండటం వల్ల ఇది చర్మంపై ప్రయోజనకరమైన ప్రభావాన్ని చూపుతుంది. ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది పేగులకు ఆరోగ్యానికి దోహదం చేస్తుంది. అందుకే ఆహారంలో విటమిన్లు సి, కె, పొటాషియం, డైటరీ ఫైబర్ వంటి ముఖ్యమైన పోషకాలను తీసుకోవడం చాలా అవసరం.రోజూ ఉదయం పూట గిన్నె దానిమ్మ విత్తనాలు తింటే.. ఇందులో ఉండే ఫైబర్ కంటెంట్ మంచి జీర్ణక్రియకు దోహదం చేస్తుంది. ఇది మలబద్ధకానికి కూడా మంచి నివారణ.

# కన్నడపై కమల్ వ్యాఖ్యలు సబబేనా




సినీ నటుడు కమల్ హాసన్ ఇటీవల చెన్నైలో ఒక సినిమా వేడుకలో మాట్లాడుతూ కన్నడకు తమిళ భాష జన్మనిచ్చిందని చేసిన వ్యాఖ్య కన్నడనాట ఆగ్రహావేశాలు రేకెత్తించింది. ఈ వ్యాఖ్యలపై కర్ణాటకలోని పలు పోలీస్ స్టేషన్లలో కమల్‌పై కేసులు నమోదైనాయి. కన్నడ భాషకు 2,500 ఏళ్ల చరిత్ర ఉందనీ, తమిళభాష కన్నడానికి జన్మనివ్వటం ఏమిటని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మొదలు అంతా ఆగ్రహించారు. జూన్ 5న విడుదల కానున్న కమల్ హాసన్ తాజాచిత్రం 'థగ్ లైఫ్ 'ప్రదర్శనలకు కర్ణాటకలో ఆటంకం ఏర్పడింది. ఇందుకు స్పందనగా కమల్ మాట్లాడుతూ చరిత్రకారుల ద్వారా తాను తెలుసుకున్న చరిత్రనే ప్రేమతో చెప్పాను తప్ప తనకు వేరే ఉద్దేశమే లేదన్నారు. తన వ్యాఖ్యను ఉపసంహరించుకోవడంగానీ క్షమాపణలు చెప్పడం కానీ చేయబోనని, ఈ విషయాన్ని చరిత్రకారులు, భాషా శాస్త్రవేత్తలకు వదిలేద్దామనీ కమల్ అన్నారు.

కమల్ వ్యాఖ్య బాగోగులేమిటో చూద్దాం. దక్షిణాది భాషలైన తమిళ, కన్నడ, తెలుగు, మలయాళ, తుళు, తొద మొదలైన భాషలను ద్రావిడ భాషా కుటుంబంగా వ్యవహరిస్తారు. అతి ప్రాచీనమైన ఈ ద్రావిడ భాషలలో ఏది అత్యంత ప్రాచీన భాష అనే విషయం పరిశీలించే ముందు అసలు ద్రావిడులు అంటే ఎవరు? వారు ఎక్కడి నుంచి వచ్చారు? అనేది చూడాలి. ద్రావిడులు ఆర్యులకన్నా ముందు అప్పటి భారతదేశంలో నివసించినవారు. వారు నవీన శిలాయుగంలో నెగ్రిటో, ప్రోటో ఆస్ట్రలాయిడ్ జాతుల తరువాత భారతదేశానికి వచ్చి స్థిరపడిన మెడిటరేనియన్ జాతివారని చరిత్ర పరిశోధకుల నిర్ధారణ. ఈ జాతివారు మధ్యధరా సముద్ర ప్రాంతం నుంచి వాయవ్య భారతదేశం మీదుగా నాటి భారతదేశంలో ప్రవేశించారని కొందరు పరిశోధకులు భావించారు. ఇందుకు ఆధారంగా వారు నేటి పాకిస్థాన్‌లో ఉన్న బలూచిస్థాన్‌లోని బ్రాహుయిస్థాన్ ప్రజలు బ్రాహుయి అనే ద్రావిడ భాషను మాట్లాడుతూ ఉండటాన్ని పేర్కొన్నారు. ద్రావిడ భాషలు మాట్లాడే మిగతా దక్షిణ భారతదేశం నుంచి 1500 కిలోమీటర్ల దూరాన ఉన్న ఈ ప్రజలు ద్రావిడ భాష అయినట్టి బ్రాహుయిని నేటికీ మాట్లాడుతూ ఉండటాన్ని బట్టి, సామాన్య శకపూర్వం (అంటే ) 3,000 సంవత్సరాలకి పూర్వమే మధ్యధరా సముద్ర ప్రాంతంనుంచి వలస వస్తూ కొందరు ద్రావిడ జాతీయులు అక్కడ స్థిరపడి ఉంటారనే నిర్ధారణకు వచ్చారు. దక్షిణ ఆసియా భాషలపై విశేష పరిశోధనలు చేసిన ఎలీనా బషీర్, భద్రిరాజు కృష్ణమూర్తి వంటి వారి గ్రంథాలు ఈ అభిప్రాయాన్ని బలపరిచాయి. మధ్యధరా సముద్ర ప్రాంతం నుంచి ద్రావిడులు సముద్రమార్గాన దక్షిణ భారతదేశానికి వచ్చి స్థిరపడి, ఆ తరువాత క్రమంగా ఉత్తర భారతదేశానికి కూడా వ్యాపించి ఉంటారని ఇంకొందరి భావన. ఏది ఏమైనా ద్రావిడులంతా మౌలికంగా నవీన శిలాయుగంలో %దీజజు% 3,000 ప్రాంతంలో మధ్యధరా సముద్రం, పశ్చిమ ఆసియాలోని ఇరాన్ ప్రాంతం నుంచి వలస వచ్చిన వ్యవసాయ సంస్కృతి నిర్మాతలనే విషయాన్ని దాదాపుగా చరిత్రకారులందరూ అంగీకరిస్తున్నారు. పశ్చిమాసియా ప్రాంతపు తవ్వకాలలో ప్రత్యేకించి క్రీటు దీవిలో లభించిన క్రీటన్ జ్యూస్ విగ్రహాలు ద్రావిడులు పూజించే పిళ్ళార్ (వినాయక) విగ్రహాలకు మూలరూపాలని పరిశోధకులు తేల్చారు. నేటి టర్కీలో అంతర్భాగమైన అనటోలియాలోని లికియా లోని దిర్మిల్ ప్రాంతాన్ని అనాదిగా లికియన్లు త్రిమిలి అని పిలుస్తారనీ, దానినే బాబిలోనియన్లు తర్మిలా (%ఖుతీఎఱశ్రీఖ%) అనీ, గ్రీకులు తర్మిలే అనీ పిలుస్తారనీ 'త్రిమిలి' శబ్దమే తమిళ, ద్రవిడ శబ్దాలకు మూలమని భాషావేత్తల నిర్ధారణ.

ప్రతి భాష ఏదో ఒక చారిత్రక దశలో తప్పక ఏదో మరొక భాష నుంచి వేరై ఉంటుంది. ఏ భాషా వేరుగా పుట్టింది మాత్రం కాదనేది గమనార్హం. అసలు ద్రావిడ భాషలేవీ ఏర్పడక ముందుదైన ప్రాగ్ద్రావిడ భాష నుంచి ఈ ద్రావిడ భాషలన్నీ రూపొందాయని భాషావేత్తల అభిప్రాయం. అయితే ద్రావిడ భాషలన్నిట్లోకీ తమిళం అతి ప్రాచీనమైన భాష అనేదానికి ఎన్నో ఆధారాలున్నాయి. ఒక వాడుక భాషగా తమిళం సంస్కృతం కంటే కూడా ప్రాచీనమైనది. ఇక సాహిత్యాధారాల విషయం చూస్తే తమిళ సాహిత్యం %దీజజు% మూడవ శతాబ్ది నుంచి లభిస్తూ ఉండగా సంస్కృత సాహిత్యం %దీజజు% రెండవ శతాబ్ది నుంచి మాత్రమే లభిస్తున్నది. తమిళం నేటికీ ప్రజల వాడుక భాషగా కొనసాగుతూ ఉండగా, సంస్కృతం సామాన్య శక పూర్వం ఆరవ శతాబ్దిలోనే ప్రజల వాడుక నుంచి తప్పుకుని, కేవలం పండిత భాషగా మిగిలిపోయింది. సామాన్య శకం 850లకు చెందిన 'కవిరాజమార్గ' అనే గ్రంథం కన్నడ భాషలో ఇప్పటికి లభిస్తున్న అతి ప్రాచీన సాహిత్యం. రాష్ట్రకూట పాలకుడైన మొదటి అమోఘవర్షుడు ఈ గ్రంథాన్ని తాను ఒక్కడే కానీ వేరొకరితో కలిసి గానీ రాసివుంటాడని పరిశోధకుల అభిప్రాయం. కన్నడ కవిత్వం, ఛందస్సు, వ్యాకరణం గురించి రాయబడిన అతి ప్రాచీన గ్రంథం ఇదే. 'కావ్యాదర్శమ్' అనే సంస్కృత గ్రంథానికి ఇది అనుకరణ అని పరిశీలకులు భావిస్తారు. ప్రాచీన కర్ణాటక చరిత్ర, నాటి ప్రజల భాషా సంస్కృతులు తెలుసుకోవాలంటే 'కవిరాజమార్గ' చదవాలి. జైన కవులు రాసిన కవితలే కన్నడ భాషలోని తొట్టతొలి కవితలు. పదవ శతాబ్దానికి చెందిన కన్నడ ఆదికవి పంప కన్నడ కవులలో ఆద్యుడు. ఆ జైన కవులు రాసిన రచనలన్నీ యథాతథంగా నేటికీ నిలిచివున్న కారణంగా అవి కన్నడ భాష ప్రాచీనతకు స్పష్టమైన ఆధారాలుగా ఉన్నాయి.

అలా తమిళ సాహిత్యం, కన్నడనాట జైన కవుల రచనలు నేటికీ యథాతథంగా లభిస్తున్న కారణంగా ఆ భాషల ప్రాచీనతకు అవి తిరుగులేని ఆధారాలుగా నిలుస్తున్నాయి. మన తెలుగునాట కడప జిల్లాలో లభించిన సామాన్యశకం 575 నాటి రేనాటి చోడ పాలకుడు ధనంజయుడి పూర్తి తెలుగు శాసనమే అతి ప్రాచీనమైనది. గుంటూరు జిల్లా భట్టిప్రోలులోని బౌద్ధ క్షేత్రంలో లభించిన సామాన్యశక పూర్వం 400 నాటి శాసనంలో కొన్ని తెలుగు పదాలు ఉన్నాయి. అలాగే ఏలూరు సమీపంలోని గుంటుపల్లి దగ్గర ఉన్న కంఠంనేనివారి గూడెం, కృష్ణాజిల్లా నందిగామ సమీపంలోని గుమ్మడిదుర్రు, కృష్ణా జిల్లా దివిసీమలోని ఘంటసాల గ్రామంలోని బౌద్ధ క్షేత్రాలలో లభించిన శాసనాలలోనూ పలు తెలుగు పదాలున్నాయి. అయితే సంస్కృత మహాభారతాన్ని ఆంధ్రీకరించిన %జజు% 11వ శతాబ్దానికి చెందిన నన్నయభట్టు తెలుగులో ఆదికవిగా భావించబడ్డాడు. అంతకు పూర్వపు సాహిత్యమేదీ తెలుగులో లభించకపోవడమే ఇందుకు కారణం. ప్రాచీన ఆంధ్రదేశం బౌద్ధ మతానికి పట్టుగొమ్మ. బౌద్ధులు తమ ధర్మ ప్రచారాన్ని స్థానిక భాషలలోనే చేసేవారు. ఆ కారణంగా బౌద్ధ ధర్మానికి సంబంధించిన ఎన్నో తెలుగు గ్రంథాలు ఒకప్పుడు ఉండే ఉంటాయి. అయితే ఆంధ్ర దేశంలో బౌద్ధం బలహీనపడిన దశలో మహాయాన తాంత్రిక శాఖ అయినట్టి వజ్రయానం పలు దురాచారాలకు లోనై ప్రజాభిమానం కోల్పోయింది. ఆ దశలో హైందవ పునరుజ్జీవనోద్యమంలో భాగంగా బౌద్ధ స్తూపాలు, చైత్యాలు విధ్వంసం చేయబడటమే కాదు, బౌద్ధ సాహిత్యం తగులబెట్టబడి ఉంటుందని చరిత్రకారుల అంచనా. అలా తెలుగు భాష ప్రాచీనతకు సాహిత్యాధారాలు లేకుండా పోయాయి. ఏమైనా తెలుగు భాష తమిళం కంటే ప్రాచీనమైనదని ఎవ్వరూ అనటం లేదు. కమల్ హాసన్ కన్నడ భాషను నిందించలేదు. కించపరచలేదు. కమల్ అభిప్రాయం నచ్చనివారు దానిని తగు ఆధారాలతో తిప్పికొట్టవచ్చు. అంతేకాని, రాజకీయ ప్రయోజనాలు ఆశించి, రెండు రాష్ట్రాలలో భావోద్వేగాలు రెచ్చగొట్టేవారి దుశ్చర్యలు కూడనివి.

మరో ముఖ్యమైన విషయం. త్రిమిలి శబ్దం నుంచే తమిళ, ద్రమిల, ద్రవిడ శబ్దాలు రూపొందాయని పరిశోధనలు రుజువుపరచాయి. మధ్యధరా సముద్రంలోని క్రీటు దీవి, త్రిమిలి ప్రాంతం నుంచి వలసవచ్చి భారతదేశంలో స్థిరపడిన మెడిటరేనియన్లను అందుకే ద్రావిడులు అన్నారు. ద్రావిడ శబ్దం తమిళ శబ్దానికి పర్యాయపదంగా స్థిరపడింది. తమిళుల అభ్యున్నతి కోసం పనిచేసే పార్టీల పేరులో ద్రావిడ శబ్దం అందుకే ఉంది. ద్రావిడ భాషా కుటుంబంగా ఉన్న తమిళ, కన్నడ, తెలుగు, మలయాళ, తుళు, తొద వంటి భాషలలో తమిళ భాష అత్యంత ప్రాచీనమైనదని ఇప్పటికి లభించిన సాహిత్య, శాసనాధారాలవల్ల రుజువైంది. తమిళ భాష నుంచే మిగిలిన ద్రావిడ భాషలు ఉద్భవించాయా? లేదా? అవి మొదటి నుంచీ వేరే భాషలుగానే ఉంటూ వచ్చాయా? అనే విషయం తగు శాస్త్రీయ ఆధారాలతో చేయాల్సిన విద్యావిషయకమైన చర్చ. అంతేగానీ, భాషా జాతుల మధ్య ద్వేషాలకు దారితీసేందుకు ఎవరు ప్రయత్నించినా వారు దేశ సమగ్రతకూ, సామరస్యానికీ హాని కలిగించినట్లే, అది రాజ్యాంగ విరుద్ధమైన చర్యే.


# ఈ ఏడాది నినాదం ప్లాస్టిక్‌ను అంతం చేద్దాం



ప్లాస్టిక్‌తో కాలుష్యం అంతకంతకూ పెరిగిపోతోంది. నేల, చెరువులు, నదులు, సముద్రాలన్నింటినీ ఇది కమ్మేస్తోంది. కాలువలు, నదుల ద్వారానే ఏటా 1.1 కోట్ల మెట్రిక్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్రాల్లోకి చేరుతున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే 2040 కల్లా 2.9 కోట్ల మెట్రిక్ టన్నుల వ్యర్థాలు సముద్రంలోకి చేరే ప్రమాదముంది. కోయంబత్తూరు దగ్గర్లోని భారతీయార్ యూనివర్సిటీకి సమీపంలో 'మరుదామలై' అటవీప్రాంతం ఉంది. ఆ అటవీప్రాంతంలో ఇటీవల ఓ ఏనుగు మృతి చెందింది. డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి ఆ ఏనుగు కడుపులో 15 కేజీల ప్లాస్టిక్ వ్యర్థాలున్నట్లు గుర్తించారు! సందర్శకుల ద్వారా అటవీప్రాంతంలోకి కూడా ప్లాస్టిక్ భూతం ఇంతగా చేరిపోయిందంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఏనుగులే కాదు నిత్యం ఎన్నో జీవరాసులు ఈ ప్లాస్టిక్ భూతానికి బలవుతూనే ఉన్నాయి. భవిష్యత్తులో వాటిల్లబోయే ప్రమాదాలకు ఈ ఘటనలను ముందస్తు హెచ్చరికగా భావించాలి. ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ ఉత్పత్తి గణనీయంగా పెరుగుతోంది. కొన్నేళ్ల క్రితం ప్లాస్టిక్ ఉత్పత్తి ఏడాదికి 20లక్షల టన్నులు ఉండగా 2019లో ఇది 45 కోట్ల టన్నులకు పెరిగింది. దీనికి అడ్డుకట్ట వేయకపోతే 2060 నాటికి మూడింతలు పెరిగే ప్రమాదముంది. ఈ కాలుష్య కట్టడికి రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండళ్లతో పాటు ఇతర ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, పరిశ్రమలు ఇలా సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఆలోచించాలి. ఆ వ్యర్థాలను పునర్వినియోగించే దిశగా అడుగులు వేయాలి. ప్రస్తుతం పది శాతం కంటే తక్కువగానే ప్లాస్టిక్ పునర్వినియోగం జరుగుతోంది. దీన్ని భారీగా పెంచాల్సిన అవసరం ఎంతైనా వుంది.

ఇప్పటికే భూమ్మీద 600 కోట్ల టన్నుల మేర ప్లాస్టిక్ వ్యర్థాలు పోగుపడ్డాయని లాన్సెట్ పత్రిక ఓ అధ్యయనంలో వెల్లడించింది. ఆ ప్లాస్టిక్ వ్యర్థాలు చాలా వరకు జల వనరుల్లో చేరుతుండడం అతి పెద్ద సమస్యగా మారింది. అక్కడ అవి సూక్ష్మ రేణువులుగా విచ్ఛిన్నమవుతున్నాయి. వాటిలోని రసాయనాలు పర్యావరణానికి, సకల జీవులకూ హాని కలిగిస్తున్నాయి. ప్రధానంగా మానవ శరీరంలోని హార్మోన్ వ్యవస్థను అస్తవ్యస్తం చేయడంతో పాటు క్యాన్సర్, మధుమేహం, సంతానలేమి వంటి ఇతర సమస్యలకు దారి తీస్తున్నాయంటున్నారు వైద్య నిపుణులు. ప్రపంచంలో ఏటా ఉత్పత్తి అవుతున్న ప్లాస్టిక్‌లో 5.2 కోట్ల టన్నులకు పైగా బహిరంగ ప్రదేశాలలో కాల్చివేస్తున్నారు. ఆ సమయంలో విడుదలయ్యే విష వాయువులు గాలిలో కలుస్తున్నాయి. ఇవి జీవుల్లో అనేక రుగ్మతలకు కారణమవుతున్నాయి. ఓ సర్వే ప్రకారం గాలి ద్వారా మనం నిత్యం 11.3 ప్లాస్టిక్ సూక్ష్మ రేణువులని పీలుస్తున్నాం. ప్లాస్టిక్ నియంత్రణలో భాగంగా కొన్ని దేశాల్లోని కార్పొరేట్ సంస్థలు ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి. 'ప్లాస్టిక్ వ్యర్థాలు ఉండకూడదు అనుకుంటే.. దాని జోలికి వెళ్లకపోవడమే ఉత్తమం' అనే నినాదంతో అడుగులు వేస్తున్నాయి. యూకేలో ఇప్పటికే పలు సూపర్ మార్కెట్లు కూల్‌డ్రింక్ టిన్స్, గ్రీటింగ్ కార్డ్స్, బెడ్‌షీట్స్ వంటి వాటిని ప్లాస్టిక్ కవర్లలో ప్యాక్ చేయడం మానేశాయి. ఉత్తర అమెరికాలోని వాల్‌మార్ట్ షాపింగ్‌మాల్లో కూడా ప్లాస్టిక్ వాడకం తగ్గించారు. స్వీడన్‌కు చెందిన ఐసీఏ రిటైల్ సంస్థ పండ్లు, కూరగాయలపై బ్రాండ్ల పేర్లను లేజర్‌తో ముద్రించే ప్రయత్నం చేస్తోంది. యూనీలివర్, జాన్సన్ వంటి సంస్థలు టూత్‌పేస్ట్, డిటర్జెంట్లను మందుబిళ్ళల రూపంలో తయారుచేసి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తున్నాయి. అమెరికాలో పాల పదార్థాలను ప్లాస్టిక్ కవర్లలో కాకుండా సీసాలు, జగ్గుల్లో విక్రయించే విధానం ఇప్పటికే మొదలైంది. ఇది అన్ని దేశాలూ ఆచరించదగిన శుభపరిణామం. అందుకే పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మేము సైతం అంటూ ప్లాస్టిక్ వినియోగం తగ్గించే మార్గాలను అన్వేషించి ఆచరణలో పెట్టాలి. ఇటీవలి కాలంలో అందుబాటులోకి వస్తున్న బయో ప్లాస్టిక్ వస్తువులతోపాటు సంప్రదాయ గుడ్డ సంచులు, జనపనార బ్యాగులు, విస్తళ్లు, పేపర్ గ్లాసులు తదితర ప్రత్యామ్నాయాలు వాడాలి. చాలా వరకు పట్టణ ప్రాంతాల్లో ఇంటిలో చెత్తను- తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి పారిశుధ్య కార్మికులకు అందిస్తున్నారు. గ్రామస్థాయిలో కూడా మార్పు రావాలి. ఇళ్లలో ప్లాస్టిక్ వినియోగం తగ్గించుకోవాలి. తప్పని పరిస్థితుల్లో వాడిన ప్లాస్టిక్ వ్యర్థాలను క్రమపద్ధతిలో వేరు చేసి రీసైక్లింగ్‌కు ప్రోత్సహించాలి. పిల్లలకు ప్లాస్టిక్ డబ్బాల్లో భోజనం పంపకుండా స్టీల్ బాక్సుల్లో పెట్టడం అలవర్చుకుంటే అటు పిల్లలకీ ఆరోగ్యం, ఇటు పర్యావరణ హితం కూడా. ఇలాంటి సామాజిక అంశాల పట్ల పాఠశాల యాజమాన్యాలు విద్యార్థులకు అవగాహన కల్పించాలి. యువత కూడా రీసైక్లింగ్ రంగంలోకి అడుగుపెట్టాలి. ప్రభుత్వాలు ఆ దిశగా అంకుర పరిశ్రమలను నెలకొల్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# కులగణన ఎలా జరగాలి




కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కులగణన నిర్ణయం వెనుకబడిన కులాలకు సామాజిక న్యాయాన్ని అందించడంలో ఒక నూతన అధ్యాయాన్ని సృష్టించనుంది. 2011లో జనగణనలో కులగణన చేస్తామని ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పార్లమెంట్ సాక్షిగా ప్రకటించి, మరుసటి రోజే మళ్లీ అలా చేయబోమని, ప్రత్యేకించి సామాజిక, ఆర్థిక, కులగణన చేస్తామనీ చెప్పి, ఆ సోషల్ ఎకానమిక్ క్యాస్ట్ సెన్సెస్ రిపోర్టు కూడా బయటపెట్టలేదు. తర్వాత ఆ సెన్సెస్‌లో తప్పులున్నాయని చేతులు దులుపుకుని, రిపోర్ట్‌ను బుట్టదాఖలు చేసింది. అలా ఐదువేల కోట్ల రూపాయల ప్రజాధనం వృథా అయ్యింది. ఈసారైనా కేంద్ర ప్రభుత్వం జనగణనలో కులగణనను చిత్తశుద్ధితో చేయాలి. వీరికి ఆ వృత్తి నైపుణ్యం లేక ఆ సెన్సెస్ తప్పుల తడకగా మారింది. 2) కులగణన జనగణనలో అంతర్భాగం కావాలి. దీని కొరకు సెపరేట్ ఫారం ఉండకూడదు. ఉంటే కొత్త సమస్యలు పుట్టుకొస్తాయి. 3) ఈ సెన్సెస్‌లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల లెక్కలు మాత్రమే గాక, అన్ని కులాల లెక్కలు తీయాలి. అదే విధంగా ముస్లింలలో, క్రిస్టియన్స్‌లో ఉన్న కులాల లెక్కలు కూడా గణించాలి. 4) ప్రతి కులానికి ఒక కోడ్ నంబర్ ఇవ్వాలి. లేదంటే అనేక కులాలు పుట్టుకు వచ్చి డాటా స్వచ్ఛత దెబ్బ తింటుంది. ఉదాహరణకు ఒకే కులాన్ని ఒకే రాష్ట్రంలో ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కో పేరుతో పిలుస్తారు. ఉదాహరణకు చాకలి వారిని కొన్ని ప్రాంతాల్లో రజక అంటారు, కొన్ని ప్రాంతాల్లో ధోబి అంటారు. ముస్లిం, క్రిస్టియన్ మతాలలోని కులాల క్రోడీకరణ జరగాలి. 5) ప్రస్తుతమున్న సెన్సెస్ ఫారంలో కాలం నెంబర్ 8లో కులాల వివరాలు తెలియపరచవలసి ఉంటుంది. కాలం నెంబర్ 8లో ఎస్సీ అయితే ఎస్సీ అని టిక్ చేసి కింద 8%లో ఏ కులమో తెలియచేయాలి. అదేవిధంగా ఎస్టీ అయితే ఎస్టీ అని టిక్ చేసి క్రింద 8%లో తెగ వివరాలు చెప్పాలి. ఇక్కడ బీసీ లేదా ఓబీసీ అనే కాలమ్ సృష్టించాలి.రాజ్యాంగ రీత్యా ఆర్టికల్ 3421 ప్రకారం కేంద్రం తన స్వంత ఓబీసీ లిస్ట్‌ను కలిగి ఉండవచ్చును. అదేవిధంగా రాష్ట్రాలు ఆర్టికల్ 3423 ప్రకారం తమ స్వంత లిస్ట్ కలిగి వుండవచ్చు. అందువలన ఈ రెండు కాలమ్స్ ఉండటం శ్రేయస్కరం. అయితే మొదట ఈ లిస్టులు పత్రికలలో ప్రకటించాలి. అలాగే ఓసీ కాలమ్ కూడా సృష్టించాలి. అక్కడ కూడా కింద కులాల లిస్ట్ కోడ్ నంబర్లతో ఉండాలి. ముస్లిం, క్రిస్టియన్ ఇతర మతాలకు కూడా కాలమ్స్ సృష్టించాలి. వారి కులాలను కూడా క్రోడీకరించి కోడ్ నంబర్స్ ఇవ్వాలి. 6) ప్రస్తుత సెన్సెస్ ఫార్మేట్‌లో 29 కాలమ్స్ మాత్రమే ఉన్నాయి. ఇందులో ఆర్థికపరమైన డాటా పెద్దగా సేకరించడం లేదు. కేవలం కుల డాటా సేకరించి భూమి, ఆర్థిక వివరాల డాటా సేకరించకపోతే బీసీల సామాజిక, ఆర్థిక వెనుకబాటుతనం తేటతెల్లం కాదు. కాబట్టి సెన్సెస్ కాలమ్స్ కొన్ని పెంచాలి. అదేవిధంగా ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, ఓటర్ ఐడి కార్డ్స్ సమాచారాన్ని కూడా సేకరించాలి. 7) ఈ సెన్సెస్‌ను జాతీయ జనాభా రిజిస్టర్‌కు లింక్ చేయకుండా ఉంటే మంచిది. లేనట్టయితే అనవసర రాజకీయాలకు దారితీసి డాటా సమగ్రత దెబ్బతినే అవకాశం ఉంది. 8) సెన్సెస్‌లో డాటా సేకరణ డిజిటల్‌గాను, మాన్యువల్‌గాను కూడా జరగాలి. కొండ ప్రాంతాలలో సెల్ ఫోన్ సిగ్నల్స్ తక్కువ కాబట్టి మాన్యువల్ సెన్సెస్ ఉపయుక్తం. 9) సేకరించిన సమాచారం గోప్యంగా ఉంచాలి. అది వ్యక్తి ప్రైవసీకి భంగం కలగకుండా భద్రపరచాలి. 10) సెన్సెస్ ఆఫ్ ఇండియా ఆక్ట్ 1948 ద్వారా సెన్సెస్ జరుగుతుంది. ఇప్పుడు అన్ని మతాలలోని కులాల జనగణన జరుగుతుంది కాబట్టి ఆ సెన్సెస్ చట్టాన్ని కూడా అవసరమైన మేరకు సవరించాలి. అదేవిధంగా ఒక స్వతంత్ర సెన్సెస్ కమిషన్ వేసి ప్రజాభిప్రాయం ద్వారా ఫార్మేట్స్‌ను రూపొందించి చట్టంలో కావాల్సిన మార్పులు చేర్పులు చేసి ఈ కులగణనను చేయాలి. 11) భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం చేపట్టే అన్ని సర్వేలలో కూడా ఓబీసీ కాలమ్స్ చేర్చి వివరాలు సేకరించాలి. 12) కేంద్ర ప్రభుత్వం కులగణన షెడ్యూల్‌కు ఎంతోముందునుంచే తగు ప్రచారాన్ని కల్పించాలి, ప్రజలను సమాయత్త పరచాలి. కులం అనేది భారతదేశంలో ఒక వాస్తవికత. కులం ఎక్కడ ఉందో అక్కడ వివక్ష కూడా ఉంటుంది. అందుకే ఈ కులగణన ఒక రోగ నిర్ధారణ పరికరం. రోగం సరిగా తేలితే అప్పుడు చికిత్స సులభం. కాబట్టి ఈ ప్రక్రియ మొత్తం పారదర్శక విధానాలతో జరగాలి. భారతదేశం అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించినా, మానవ అభివృద్ధి సూచీలో 130వ ర్యాంకులోనే మిగిలిపోయింది. ఈ కులగణన ద్వారా సామాజిక, ఆర్థిక, అవసరమైతే రాజకీయ అంశాలను లెక్కించి రాబోయే కాలంలో తగు విధాన నిర్ణయాలు, ప్రణాళికలు రచించి మానవాభివృద్ధి సూచికలలో, ముఖ్యంగా విద్యా ఆరోగ్యాలలో మన స్థానాన్ని మెరుగుపరుచుకోవచ్చు.

# కనీస మద్దతు ధరలో రైతులకు ద్రోహం




రాబోయే ఖరీఫ్ సీజన్ కోసం ఇటీవల కేంద్రం ప్రకటించిన కనీస మద్దతు ధర -ను గమనిస్తే రైతాంగాన్ని మోసం చేసినట్లుగా అర్థం చేసుకోవాలి. 2025-26 ఖరీఫ్ సీజన్ కోసం రూ. 2.07 లక్షల కోట్ల ఎంఎస్పీ ప్యాకేజీని ఆమోదించడం ద్వారా రైతులకు ఎంతో ఉపశమనం కలిగించామని బీజేపీ ప్రభుత్వం భారీగా ప్రచారం చేసింది. వ్యవసాయ ఉత్పత్తి ఖర్చుపై కొత్త ఎంఎస్పీ కనీసం 50 శాతం లాభాన్ని నిర్ధారిస్తుందనే వాదనను కార్పొరేట్ మీడియా వెంటనే ప్రచారం చేయడం మొదలుపెట్టింది. ఎం.ఎస్ స్వామినాథన్ నేతృత్వంలోని 'జాతీయ రైతుల కమిషన్ 2006' నివేదికలో రైతులకు వ్యవసాయ సంక్షోభాన్ని అధిగమించడానికి సమగ్ర సాగు వ్యయం (సి2) కంటే కనీసం 50 శాతం ఎక్కువ గిట్టుబాటు ధర ఇవ్వాలని స్పష్టంగా పేర్కొంది. అయితే రెండు దశాబ్దాల తర్వాత కూడా ఈ సిఫారసులు అమలు కావడం లేదు. రైతులు పొందే ధరకు, ఎంఎస్పీకి మధ్య భారీగా వ్యత్యాసం ఉంది. సాగు ఖర్చు సర్వే ప్రకారం వరి రైతులు అందుకున్న సగటు ధర 2021%-%22లో ఎంఎస్పీ ఎ2ంఎఫ్ఎల్ (ప్రాథమిక ఖర్చు, కుటుంబ శ్రమ) కంటే 36శాతం తక్కువగా ఉంది. అదే ఏడాది తెలంగాణలో కంది పంటకు ఎంఎస్పీ 11 శాతం తక్కువగా ఉంది. వ్యవసాయ మంత్రిత్వశాఖ విడుదల చేసిన ఎంఎస్పీపై దాదాపు అన్ని పంటలకు, ముఖ్యంగా వరికి నిజమైన ఎంఎస్పీ వృద్ధిలో మందగమనాన్ని చూపిస్తోంది. ఖరీఫ్ పంటల్లో వరిపై ప్రస్తుతం ఎంఎస్పీ క్వింటాలుకు కేవలం రూ. 69 పెరిగింది. సీఏసీపీ అంచనా వేసిన జాతీయ సగటు ధర ప్రకారం వరికి సి2ం50శాతం ధర క్వింటాలుకు రూ.3,135, కానీ ప్రకటించిన ఎంఎస్పీ కేవలం రూ. 2,369. అంటే క్వింటాలుకు రూ. 766 నష్టం. తెలంగాణ సహా చాలా రాష్ట్రాల్లో ఎంఎస్పీ ఇలాగే ఉంది. రాగులకు రూ. 596, పత్తికి రూ. 589, నువ్వులకు రూ. 579, నైజర్ సీడ్ ఎంఎస్పీని క్వింటాల్‌కు రూ. 820 పెంచినట్లు ప్రభుత్వం ప్రచారం చేసింది. కానీ ఈ పెరిగిన ధరలు కూడా సి2ం50 శాతం స్థాయి కంటే చాలా తక్కువగా ఉన్నాయి. దీని ద్వారా రైతులకు ఒరిగే ప్రయోజనం కంటే నష్టాలే ఎక్కువ. జొన్న పంటకు ప్రభుత్వం ప్రకటించిన ఎంఎస్పీతో పోలిస్తే రైతుకు రూ.1,110 నష్టం. సజ్జలు, మొక్కజొన్నల ఎమ్మెస్పీ కూడా అలాగే ఉంది. సీఏసీపీ అంచనా వేసిన ఖర్చు కంటే వాస్తవ ఉత్పత్తి వ్యయం చాలా ఎక్కువ. నిత్యం పెరుగుతున్న ఇన్‌పుట్ వ్యయం రైతుల ఖర్చులను ఇంకా పెంచుతోంది. కానీ వారు తమ ఉత్పత్తులకు న్యాయమైన ధరను పొందడం లేదు. దేశంలో నెలకొన్న వ్యవసాయ సంక్షోభం, రైతుల ఆత్మహత్యలకు ఇదే కారణం. రైతులను తప్పుదోవ పట్టించకుండా పంటలకు న్యాయమైన ధర కల్పించేందుకు బీజేపీ చిత్తశుద్ధితో సంకల్పించాలి.

# ఒక ప్రజాస్వామ్యవాది ఆకాంక్ష




భారత్‌లో ప్రజాస్వామిక ప్రక్రియ కొత్త చైతన్యంతో ద్విగుణీకృతమవడం ఎలా? 2009 సార్వత్రిక ఎన్నికలకు కొన్ని నెలల ముందు ఢిల్లీ మ్యాగజైన్ నొకదానికి రాసిన వ్యాసంలో నేను నాలుగు ప్రతిపాదనలు చేశాను. అవి: 'గాంధీ నెహ్రూ కుటుంబానికి గుడ్డిగా విధేయం కాని పార్టీగా కాంగ్రెస్ ప్రభవించాలిబీ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌కు, దాని హిందూరాష్ట్ర స్థాపన లక్ష్యానికి భారతీయ జనతా పార్టీ తనకుతానుగా దూరమవ్వాలిబీ సమైక్య, సంస్కరణల ఆధారిత వామపక్షం ఆవిర్భవించాలి (హింసాత్మక పద్ధతులను పూర్తిగా త్యజించడంతో పాటు ఆర్థిక వ్యవస్థపై ప్రభుత్వ నియంత్రణ తప్పనిసరి అనే విశ్వాసాన్ని అది వదులుకోవాలి)బీ విస్తరిస్తున్న మధ్యతరగతి వర్గ ఆకాంక్షల ప్రాతిపదికన పూర్తిగా ఒక కొత్త రాజకీయ పక్షం ఉనికిలోకి రావాలి (ఇది, సకల కుల, మతాలకు సమ ప్రాధాన్యమిస్తూ, నిర్దిష్ట సామాజిక వర్గాల ప్రయోజనాలకు మాత్రమే అనుకూలంగా ఉండే విధానాలను ప్రోత్సహించకూడదు). పదిహేను సంవత్సరాల నాటి నా ఆకాంక్షల జాబితా అది. మూడు సార్వత్రిక ఎన్నికల అనంతరం, అవి మన అనుభవంలోకి ఏ మేరకు వచ్చాయో నిశితంగా చూద్దాం. గాంధీ%-%నెహ్రూ కుటుంబానికి చెందని వ్యక్తి ఒకరు భారత జాతీయ కాంగ్రెస్‌కు అధ్యక్షుడు అయ్యారు. అయినా ఆ పార్టీ ఇప్పటికీ ఆ కుటుంబ నియంత్రణలోనే ఉన్నది. మల్లికార్జున్ ఖర్గే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిన వెన్వెంటనే రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న భారత్ జోడో యాత్రను సందర్శించారు భారత్ తదుపరి ప్రధానమంత్రి రాహుల్ గాంధీయే అని ఖర్గే ప్రకటించారు. ఈ విషయమై పార్టీ శ్రేణుల్లో కొంత మందికి భిన్నాభిప్రాయాలు లేకపోలేదు. ప్రధానమంత్రి పదవికి ప్రత్యామ్నాయ అభ్యర్థిగా రాహుల్ సోదరి ప్రియాంక గాంధీని వారు సూచిస్తున్నారు. బీజేపీ విషయానికి వస్తే ఆరెస్సెస్‌కు దూరం జరగలేదు. హిందూత్వ భావజాలాన్ని త్యజించలేదు పైగా మరింతగా సంఘ్ ప్రభావంలోకి వెళ్లింది. లోక్‌సభలో బీజేపీకి చెందిన 300మందికి పైగా ఎంపీలలో ఒక్క ముస్లిం కూడా లేకపోవడం గమనార్హం. మైనారిటీల పట్ల, ముఖ్యంగా ముస్లింల పట్ల బీజేపీ విధానమేమిటో అది స్పష్టం చేసింది. హిందువుల వలే ముస్లింలను సమాన భారత పౌరులుగా బీజేపీ పరిగణించడం లేదన్నది స్పష్టం. పాఠ్య గ్రంథాలలో ముస్లింలకు సంబంధించిన కొన్ని పాఠాలను తీసివేయడం, జాతీయ విద్యా విధానం మొదలైనవన్నీ అధికారంలో ఉన్న పార్టీ మెజారిటీ వాద దృక్పథాన్ని స్పష్టం చేస్తున్నాయి.

భారతీయ వామపక్షాలు, ఈ వ్యాసకర్త ఆశించిన విధంగా తమనుతాము సంస్కరించుకోలేదు. నక్సలైట్లు తమ అజ్ఞాతవాసాన్ని వీడి ప్రధాన స్రవంతిలోకి ప్రవేశించి, బహుళ పార్టీ వ్యవస్థలో భాగమవడానికి బదులు విచక్షణారహితంగా హింసాత్మక చర్యలకు పాల్పడుతున్నారు. పార్లమెంటరీ వామపక్షాలు ఇప్పుడు కేవలం ఒకే ఒక్క రాష్ట్రం అధికారంలో ఉన్నాయి. అక్కడ కూడా అవి పాలన పట్ల తమ దృక్పథాన్ని చెప్పుకోదగిన రీతిలో మార్చుకోనేలేదు. పదిహేనేళ్ల క్రితం నా ఆకాంక్షల జాబితాలో చివరిది కొత్త రాజకీయ పార్టీ సృష్టి. 2012లో భారత రాజకీయ రంగంలో ఆమ్ ఆద్మీ పార్టీ ప్రవేశించడంతో ఆ నా కోరిక సైద్ధాంతికంగా నెరవేరింది. ఢిల్లీ ప్రజలకు ఉచిత విద్యా వైద్య సదుపాయాలు కల్పించడంలో ఆ పార్టీ ప్రభుత్వం ఒక ప్రశస్త రికార్డును నెలకొల్పినా పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ కేంద్రంగా వ్యక్తి పూజను ప్రోత్సహిస్తున్నది. వివిధ వివక్షాపూరిత చట్టాలకు బాధితులు అయిన మైనారిటీల పక్షాన నిలబడేందుకు ఆమ్ ఆద్మీ పార్టీ తిరస్కరిస్తోంది. భారతీయ పార్టీల వ్యవస్థను నాలుగు రీతుల్లో పునర్నిర్మించేందుకు పదిహేనేళ్ళ క్రితం నేను ఆ ప్రణాళికను ప్రతిపాదించాను. దరిమిలా మూడు సార్వత్రిక ఎన్నికలు జరిగాయి 2009 నాటి నా ప్రణాళిక పూర్తిగా నెరవేరలేదు. కాలం కొన్ని పాఠాలు నేర్పింది. గాంధీ%-%నెహ్రూల నాయకత్వాన్ని వదిలివేయాలని కాంగ్రెస్‌ను కోరాలని నేను ఇప్పుడు అనుకోవడం లేదు. అలాగే బీజేపీ తనను తాను ఆరెస్సెస్ నుంచి వేరుపరచుకోవాలని, భారతీయ వామపక్షాలు మావో, లెనిన్ పంథాలను విడనాడాలని, దేశీయ గ్రీన్ పార్టీగా ఆమ్ ఆద్మీ పార్టీ రూపొందాలని నేను కోరదలుచుకోలేదు. అవి అలా పరిణమించగలవనే ఆశాభావమూ నాకు లేదు. సరే, ఏడాదిలోగా తదుపరి సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. దేశ రాజకీయాలలో నిర్ణయాత్మక ప్రభావాన్ని చూపే ఆ సంఘటనను దృష్టిలో ఉంచుకుని ఒక కొత్త కోరికల జాబితాను ప్రతిపాదిస్తున్నాను. ఇది, గత జాబితా కంటే తక్కువ అంచనాలతో రూపొందించినది. కొత్త లోక్‌సభలో ఏ ఒక్క పార్టీ మెజారిటీ సీట్లు గెలుచుకోకూడదని నేను ఆశిస్తున్నాను. ఆ మాటకొస్తే ఏకైక పెద్ద పార్టీగా ఆవిర్భవించిన పార్టీ కూడా, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అర్హమైన మెజారిటీ కంటే తక్కువ సీట్లు మాత్రమే సాధించుకోవాలని నేను భావిస్తున్నాను. మన ప్రధానమంత్రి స్వాభావికంగా నిరంకుశుడు. ఆయన వ్యక్తిత్వంలోని ఈ అనారోగ్యకర లక్షణం, గత రెండు సార్వత్రిక ఎన్నికలలో బీజేపీ వరుసగా సాధించిన ఘన విజయాలతో, మరింతగా బలపడింది. మోదీకి ముందు ఇందిరాగాంధీ కూడా నిరంకుశంగా పరిపాలించారు. 1971 సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మహా విజయంతో ఆమె నిర్భయంగా నియంతృత్వ బాటలో ముందుకు సాగారు. మోదీ, ఇందిర మధ్య కాలంలో రాజీవ్ గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ 1984 సార్వత్రిక ఎన్నికలలో చరిత్రాత్మక విజయాన్ని పొందింది. ఓటర్లు తమ వివేకంతో, లేదా అది కొరవడడం వల్లో, రాజీవ్ కాంగ్రెస్‌కు 400కి పైగా సీట్లు కట్టబెట్టారు. ఆ తీర్పు, రాజకీయాలలోనూ దేశ పాలనా వ్యవస్థలోనూ దురదృష్టకర పర్యవసానాలకు కారణమయింది.

భౌగోళికంగా భారత్ ఒక సువిశాల దేశం. సమస్త జీవన రంగాలలో అపార వైవిధ్యమున్న జాతి. మరి ఈ పురా నవ దేశాన్ని విస్తృత సహకారం, సంప్రదింపులతో కాకుండా ఇతరేతర పద్ధతులలో పాలించడం ప్రజల శ్రేయస్సుకు, జాతి అభ్యున్నతికి కచ్చితంగా దోహదం చేయదు. అయితే పార్లమెంటులో అత్యధిక సంఖ్యాబలం కలిగివుండడం పాలక పక్షంలో దురహంకారాన్ని ప్రోత్సహిస్తుంది. అత్యధిక ఎంపీలను నియంత్రించగలిగే ప్రధాన మంత్రి తన కేబినెట్ సహచరులపై మొరటుగా పెత్తనం చెలాయించగలుగుతాడుబీ ప్రతిపక్షాలను గౌరవించడుబీ మీడియాను నయానో భయానో లొంగదీసుకుంటాడు రాజ్యాంగ సంస్థల స్వతంత్ర ప్రతిపత్తిని బలహీనపరుస్తాడుబీ రాష్ట్రాల హక్కులు, ప్రయోజనాలను ఉపేక్షిస్తాడుమరీ ముఖ్యంగా ప్రతిపక్షాల పాలనలో ఉన్న రాష్ట్రాలను అనాదరిస్తాడు. మొత్తం మీద ఇందిర, రాజీవ్, మోదీల కంటే పీవీ, వాజపేయి, మన్మోహన్ సింగ్‌లే మెరుగైన ప్రధానమంత్రులుగా భావి చరిత్రకారులు భావించే అవకాశమున్నది. అయితే రెండో త్రయం కంటే మొదటి ముగ్గురు వివేకశీలురు, మరింత సమర్థులు అని తప్పనిసరిగా భావించనవసరం లేదు. పీవీ, వాజపేయి, మన్మోహన్‌లు అధికారానికి వచ్చిన పరిస్థితులే, బహుశా, వారు తమ కేబినెట్ సహచరులకు ఎక్కువ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ఇచ్చేందుకుబీ అలాగే వివిధ సామాజిక వర్గాలు, ప్రాంతాలు, ప్రజా ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న సంకీర్ణ భాగస్వామ్య పక్షాల మాటను మన్నించేందుకుబీ ప్రతిపక్షాలతో తరచు సంప్రదింపులు జరిపేందుకుబీ మీడియా స్వేచ్ఛకు ఆటంకాలు కలిగించకుండా ఉండేందుకుబీ న్యాయవ్యవస్థను ఒత్తిళ్లకు గురిచేయకుండా ఉండేందుకు, ప్రభుత్వ సంస్థలు, వ్యవస్థల వ్యవహారాలలో జోక్యం చేసుకోకుండా ఉండేందుకుబీ రాష్ట్రాల హక్కులను గౌరవించేందుకు పురిగొలిపి ఉంటాయి. పీవీ, వాజపేయి, మన్మోహన్‌ల హయాంలో ఆర్థిక వ్యవస్థ గణనీయమైన పురోగతి సాధించింది, సమాఖ్య పాలనా విధానం వర్ధిల్లింది. మైనారిటీల హక్కులకు రక్షణ లభించింది. స్వతంత్ర సంస్థలు విశేషంగా లబ్ధి పొందాయి. ఒక ఆధిపత్య పార్టీ లేకపోవడం, ప్రధానమంత్రులు గర్వాతిశయాలతో వ్యవహరించేవారు కాకపోవడం ఆ అభ్యున్నతికి కారణాలు అని మరి చెప్పనవసరం లేదు. రాష్ట్రాలు మునుపెన్నడూ లేని రీతిలో కేంద్రం ముందు దైన్యంగా మోకరిల్లవలసివస్తుంది అటువంటి పరిణామాలు అంతిమంగా ఆర్థిక వ్యవస్థ పురోగతినీ దెబ్బ తీస్తాయి. ఈ భయాలతో, వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికల ఫలితాలు ఎలా ఉండాలని అభిలషిస్తున్నానో చెప్పుతాను. 18వ లోక్‌సభలో ఏ ఒక్క పార్టీ 250కి మించి సీట్లు గెలుచుకోకూడదు. అతి పెద్ద పార్టీగా ఆవిర్భవించే పార్టీ సైతం కైవసం చేసుకునే సీట్లు 200 కంటే తక్కువగా ఉంటే మరీ మంచిది. ఇదే జరిగితే మన అధికార వ్యవస్థలో ఒకే ఒక పార్టీ ఆధిపత్యముండదు. ఏకైక వ్యక్తి ప్రాబల్యం అంతకన్నా ఉండదు. భారత్, మరింత వివేకవంతంగా కానప్పటికీ, కచ్చితంగా తక్కువ దురహంకారపూరిత పాలనకు నోచుకుంటుంది.

# ఇలా చేస్తే మీ బ్యాంకు ఖాతాను ఎవ్వరు కూడా హ్యాక్ చేయలేరు!













ఈ రోజుల్లో బ్యాంకింగ్ మోసాలు ఎన్నో జరుగుతున్నాయి. సైబర్ మోసాల కారణంగా బ్యాంకు అకౌంట్‌లను మోసగాళ్లు హ్యాక్ చేసేస్తున్నారు. అందుకే బ్యాంక్ అకౌంట్ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. కొన్ని ట్రిక్స్ పాటించడం వల్ల అకౌంట్‌ను సురక్షితంగా ఉంచుకోవచ్చు. ఆ ట్రిక్స్ ఏంటో తెలుసుకుందాం.. బలమైన పాస్‌వర్డ్‌లు: రెండు కారకాల ప్రామాణీకరణ బలమైన పాస్‌వర్డ్‌లను ఎంచుకోండి. (పెద్ద-చిన్న అక్షరాలు, సంఖ్యలు, ప్రత్యేక అక్షరాలు). రెండు కారకాల ప్రామాణీకరణను ప్రారంభించండి. %ుూా% తో ఖాతాను సురక్షితంగా ఉంచండి. బలమైన పాస్‌వర్డ్‌లు: రెండు కారకాల ప్రామాణీకరణ బలమైన పాస్‌వర్డ్‌లను ఎంచుకోండి. (పెద్ద-చిన్న అక్షరాలు, సంఖ్యలు, ప్రత్యేక అక్షరాలు). రెండు కారకాల ప్రామాణీకరణను ప్రారంభించండి. తో ఖాతాను సురక్షితంగా ఉంచండి.

క్రమం తప్పకుండా ఖాతా పర్యవేక్షణ: ఖాతా స్టేట్‌మెంట్‌లను క్రమం తప్పకుండా తనిఖీ చేయండి. ఆన్‌లైన్/మొబైల్ బ్యాంకింగ్ ద్వారా లావాదేవీలను తనిఖీ చేయండి. అనుమానాస్పద కార్యకలాపాలను వెంటనే బ్యాంకుకు నివేదించండి. క్రమం తప్పకుండా ఖాతా పర్యవేక్షణ: ఖాతా స్టేట్‌మెంట్‌లను క్రమం తప్పకుండా తనిఖీ చేయండి. ఆన్‌లైన్/మొబైల్ బ్యాంకింగ్ ద్వారా లావాదేవీలను తనిఖీ చేయండి. అనుమానాస్పద కార్యకలాపాలను వెంటనే బ్యాంకుకు నివేదించండి.

నకిలీ కాల్స్/ఇమెయిల్స్ పట్ల జాగ్రత్త వహించండి: బ్యాంక్ ఎప్పుడూ పాస్‌వర్డ్,ఖాతా సమాచారాన్ని అడగదు. నకిలీ కాల్స్/ఇమెయిల్స్‌ను నివారించండి. అనుమానాస్పద కార్యకలాపాలను బ్యాంకుకు నివేదించండి. నకిలీ కాల్స్/ఇమెయిల్స్ పట్ల జాగ్రత్త వహించండి: బ్యాంక్ ఎప్పుడూ పాస్‌వర్డ్, ఖాతా సమాచారాన్ని అడగదు. నకిలీ కాల్స్/ఇమెయిల్స్‌ను నివారించండి. అనుమానాస్పద కార్యకలాపాలను బ్యాంకుకు నివేదించండి.

మీ మొబైల్/ఈమెయిల్‌ను తాజాగా ఉంచండి: మీ సరైన మొబైల్ నంబర్/ఈమెయిల్‌ను బ్యాంకులో నమోదు చేసుకోండి. మీ నంబర్ మారితే, ఏదైనా అనుమానాస్పద కార్యాచరణ గురించి మీరు అప్రమత్తంగా ఉండేలా వెంటనే దాన్ని అప్‌డేట్ చేయండి. మీ




మొబైల్/ఈమెయిల్‌ను తాజాగా ఉంచండి: మీ సరైన మొబైల్ నంబర్/ఈమెయిల్‌ను బ్యాంకులో నమోదు చేసుకోండి. మీ నంబర్ మారితే, ఏదైనా అనుమానాస్పద కార్యాచరణ గురించి మీరు అప్రమత్తంగా ఉండేలా వెంటనే దాన్ని అప్‌డేట్ చేయండి.

సురక్షిత ఇంటర్నెట్ వినియోగం: నెట్ బ్యాంకింగ్ కోసం ప్రైవేట్, సురక్షితమైన ఇంటర్నెట్ కనెక్షన్‌ను ఎంచుకోండి. పబ్లిక్ వై-ఫై (హోటళ్ళు, కేఫ్‌లు)లో బ్యాంకింగ్ చేయకుండా ఉండండి. ఇలా చేయడం వల్ల మీ బ్యాంకు ఖాతాను ఎవ్వరు కూడా హ్యాక్ చేయలేరు. సురక్షిత ఇంటర్నెట్ వినియోగం: నెట్ బ్యాంకింగ్ కోసం ప్రైవేట్, సురక్షితమైన ఇంటర్నెట్ కనెక్షన్‌ను ఎంచుకోండి. పబ్లిక్ వై-ఫై (హోటళ్ళు, కేఫ్‌లు)లో బ్యాంకింగ్ చేయకుండా ఉండండి. ఇలా చేయడం వల్ల మీ బ్యాంకు ఖాతాను ఎవ్వరు కూడా హ్యాక్ చేయలేరు.

# రూ.810 ప్లాన్‌కు ముందు స్టార్‌లింక్ కిట్ కోసం ఎంత డబ్బు చెల్లించాలి?

నివేదికల ప్రకారం, స్టార్‌లింక్ కిట్‌లో 4 ప్రధాన విషయాలు ఉన్నాయి. వీటిలో స్టార్‌లింక్ డిష్, వై-ఫై రౌటర్, పవర్ సప్లై కేబుల్, మౌంటింగ్ ట్రైపాడ్ ఉన్నాయి. స్టార్‌లింక్ డిష్ ఇంటి పైకప్పుపై లేదా స్తంభం పైభాగంలో అమర్చబడి ఉంటుంది. భారతదేశంలో స్టార్‌లింక్ ఉపగ్రహ ఇంటర్నెట్ సేవలను ప్రారంభించడానికి మార్గం సుగమం అయింది. ఎలోన్ మస్క్ కంపెనీ ప్రభుత్వం నుండి అవసరమైన లైసెన్స్‌ను పొందింది. జియో, భారతీ ఎయిర్‌టెల్ మద్దతు ఇచ్చిన వన్‌వెబ్ ఇప్పటికే ఈ లైసెన్స్‌ను పొందింది. ఇప్పుడు స్పెక్ట్రమ్ కేటాయింపు తర్వాత, దేశంలో ఉపగ్రహ ఇంటర్నెట్‌ను ప్రారంభించడానికి మార్గం సుగమం అవుతుంది. మీరు కూడా మీ ఇంట్లో ఉపగ్రహ ఇంటర్నెట్‌ను ఇన్‌స్టాల్ చేయడం గురించి ఆలోచిస్తున్నట్లయితే స్టార్‌లింక్ కిట్‌లో ఏమి వస్తుందో తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఆ టెక్నాలజీ ఏంటి? ఏ ఉపగ్రహ ఇంటర్నెట్‌ను ఇన్‌స్టాల్ చేసిన తర్వాత మాత్రమే మీ ఇంటికి సిగ్నల్స్ వస్తాయి? కంపెనీ నెలకు రూ. 810 ప్లాన్ తీసుకువస్తుందని చెబుతున్నారు. కానీ కిట్ కోసం ఎంత డబ్బు చెల్లించాలి?

**స్టార్‌లింక్ కిట్**

నివేదికల ప్రకారం, స్టార్‌లింక్ కిట్‌లో 4 ప్రధాన విషయాలు ఉన్నాయి. వీటిలో స్టార్‌లింక్ డిష్, వై-ఫై రౌటర్, పవర్ సప్లై కేబుల్, మౌంటింగ్ ట్రైపాడ్ ఉన్నాయి. స్టార్‌లింక్ డిష్ ఇంటి పైకప్పుపై లేదా స్తంభం పైభాగంలో అమర్చబడి ఉంటుంది. ఇది %ఖుఎ% గొడుగు లాగానే ఉంటుంది. ఈ గొడుగుపై అంతరిక్షం నుండి సిగ్నల్స్ ఉన్నాయి. ఇవి కిట్‌తో వచ్చే వై-ఫై రౌటర్‌కు చేరుకుంటాయి. ఆ రౌటర్ ద్వారా మీ ఫోన్, ల్యాప్‌టాప్, టాబ్లెట్‌లో వై-ఫై ఇంటర్నెట్ నడుస్తుంది.

**810 రూపాయల రీఛార్జ్ అంటే ఏమిటి?**




స్టార్‌లింక్ నెలవారీ ప్లాన్ ఎంత నుండి ప్రారంభమవుతుందో ఇంకా అధికారికంగా చెప్పలేదు. స్టార్‌లింక్ భారతదేశంలో తన సేవలను నెలకు రూ. 810 నుండి ప్రారంభించవచ్చని నివేదిక తెలిపింది. అయితే ఇన్‌స్టాలేషన్ ఖర్చు ఎక్కువగా ఉంటుంది. ఇది సామాన్యుడికి అందుబాటులో ఉండకపోవచ్చు. ఎందుకంటే ఇందులో కిట్ ధర కూడా ఉంటుంది.

**స్టార్‌లింక్ కిట్ ధర ఎంత?**

వివిధ వెబ్‌సైట్‌లలో స్టార్‌లింక్ కిట్ ధరను తనిఖీ చేస్తేలో అందుబాటులో ఉన్న కిట్ ధరను, కెన్యాలో అందుబాటులో ఉన్న స్టార్‌లింక్ కిట్ ధరను పరిశీలిస్తే భారతీయ రూపాయలలో ఈ ధర దాదాపు 30 నుండి 36 వేల రూపాయలు. అంటే స్టార్‌లింక్ కనెక్షన్ పొందడానికి ముందు, మీరు కిట్ పొందడానికి దాదాపు 30 వేల రూపాయల బడ్జెట్‌ను కలిగి ఉండాలి. కంపెనీ ఇన్‌స్టాలేషన్ ఛార్జీలు వసూలు చేయకపోయినా, కిట్ ధర ఇప్పటికీ ఎక్కువగా ఉంటుంది. దీనిని సబ్సిడీ పథకం కింద అందించవచ్చు. అయితే, తుది ధర కోసం అధికారిక సమాచారం కోసం మనం వేచి ఉండాలి.

## కొందరు మాత్రమే ధనవంతులుగా ఎలా మారుతున్నారు..

# మధ్య తరగతి వారు చేస్తున్న పొరపాట్లు ఇవే!



ధనవంతులుగా మారడం అనేది కేవలం అదృష్టం లేదా కృషి మాత్రమే కాదు, ఆర్థిక క్రమశిక్షణ, ఆలోచనా విధానం, పెట్టుబడి వ్యూహాలు వంటి అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది. ధనవంతులుగా మారినవారు సాధారణంగా కొన్ని ప్రత్యేకమైన అలవాట్లను, ఆలోచనా విధానాలను కలిగి ఉంటారు. కొందరు మాత్రమే సంపదను ఎలా కూడబెడుతున్నరు. మధ్య తరగతి వారు చేస్తున్న పొరపాట్లు ఏమిటి అనే విషయాలను ఇప్పుడు వివరంగా చూద్దాం. డబ్బు సంపాదించే మనస్తత్వం ఉన్నవారు ఆర్థికంగా స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుంటారు. అవి స్వల్పకాలికంగా ఉండవచ్చు, లేదా దీర్ఘకాలికంగా ఉండవచ్చు. ఆ లక్ష్యాలను సాధించడానికి ఒక పక్కా ప్రణాళికను రూపొందించుకొని, దానికి కట్టుబడి ఉంటారు. కేవలం ఒకే ఆదాయ వనరుపై ఆధారపడకుండా, అదనపు ఆదాయ మార్గాలను సృష్టించుకోవడంపై దృష్టి పెడతారు. పక్క వ్యాపారాలు, వివిధ రకాల పెట్టుబడులు వంటి వాటి ద్వారా తమ సంపాదనను పెంచుకుంటారు. అంతేకాదు.. మధ్య తరగతి వారికి డబ్బున్న వారికి ఆలోచన, ఆచరణల్లో ఈ తేడాలుంటాయని నిపుణులు చెప్తున్నారు. పొదుపు, తెలివైన పెట్టుబడులు: సంపాదించిన మొత్తంలో కొంత భాగాన్ని నిరంతరం పొదుపు చేస్తారు. ఈ పొదుపు చేసిన డబ్బును స్టాక్ మార్కెట్, రియల్ ఎస్టేట్, లేదా ఇతర లాభదాయక వ్యాపారాలలో పెట్టుబడిగా పెట్టి తమ సంపదను వృద్ధి చేసుకుంటారు. వీరికి “ఖర్చులు పోగా మిగిలింది పొదుపు” అనే ఆలోచన ఉండదు, “పొదుపు చేయగా మిగిలింది ఖర్చు” అనే సూత్రాన్ని పాటిస్తారు. అప్పులను వ్యూహాత్మకంగా ఉపయోగించడం: వ్యక్తిగత అవసరాల కోసం అప్పులు చేయకుండా, వ్యాపార విస్తరణ లేదా ఆస్తి సంపాదన వంటి రాబడినిచ్చే పనుల కోసం అప్పులను తీసుకుంటారు. అప్పు తీసుకున్న దానికంటే ఎక్కువ రాబడినిచ్చే విధంగా వాటిని వినియోగించుకుంటారు. లెక్కించబడిన రిస్క్‌లు తీసుకోవడం: వ్యాపారంలో, పెట్టుబడులలో రిస్క్ తీసుకోవడానికి వెనుకాడరు. అయితే, అది కేవలం గుడ్డిగా కాకుండా, ప్రణాళికాబద్ధంగా, లెక్కించబడిన రిస్క్‌గా ఉంటుంది. నిరంతర అభ్యాసం, ఆర్థిక పరిజ్ఞానం: ఆర్థిక విషయాలపై నిరంతరం నేర్చుకుంటూ ఉంటారు. మార్కెట్ పోకడలను అర్థం చేసుకుంటారు, ఆర్థిక విశ్లేషణ చేస్తారు. తమ నైపుణ్యాలను, ఆర్థిక జ్ఞానాన్ని ఎప్పటికప్పుడు పెంచుకుంటూ ఉంటారు. ఖర్చులను నియంత్రించుకోవడం: సంపాదించినంత ఖర్చు చేయకుండా, అనవసరమైన ఖర్చులను తగ్గించుకుంటారు. వారికి అవసరమైన వస్తువులను మాత్రమే కొనుగోలు చేస్తారు. ఇది పెట్టుబడులకు ఎక్కువ డబ్బును కేటాయించడానికి సహాయపడుతుంది. మధ్య తరగతి వారు చేసే సాధారణ పొరపాట్లు అనేక మంది మధ్య తరగతి ప్రజలు అదే స్థితిలో ఉండిపోవడానికి కొన్ని సాధారణ పొరపాట్లు కారణం అవుతాయి. నిర్దిష్ట ఆర్థిక ప్రణాళిక లేకపోవడం: చాలా మంది మధ్య తరగతి ప్రజలకు భవిష్యత్తు కోసం స్పష్టమైన ఆర్థిక లక్ష్యాలు, వాటిని చేరుకోవడానికి ఒక ప్రణాళిక ఉండదు. ఎక్కడికి వెళ్లాలో తెలియకపోతే, ఎప్పుడూ అక్కడికే చేరుకోలేరు అన్నట్లు. ఆదాయాన్ని బట్టి ఖర్చులను పెంచుకోవడం: ఆదాయం పెరిగినప్పుడల్లా ఖర్చులను కూడా విపరీతంగా పెంచుకుంటారు. కొత్త జీతం పెరగ్గానే పెద్ద ఇల్లు, కొత్త కారు, ఖరీదైన గాడ్జెట్‌లు కొనడం వంటి “లైఫ్‌స్టైల్ ఇన్ఫ్లేషన్” వల్ల పొదుపు చేయలేకపోతారు. తక్కువ పొదుపు లేదా అత్యవసర నిధి లేకపోవడం: “ఖర్చులు పోగా మిగిలింది పొదుపు” అనే విధానాన్ని అనుసరించడం వల్ల పెద్దగా పొదుపు చేయలేరు. అత్యవసర పరిస్థితుల కోసం (ఉద్యోగం కోల్పోవడం, అనారోగ్యం) కనీసం ఆరు నెలల ఖర్చులకు సరిపడా అత్యవసర నిధిని ఏర్పాటు చేసుకోకపోవడం ఒక పెద్ద లోపం. అనవసరమైన అప్పులు: క్రెడిట్ కార్డులు, వ్యక్తిగత రుణాలు వంటి వాటిపై అధిక వడ్డీకి అప్పులు తీసుకుని, వాటిని విలాసవంతమైన లేదా తక్షణ ఆనందం ఇచ్చే ఖర్చుల కోసం వాడతారు. ఇది అప్పుల ఊబిలో కూరుకుపోయేలా చేస్తుంది. పెట్టుబడులపై సరైన అవగాహన లేకపోవడం: పెట్టుబడుల గురించి సరైన జ్ఞానం లేకపోవడం, లేదా నష్టభయం (రిస్క్) తీసుకోవడానికి భయపడటం వల్ల తమ డబ్బును కేవలం పొదుపు ఖాతాలలో లేదా తక్కువ రాబడినిచ్చే పథకాలలో మాత్రమే ఉంచుతారు. ద్రవ్యోల్బణం వల్ల డబ్బు విలువ తగ్గుతున్నా, దాన్ని అధిగమించే రాబడిని పొందలేకపోతారు. సామాజిక పోలిక: ఇతరులు కొన్న వస్తువులను తాము కూడా కొనాలనే సామాజిక ఒత్తిడి, లేదా ప్రదర్శనా వాంఛతో అనవసరమైన, ఖరీదైన ఖర్చులు చేస్తారు. ఒకే ఆదాయ వనరుపై ఆధారపడటం: ఉద్యోగం లేదా ఒకే వ్యాపారంపై ఆధారపడి, అదనపు ఆదాయ మార్గాలను అన్వేషించరు. ఇది ఆర్థికంగా బలహీనపరుస్తుంది. ఆర్థిక విద్యను విస్మరించడం: డబ్బును ఎలా నిర్వహించాలి, పెట్టుబడులు ఎలా పెట్టాలి, పన్నులు ఎలా తగ్గించుకోవాలి వంటి ఆర్థిక విషయాలపై నేర్చుకోవడానికి ఆసక్తి చూపరు. ఈ జ్ఞానం లేకపోవడం వల్ల చాలా పొరపాట్లు చేస్తారు.

## ఇది మామూలు ‘మ్యాటర్’ కాదు..

# ఆ ఈవీ బైక్‌పై అదిరే ఎక్స్ఛేంజ్ ఆఫర్



దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల డిమాండ్ అమాంతం పెరిగింది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లోని ప్రజలు ఈవీ స్కూటర్లను వాడేందుకు ముందుకు రావడంతో అమ్మకాలు మరింత పెరిగాయి. అయితే ఇటీవల కాలంలో ఈవీ బైక్‌లను కూడా మార్కెట్లో రిలీజ్ చేస్తున్నారు. ప్రముఖ ఈవీ స్టార్టప్ కంపెనీ మ్యాటర్ తన ఈవీ బైక్ అదిరే ఎక్స్ఛేంజ్ ఆఫర్‌ను ప్రకటించింది. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా భారతీయ ఎలక్ట్రిక్ వాహన స్టార్టప్, మ్యాటర్ తన తొలి ఉత్పత్తి ఏరాపై అద్భుత ప్రయోజనాలను ప్రకటించింది. మ్యాటర్ ఏరా ఈవీ బైక్ 5000, 5000ం అనే రెండు వేరియంట్లలో లభిస్తుంది. వీటి ధర రూ.1.74 లక్షలు, రూ.1.84 లక్షలుగా ఉన్నాయి. ‘మిషన్ ఎక్స్ఛేంజ్ అంటే స్మోక్ టు క్లీన్ ఫ్యూచర్, ఫ్యూయల్ టు ఛార్జ్’ పథకం కింద కస్టమర్లు తమ ప్రస్తుత పెట్రోల్ 2 వీలర్ లేదా 4 వీలర్‌కు ఎక్స్ఛేంజ్ విలువను క్యూఆర్ కోడ్ స్కాన్ ద్వారా లేదా సందర్శించడం ద్వారా తక్షణమే తనిఖీ చేయవచ్చని ద్విచక్ర వాహన తయారీదారు పేర్కొన్నారు. అదనంగా మ్యాటర్ 5000పై అదనపు ఎక్స్ఛేంజ్ బోనస్‌తో పాటు రూ.10,000 విలువైన బీమా, రిజిస్ట్రేషన్ ప్రయోజనాలను కూడా అందిస్తోంది. మిషన్ ఎక్స్ఛేంజ్ పథకంతో ద్వారా భారతదేశంలో పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సాయం చేయడమే లక్ష్యమని మ్యాటర్ వ్యవస్థాపకుడు, సీఈఓ మోహల్ లాల్బాయ్ పేర్కొన్నారు. ఈ సంవత్సరం ప్రారంభంలో కంపెనీ తన ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్కు జీవితకాల బ్యాటరీ వారంటీని ప్రవేశ పెట్టింది. మ్యాటర్ ఏరా ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ సెగ్మెంట్‌కు మాన్యువల్ గేర్‌బాక్స్‌ను పరిచయం చేసింది. ఇందులో ఎకో, సిటీ మరియు స్పోర్ట్ అనే మూడు రైడింగ్ మోడ్లతో యాడ్ చేయబడిన 4-స్పీడ్ ట్రాన్స్మిషన్ ఉంటుంది. ఈ సెటప్ వైవిధ్యమైన రైడ్ కాంబినేషన్లను అనుమతిస్తుంది. సాధారణంగా సాంప్రదాయ ఈవీలు అందించే దానికంటే ఎక్కువ డైనమిక్ అనుభవాన్ని కోరుకునే రైడర్లను ఆకర్షించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఏరా బైక్‌లు లిక్విడ్-కూల్డ్ పవర్ ట్రెయిన్‌తో వస్తాయి. అందువల్ల వేడి పరిస్థితులలో మోటారు మరియు బ్యాటరీ పనితీరును కొనసాగించడానికి అనుమతిస్తుంది. ఏరా 5 కేడబ్ల్యూహెచ్, ఐపీ67-రేటెడ్ బ్యాటరీతో కూడా వస్తుంది. ఇది ఒకే ఛార్జ్ పై 172 కిలోమీటర్ల వరకు మైలేజ్ ఇస్తుంది. ఈ బైక్ 2.8 సెకన్లలోపు 0 నుండి 40 కి.మీ వేగాన్ని అందుకుంటుంది. మ్యాటర్ ఏరాలో నావిగేషన్, మీడియా, కాల్స్, ఓవర్-ది-ఎయిర్ అప్‌డేట్స్‌కు మద్దతు ఇచ్చే ఏడు అంగుళాల టచ్ స్క్రీన్ డ్యాష్ బోర్డ్ ఉంది. ఈ బైక్లో హెరీమ్ ఛార్జింగ్ కోసం 5 ఎంపీ సాకెట్లకు అనుకూలమైన స్టాండర్డ్ ఆర్బోర్డ్ ఛార్జర్ కూడా ఉంది. రియల్ టైమ్ డేటా యాక్సెస్, రిమోట్ లాకింగ్, జియో-ఫెన్సింగ్, మెయిటెనెన్స్ అలర్ట్స్‌ను అందించే మొబైల్ యాప్ ఈ బైక్ ప్రత్యేకతలుగా ఉన్నాయి.

# వావ్.. ఉద్యోగం పోగొట్టుకున్న తర్వాత కూడా ప్రభుత్వం జీతం చెల్లిస్తుంది!




ప్రపంచంలోని అత్యంత సంతోషకరమైన దేశాలలో ఒకటిగా పరిగణిస్తారు. దీనికి ప్రధాన కారణం దాని సామాజిక భద్రతా వ్యవస్థ. ప్రభుత్వం దాని పౌరుల అవసరాలను పూర్తిగా చూసుకుంటుంది. అది ఆరోగ్యం, విద్య లేదా నిరుద్యోగం కావచ్చు. దీని కారణంగా ప్రజలు మానసిక ఒత్తిడి లేకుండా ముందుకు.. ప్రపంచంలోని అనేక దేశాల విధానాలు వారి పౌరులకు చాలా ప్రయోజనకరంగా ఉన్నాయి. నార్వేలో అలాంటి ఒక ప్రత్యేకమైన వ్యవస్థ అమలు అవుతోంది. ఒక వ్యక్తి తన ఉద్యోగాన్ని కోల్పోతే, అతను ఖాళీగా కూర్చోవలసిన అవసరం లేదు. నార్వే ప్రభుత్వం అటువంటి నిరుద్యోగులకు ఆర్థిక సహాయం అందిస్తుంది. తద్వారా వారు ఎటువంటి ఒత్తిడి లేకుండా వారి తదుపరి ఉద్యోగాన్ని వెతుక్కోవచ్చు.

**ఉద్యోగం పోయినా ఆదాయం వస్తుంది:**

నివేదికల ప్రకారం.. నార్వేజియన్ ప్రభుత్వం తన పౌరులకు ‘నిరుద్యోగ భత్యం’, అంటే నిరుద్యోగ భృతిని అందిస్తుంది. దీని అర్థం ఒక వ్యక్తి తన ఉద్యోగాన్ని కోల్పోతే వారు ప్రతి నెలా ప్రభుత్వం నుండి నిర్ణీత మొత్తంలో డబ్బును అందుకుంటూనే ఉంటారు. ఆ వ్యక్తికి మరొక ఉద్యోగం దొరికే వరకు లేదా ఒక నిర్దిష్ట కాలపరిమితి పూర్తయ్యే వరకు ప్రభుత్వం ఈ సహాయం అందిస్తుంది.

**ఎంత జీతం వస్తుంది?**

ఈ పథకం కింద నిరుద్యోగికి అతని మునుపటి జీతం ఆధారంగా 62.4% వరకు మొత్తం లభిస్తుంది. అంటే, మీరు మీ మునుపటి ఉద్యోగంలో రూ. లక్ష పొందుతూ ఉంటే నిరుద్యోగంలో కూడా మీరు ప్రభుత్వం నుండి దాదాపు రూ. 62,000 పొందవచ్చు. అయితే, దీనికి కొన్ని షరతులు ఉన్నాయి.

**పరిస్థితులు ఏమిటి?**

ఆ వ్యక్తి గత 12 నెలల్లో కనీసం స్థిర ఆదాయాన్ని సంపాదించి ఉండాలి. అతను తన స్వంత ఇష్టానుసారం తన ఉద్యోగాన్ని వదిలి వెళ్ళకూడదు. ఆ వ్యక్తి నిరంతరం కొత్త ఉద్యోగం కోసం వెతుకుతూ ఉండాలి.ఈ ప్రయోజనం ఎంతకాలం అందుబాటులో ఉంటుంది? నార్వే ప్రభుత్వం ఈ ప్రయోజనాన్ని 2 సంవత్సరాల పాటు అందిస్తుంది. కానీ అది ఆ వ్యక్తి ఉద్యోగం కోల్పోయే ముందు ఎంత కాలం, ఎంత ఆదాయం సంపాదించాడనే దానిపై ఆధారపడి ఉంటుంది. అలాగే, నిరుద్యోగ భృతి పొందుతున్న వ్యక్తి కొత్త ఉద్యోగం కోసం నిజంగా ప్రయత్నిస్తున్నారని నిరూపించడానికి ఉద్యోగ కోసం వెతుకున్న ఆధారాలు, ఇంటర్వ్యూల గురించి సమాచారాన్ని కాలానుగుణంగా అందించాల్సి ఉంటుంది.

**నార్వేజియన్ వ్యవస్థ ఎందుకు ప్రత్యేకమైనది?**

నార్వే ప్రపంచంలోని అత్యంత సంతోషకరమైన దేశాలలో ఒకటిగా పరిగణిస్తారు. దీనికి ప్రధాన కారణం దాని సామాజిక భద్రతా వ్యవస్థ. ప్రభుత్వం దాని పౌరుల అవసరాలను పూర్తిగా చూసుకుంటుంది. అది ఆరోగ్యం, విద్య లేదా నిరుద్యోగం కావచ్చు. దీని కారణంగా ప్రజలు మానసిక ఒత్తిడి లేకుండా ముందుకు సాగడానికి ప్రయత్నిస్తారు. అలాగే వ్యవస్థపై వారి నమ్మకం చెక్కుచెదరకుండా ఉంటుంది.

# ఇక పోస్టల్ పిన్‌కోడ్‌కు స్వస్తి.. భారత పోస్టల్ శాఖ కొత్త అడ్రస్సింగ్ వ్యవస్థ




పోస్టల్ పిన్‌కోడ్‌లో కీలక మార్పులు జరగనుంది. మీరు చివర్లో మీ చిరునామా ఇచ్చినప్పుడు పిన్ కోడ్ వల్ల ఉపయోగం ఏమిటో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? పిన్ కోడ్ అనేది భారతదేశంలోని ఒక ప్రాంతాన్ని లేదా ప్రదేశాన్ని గుర్తించడానికి పోస్టల్ డిపార్ట్‌మెంట్ ఇచ్చిన 6 అంకెల సంఖ్య. ఇది ఏ కొరియర్ వ్యక్తిని మీ చిరునామాకు ఖచ్చితంగా మళ్లించదు. దీన్ని దృష్టిలో ఉంచుకుని, భారత పోస్టల్ డిపార్ట్‌మెంట్ ఒక కొత్త అడ్రస్సింగ్ సిస్టమ్‌ను విడుదల చేసింది. దీనికి డిజిపిన్ అని పేరు పెట్టారు. దీని ఉద్దేశ్యం దేశంలోని ఏ మూల ఖచ్చితమైన చిరునామాను డిజిటల్ రూపంలో అందించడం. ఈ కొత్త వ్యవస్థ అంటే ఏమిటి? మీరు మీ డిజిపిన్‌ను ఎలా కనుగొనవచ్చో తెలుసుకుందాం.

**డిజిపిన్ అంటే ఏమిటి?**


డిజిపిన్ అనేది ఐఐటీ హైదరాబాద్, ఇస్రో సహకారంతో పోస్టల్ శాఖ అభివృద్ధి చేసిన కొత్త డిజిటల్ అడ్రస్ సిస్టమ్. ఈ వ్యవస్థ ఉద్దేశ్యం భారతదేశంలోని ఏ ప్రదేశానికైనా లేదా ప్రదేశానికైనా ఖచ్చితమైన డిజిటల్ గుర్తింపు లేదా ఐడిని అందించడం. ఇది భారత దేశాన్ని సుమారు 4% గ్రిడ్స్ (ఇండ్లు, కార్యాలయాలు, సంస్థలు మొదలైనవాటి)గా విభజిస్తుంది. ఈ ఐడి 10-అక్షరాల కోడ్ డిజిపిన్ అంటారు. ఈ కోడ్ ఏదైనా ప్రదేశం అక్షాంశం, రేఖాంశంపై ఆధారపడి ఉంటుంది. ఈ వ్యవస్థ సహాయంతో ఏదైనా వీధి లేదా గ్రామం ఖచ్చితమైన చిరునామాను సులభంగా కనుగొనవచ్చు. ఇప్పుడు ఏ కొరియర్ లేదా ఏ వ్యక్తికి మీ చిరునామాను చేరుకోవడంలో ఎటువంటి సమస్య ఉండదు.

**ఇది పిన్‌కోడ్ నుండి భిన్నంగా..**

డిజిపిన్, పిన్‌కోడ్ రెండూ చిరునామాలను గుర్తించడానికి ఉపయోగించినప్పటికీ, వాటి పని విధానం పూర్తిగా భిన్నంగా ఉంటుంది. పిన్‌కోడ్ అనేది చాలా పెద్ద ప్రాంతాన్ని గుర్తించే 6 అంకెల సంఖ్య. డిజిపిన్ అనేది భారతదేశంలోని ఏదైనా ప్రదేశం ఖచ్చితమైన స్థానాన్ని గుర్తించడంలో సహాయపడే డిజిటల్ స్థాన వ్యవస్థ. పిన్‌కోడ్ 6 అంకెలతో కూడినట్లే, డిజిపిన్ అనేది 10 అక్షరాల ప్రత్యేక కోడ్. ఈ వ్యవస్థలో మొత్తం దేశం 4ఐ4 మీటర్ల గ్రిడ్‌గా విభజించారు. దీని తరువాత, ప్రతి భాగానికి 10 అక్షరాల ప్రత్యేక కోడ్ అందిస్తారు. మొత్తంమీద డిజిపిన్ మరింత ఖచ్చితమైన స్థానాన్ని ఇస్తుంది. అయితే పిన్‌కోడ్ ప్రాంతం గురించి సమాచారాన్ని మాత్రమే ఇస్తుంది.


తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
మంగళవారం 10 - 06 - 2025

# చిరు ఫ్యాన్స్‌కి డబుల్ ట్రీట్ ఇవ్వబోతున్న అనీల్ రావిపూడి



మెగాస్టార్ చిరంజీవి కుర్ర హీరోలతో పోటీ పడుతూ సినిమాలు చేస్తున్నారు. ఆయన ఇటీవల విశ్వంభర చిత్ర షూటింగ్ పూర్తి చేసి ఇప్పుడు అనీల్ రావిపూడి దర్శకత్వంలో చేస్తున్నాడు. డైరెక్టర్ వశిష్టతో చేసిన విశ్వంభర చిత్రం సోషియో ఫాంటసీ సినిమాగా తెరకెక్కుతుంది . ఈ సినిమాలో త్రిష హీరోయిన్ గా నటిస్తుండగా, కీరవాణి విశ్వంభరకు సంగీతం అందిస్తున్నాడు.అయితే విశ్వంభర సినిమాపై ఇప్పటి వరకు ఎటువంటి అప్ డేట్ రాలేదు. కాని ఇటీవల మొదలైన అనిల్ రావిపూడి సినిమా మాత్రం పరుగులు పెడుతోంది. ఇక ఈసినిమా స్టార్ట్ అయిన అప్పటి నుంచి నిత్యం ఏదో ఒక వార్త టాలీవుడ్‌లో హల్‌చల్ చేస్తూనే ఉంది. ఈ మూవీ ఇప్పటికే తొలి షెడ్యూల్ పూర్తి చేసుకున్నట్టు తెలుస్తుండగా, మరి కొద్ది రోజులలో రెండో షెడ్యూల్ మొదలు పెట్టనున్నారట. చిరంజీవి కెరీర్లో 157వ సినిమాగా తెరకెక్కుతున్న ఈ ఫుల్ లెంగ్త్ కామెడీ ఎంటర్టైనర్లో చిరంజీవి డ్యూయల్ రోల్ లో కనిపించనున్నారనే వార్త ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అయింది. రెండు పాత్రలలో ఒక పాత్ర వింటేజ్ చిరంజీవిని గుర్తు చేసేలా ఉంటుందని, మరో పాత్ర ఫుల్ యాక్షన్ మోడ్‌లో ఉంటుందట. అయితే దీనిపై మూవీ టీమ్ నుంచి ఇప్పటి వరకు అధికారికంగా ఎలాంటి ప్రకటన రాలేదు. కాని టాలీవుడ్ సర్కిల్ లో మాత్రం ఈ రూమర్ షికారు చేస్తోంది.ఇప్పుడు నయనతార , చిరంజీవిపై ఫ్యామిలీ సీన్స్ చిత్రీకరిస్తున్నాడట అనీల్ రావిపూడి.

వారిద్దరి మధ్య వచ్చే కామెడీ సీన్స్ చాలా బాగా వచ్చాయని అంటున్నారు. ఈ సీన్స్ సినిమాకి హైలైట్ అవుతాయని అంటున్నారు. ఈ సినిమాను సాహు గారపాటి, చిరంజీవి కుమార్తె సుస్మిత సంయుక్తంగా నిర్మిస్తున్నారు. చిరంజీవి గత సినిమాలన్నీ యాక్షన్ డ్రామాలు కాగా, ఈసారి ప్యూర్ కామెడీ ఎంటర్‌టైనర్ గా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా కోసం మెగా ఫ్యాన్స్ తో పాటు, కామన్ ఆడియన్స్ కూడా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మెగా157 సినిమాకు భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తుండగా, ఆయన ఈ మూవీ కోసం అద్భుతమైన బాణీలు రూపొందిస్తున్నట్టు తెలుస్తుంది.



# ఓటీటీలో ఆకట్టుకుంటున్న రీతూ వర్మ తొలి వెబ్ సిరీస్

బ్యూటిఫుల్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ రీతూ వర్మ నటించిన తొలి వెబ్ సిరీస్ 'దేవిక అండ్ డాని. 'శ్రీకారం' ఫేమ్ బి. కిశోర్ ఈ సిరీస్ కి దర్శకత్వం వహించగా, సూర్య వశిష్ట, శివ కందుకూరి హీరోలుగా నటించారు. పల్లెటూరి నేపథ్యంలో సాగే ఈ కామెడీ, హారర్ వెబ్ సిరీస్ ప్రస్తుతం జియో హాట్ స్టార్ స్ట్రీమింగ్ అవుతుంది. రీతు వర్మ ఓటీటీ లో డెబ్యూ , పల్లెటూరి అమ్మాయి గా క్యారెక్టర్ కి చాలా బాగా సెట్ అయింది అందంగా ఉంది , టీచర్ గా ప్రాబ్లం వస్తే ఎదిరించే అమ్మాయి లాగా బాగా చేసింది. సూర్య వశిష్ఠ స్క్రీన్ ప్రెజెన్స్ బాగుంది , శివ కందుకూరి పల్లెటూరి అబ్బాయి గా బాగా సెట్ అయ్యాడు. సుబ్బరాజు నీ పల్లెటూరి క్యారెక్టర్ లో కొత్తగా అనిపించాడు. చాలా రోజుల తర్వాత కోవై సరళ గారు ఒక మంచి పాత్రలో కనిచించారు... సిరీస్ కి ఫ్రెష్ ఫీలింగ్ అనిపించింది.




# గోపీచంద్ మలినేనితో మరోసారి చేతులు కలిపిన బాలకృష్ణ

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు నందమూరి బాలకృష్ణ రెండు రోజుల్లో తన 65వ పుట్టినరోజును జరుపుకోబోతున్నాడు. ఈ క్రమంలోనే ఆయన బర్త్‌డే సందర్భంగా వరుస అప్‌డేట్‌లు రాబోతున్నాయి. ఇప్పటికే అఖండ 2 టీజర్‌ను ప్రకటించిన చిత్రయూనిట్ తాజాగా మరో అప్డేట్‌ను ప్రకటించారు. తనకు వీరసింహారెడ్డి లాంటి బ్లాక్ బస్టర్‌ను అందించిన దర్శకుడు గోపీచంద్ మలినేని దర్శకత్వంలో బాలయ్య తన తదుపరి సినిమాను చేయనున్నాడు.




# షూటింగ్ పూర్తిచేసుకున్న కార్తీ 'సర్దార్ 2'

తమిళ నటుడు కార్తీ నటించిన బ్లాక్ బస్టర్ చిత్రాలలో సర్దార్ ఒకటి. పీఎస్ మిత్రన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం తమిళంతో పాటు తెలుగులోనూ రూ.100 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. అయితే ఈ సినిమాకు తాజాగా సీక్వెల్‌ను రాబోతున్న విషయం తెలిసిందే. పీఎస్ మిత్రన్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మాళవిక మోహనన్ కథానాయకగా నటిస్తుంది. ఇప్పటికే మూవీ నుంచి ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేసిన చిత్రయూనిట్ తాజాగా సాలిడ్ అప్‌డేట్‌ను పంచుకుంది. ఈ సినిమా షూటింగ్ తాజాగా కంప్లీట్ చేసుకున్నట్లు కార్తీ సోషల్ మీడియా వేదికగా ప్రకటించాడు. థాయిలాండ్‌లోని హావా హిన్ ఎయిర్‌పోర్ట్‌లో చిత్రయూనిట్‌తో కేక్ కట్ చేస్తూ.. సర్థార్ 2 షూటింగ్ పూర్తయినట్లు తెలిపాడు. 'సర్దార్ 2' సినిమాకు యువన్ శంకర్ రాజా సంగీతం అందించనున్నారు. పార్ట్ 1కు జీవీ ప్రకాష్ కుమార్ సంగీత దర్శకుడిగా పని చేయగా, సీక్వెల్‌కు యువన్ శంకర్ రాజాను తీసుకోవడం సినిమాపై మరింత క్యూరియాసిటీని పెంచుతోంది. అంతేకాకుండా, ఈ సీక్వెల్‌లో స్టార్ నటుడు ఎస్‌జే సూర్య కీలక పాత్రలో నటించబోతున్నారు. 'సర్దార్ 2' చిత్రాన్ని ప్రిన్స్ పిక్చర్స్ బ్యానర్‌పై లక్ష్మణ్ కుమార్, ఇషాన్ సక్సేనా నిర్మిస్తున్నారు.

# కన్నప్ప ఓటీటీ గురించి మంచి విష్ణు క్లారిటీ

ప్రస్తుతం తెలుగు సినిమా వ్యవహారాలు దాదాపు ఓటీటీ సంస్థల చేతుల్లోకి వెళ్లిపోయాయి. మూవీని ఏ తేదీన థియేటర్లలో విడుదల చేయాలనేది వారే నిర్ణయిస్తున్నారు. పాన్ ఇండియా మూవీస్‌కి పర్లేదు గానీ చాలామంది చిన్న, మీడియం బడ్జెట్ పెట్టే నిర్మాతలు.. తమ చిత్రాల్ని పూర్తి చేసినా సరే రిలీజ్ చేయలేకపోతున్నారు. ఈ క్రమంలోనే మంచు విష్ణు 'కన్నప్ప' ఓటీటీ గురించి పలు రకాల రూమర్స్ వినిపిస్తున్నాయి. వాటి గురించి అడగ్గా.. విష్ణు తాజా ఇంటర్వ్యూలో సమాధానమిచ్చాడు. 'కన్నప్ప' ఓటీటీ డీల్ కుదిరిందా? అని అడగ్గా.. 'వాళ్లు ఓ ఫిగర్ చెప్పారు అది నాకు నచ్చలేదు. హిట్ అయ్యాక అమ్మితే ఎంత ఇస్తారని అడిగాను. అప్పుడు వాళ్లు చెప్పిన ఫిగర్ నాకు నచ్చింది. డబ్బులు రెడీ చేస్కోండి. విడుదలయ్యాక వస్తాను అని చెప్పాను' అని విష్ణు చెప్పుకొచ్చాడు. ఇతడి కాన్ఫిడెన్స్ చూస్తుంటే సినిమాపై చాలా నమ్మకంతోనే ఉన్నాడనిపిస్తుంది. చూడాలి మరి ఫలితం ఎలా వస్తుందో? మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప'. గత చిత్రాలు సరిగా ఆడకపోవడంతో చాన్నాళ్ల పాటు గ్యాప్ తీసుకుని ఈ సినిమా చేశాడు. భారీ బడ్జెట్ పెట్టి స్వయంగా నిర్మించాడు. ఇందులో ప్రభాస్, మోహన్ లాల్, మోహన్ బాబు, అక్షయ్ కుమార్, కాజల్.. ఇలా చాలామంది స్టార్స్ కీలక పాత్రలు పోషించారు. మార్కెట్ పరంగా చూసుకుంటే దక్షిణాది స్టార్స్ చాలామంది ఉన్నారు. సినిమా హిట్ అయితే ఓటీటీల నుంచి డిమాండ్ ఉండొచ్చు. ఒకవేళ తేడా కొడితే మాత్రం అంతే సంగతులు. జూన్ 27న 'కన్నప్ప' సినిమా థియేటర్లలోకి రానుంది. చాన్నాళ్ల క్రితం తొలుత ఓ టీజర్ రిలీజ్ చేయగా.. విపరీతమైన ట్రోలింగ్ వచ్చింది. కాస్త గ్యాప్ తీసుకుని మరో టీజర్ రిలీజ్ చేయగా, నెగిటివిటీ కాస్త తగ్గింది. ప్రస్తుతం ప్రమోషన్ల బాధ్యత విష్ణునే తీసుకున్నాడు. పలు ఇంటర్వ్యూలు ఇస్తూ బిజీగా ఉన్నాడు. త్వరలో తెలుగు రాష్ట్రాల్లో ఈవెంట్ చేయబోతున్నాడు. దీనికి ప్రభాస్ కూడా హాజరవుతాడని టాక్.



Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332